Reg. No.M. 4479.

విడిపత్రిక 2 అణాలు.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.,
హెడ్ ఆఫీసు: - బొంబాయి, నెం. 9 లాల్‌బజారు, కలకత్తా.
బ్రాంచి ఆఫీసు: 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు.
నవీ ఆఫీసు: బిషంకోట, బెలారి. బ్రాంచి ఆఫీసు:-1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (దక్కన్).

ఆంధ్రపత్రిక

315598
Founder : K. NAGESWARA ROW.
WEEKLY EDITION
37. vol. | Andhra Patrika Madras, Sunday, 3-12-44. తారణ సం॥ మార్గశిర బ॥ చవితి | No. 13

ధనవంతులు మొదలు బీదలు వరకు మా పౌన్‌మార్కు పారిస వజ్రములనే కొచ్చగా కోరుచున్నారు!!!
T.S తంగవేలుపిళ్లై & G.K.సుందరరాజన్
వజ్ర వ్యాపారము:
పెద్ద బజారు: తిరుచినాపల్లి:

మహాత్ముని ఉపవాసం

కాలనిర్ణయం లేకుండా వాయిదా వేయబడింది

శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ప్రకటన

కరాచి, డిసెంబరు 1: అమెరికాకు ప్రయాణమవుతున్న శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌గారిని నేటిదినం ఒక పత్రికా ప్రతినిధి సందర్శించి మహాత్ముని ఉపవాసం గూర్చి ప్రశ్నింపగ ఆమె ఇట్లు చెప్పెను:- కడచిన రెండు సంవత్సరములలో జేలకు నందు జరిగిన సంఘటనముతో ఉపవాసం జరుపక మహాత్ముని ప్రోత్సహించుచున్నది. కాని కాలనిర్ణయం లేకుండ ఈ ఉపవాసం వాయిదా వేయబడినదని నేను చెప్పగలను.

సర్వాధికారి విషయమై ప్రశ్నింప బ్రిటిషువారు తమ భావినిధానాన్ని నిర్ణయించుకొని యున్నారనియు. అందుచే ఈ కమిటీ ప్రయత్నములవల్ల ఎక్కువ ఫలితం కలుగదనియు పండిట్ సతీగారు చెప్పిరి.

పసిఫికు మహాసభకు తాను వెళ్లతలచిన విషయమై అడగబడిన ప్రశ్నకు శ్రీమతి పండిట్‌గారిట్లు చెప్పిరి:- స్వతంత్ర భారత దేశపు ప్రతినిధిగగాని కాంగ్రెసు ప్రతినిధిగగాని నేను ఈ మహాసభకు వెళ్లుట లేదు. ఈ సభకు వెళ్లి భారతదేశపు విషయమై నిజస్థితి సర్వులకు తెలుపవలెనని మహాత్ముడు నన్నుకోరుటచే నేను ఈపనికి పూనుకొన్నాను. ఈ మహాసభలో పాల్గొనుటకు పోలీసు చుట్టుపక్కల చిన్న రాజ్యములకు కూడ హక్కు ఉన్నప్పుడు భారతదేశపు ప్రతినిధులకు ఈ హక్కు లేకున్నది. భారతదేశపు స్వాతంత్ర్యము భారతీయుల బలముపల్లనే లభించవలెను. అమెరికా రష్యాల సానుభూతి సహాయంవల్ల మనకు స్వాతంత్ర్యం లభించునని తలచుట అవివేకము."

చరఖా సంఘం కార్యకర్తలు

వర్ధాలో సమావేశము

వర్ధా, డిసెంబరు 1: అఖిల భారత చరఖాసంఘ కార్యకర్తలు ఇవ్వాళ ఇక్కడ సమావేశమయ్యారు. గాంధిమహాత్ముడు అధ్యక్షత వహించాడు. ఈ సంఘం ఇంకా సమర్థవంతంగా పనిచేయడానికి వీలయేలాగున నిబంధనావళిలో మార్పులు లేవడానికి చర్చలు జరుగుచున్నాయి.

ప్రస్తుతం విడివిడిగా పనిచేస్తున్న చరఖాసంఘం, తిలీమాసంఘం, గోసేవా సంఘం, గ్రామోద్యోగసంఘం, హరిజన సేవకసంఘం ఈ ఆయాయన్నూ కలిసి మెలిసి పనిచేస్తే బాగుంటుంది గాంధిజీ ఉద్దేశపడినాడు. ఈ విధంగా జరిగే బట్టయితే, గ్రామాలకు సమర్థులూ, ప్రయోజకులు అయినవారి సేవ అధికంగా లభిస్తుంది.

చరఖా ఆకర్షించుకు చిన్నగా ఉండాలి. దానిసందేశం ప్రతిగ్రామాల్లోనూ వ్యాపించాలి. నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వర్తించేందుకు గ్రామాలకు వెళ్ళేవారికి గ్రామపునర్నిర్మాణమే ప్రధాన లక్ష్యంగా ఉండాలి అని గాంధిజీ అన్నాడు.

17 గురి డిటెన్యూల విడుదల

బోయ. బస్తూరుజిల్లా వాసులైన 17 గురు డిటెన్యూలను విడుదలచేస్తూ మద్రాసు ప్రభుత్వంవారు వుత్తర్వులు చేశారు.

భారతీయ శాస్త్రజ్ఞుల అమెరికా ప్రయాణం

అమెరికాలో స్వాగత సన్నాహాలు

వాషింగ్టన్, డిసెంబరు 1: ఇటీవల బ్రిటన్‌లో ఆరువారాలు గడిపిన భారతీయ శాస్త్రజ్ఞులు ఏడుగురూ త్వరలోనే ఇక్కడికి రానున్నారు. వీరికి స్వాగతమివ్వడానికి అమెరికాప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

భారత, అమెరికాదేశాలమధ్య శాస్త్రవిషయక సంబంధ బాంధవ్యాలను పెంపొందించడమే వీరు నిర్వహించే కార్యం. ఈ దేశంలోకూడా వీరు ఆరు వారాలు పాటు ఉంటారు. అందులో మొదట కొన్ని వారాలు ప్రభుత్వ అతిథులుగా వైస్రాయ్‌లీ భవనంలో ఉంటారు. వీరి కార్యక్రమం నేషనల్ రీసెర్చికౌన్సిల్ వారిచేతా, ప్రభుత్వంచేతా నిర్ణయించబడవుతుంది. ఆ సందర్భంలో వీరు లాస్ ఏంజలీస్, చికాగో, న్యూయార్కు ఇత్యాది ప్రధాన నగరాలను సందర్శిస్తారు. వీరు కెనడాకుకూడా వెడతారు.

భారత దేశానికి పార్లమెంటు సభ్యుల రాయబారం

కార్మిక పక్షస్థుల ఆలోచనలు

లండను, డిసెంబరు 1: భారత రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కార మార్గం విషయమై భారత నాయకులంతా సంప్రదించేందుకుగాను, పార్లమెంటులో సర్వపక్షాలకూ సంబంధించిన సభ్యులు కొందరు భారతదేశానికి వెళ్లడం ఉచితమని లండన్లోని భారతీయ కాంగ్రెసు వారుల సంఘంవారు ఒక సూచనచేశారు. పార్లమెంటు ఉభయసభలలోని కార్మిక పక్షస్థులు యీ సూచన విషయమై ఆలోచిస్తున్నారు.

ఈ రాయబారంవల్ల ప్రయోజనం వుంటుందని భారతీయులు ఆశిస్తారన్న నమ్మకం కార్మిక పక్షనాయకులకు కలిగితే వారు యీ సూచనను బలపరుస్తారని తెలుస్తోంది. పార్లమెంటులోని విగతా పక్షాలవారు ఏమనుకుంటున్నారో ఇంకా తెలియలేదు. ఏమైనా ఏదో ఒక నిర్ణయం త్వరలోనే జరుగుతుంది.

తన అనుచరబృందానికి గాంధిజీ హెచ్చరిక

'అన్నంలేక మల మలమాడే కోటానుకోట్ల ప్రజల విషయమై శ్రద్ధవహించుట ప్రధాన కర్తవ్యం'

సేవాగ్రామం, డిసెంబరు 1: గాంధి మహాత్ముడు గానించిన ఈ క్రింది ప్రకటనను వారి కార్యదర్శి ప్యారేలాల్ గారు పత్రికలకు విడుదలచేసిరి: "తానొకటి తలచిన దైవమొకటి తలచును" అను సామెత నావిషయములో యెన్నోసార్లు నిజముగా పరిణమించుచున్నది. మనము గ్రహించినను గ్రహింపకపోయినను ఈనుడి ప్రతివాని విషయమునను నిజమగునని యే ఊహించుచున్నాను. కేవలము ఆధ్యాత్మికములని నేను భావించు కారణములకుగాను ఉపవాసదీక్ష కైకొన సంకల్పించియుంటిని. కాని ఉపవాస సంకల్పమును మానివేయుటకుబదులు దైవనందినము నేను చేయవలసిన పని మానివేయుటకు వలసిన స్థితి యేర్పడినది. నా మామూలు పనులను నిరంతరాయముగా చేసికొనుటకు తగిన దార్ఢ్యము కలిగెనని నేను ఆశించి యుంటిని. కాని పదిరోజుల నుండియు నా ప్రకృతియే నా కొక హెచ్చరిక చేయుచున్నది. నాకు అలసట, ఆయాసము హెచ్చుగా నున్నవి. మధ్యాహ్న సమయమున విశ్రాంతి కైకొని లేచిన తరువాత గూడ మెదడు అలసిపోయినట్లు కనబడెను. మాటలాడుటకుగాని వ్రాయుటకుగాని యిచ్ఛయే మాత్రము లేకుండెను. ఐనప్పటికి నేను స్వస్థత జెందుదుననియు, మానసిక వ్యాపారమును పూర్తిగా ఆపివేయవలసిన అవసరముండదనియు ఆశించుచుంటిని.

శ్రీ ఆచారిగారి సలహా

కాని ప్రకృతి దాని సహజ ధర్మమును అనుసరించును. ఒకయాసం తరువాత నన్ను చూచిన శ్రీ రాజగోపాలాచారిగారు నా ముఖలక్షణములో గొప్పమార్పు వీక్షించి 'ఘోరవిపత్తు సంప్రాప్తముకాకుండ నుండవలసినయెడల మీరు ఈ నిరంతర మానసిక శ్రమనంతటిని ఆపుచేయవలెను' అని చెప్పెను. ఈసూచన నన్ను ఆకర్షించెను. సంపదంపులకై ఆహ్వానింపబడిన చరఖా సంఘ ప్రచారకులకు ఆశాభంగము కలిగినప్పటికి లెక్కచేయవదని ఆచారిగారు చెప్పిరి. కాని ఈ ప్రచారకులను కలిసికొనుటకు చాలకాలముకుండియు నేను ఆతురతతో వేచియుంటిని. ఖాదీనిర్మాణ కార్యక్రమమును నూతన మార్గములలో జరుపుటకు నేను చేసికొన్న ప్రణాళికను ఈ ప్రచారకులతో చర్చింపవలెనని గాఢముగా వాంఛించుచుంటిని. ఈ కారణంచేత ఈ ప్రచారకులను ఆశాభంగము కలిగింప నేను యిష్టపడలేదు. ఈ ప్రచారకులతో చర్చింపవలసిన ఆచారిగారు యిచ్చిన సలహాను నేను వినలేదు. కనుక శాశ్వతకొలది ఈ సభలలో పాల్గొనుచున్నాను. ఇంకా ఈ సభలు రెండురోజులు జరుగవలసియున్నవి. ఈ రెండురోజులూ యెట్టి ఉపద్రవము వాటిల్లదను ఆశతో నేనీ చర్చలలో పాల్గొనుచున్నాను.

27 రోజులు ప్రజాహిత కార్యక్రమ వివరణము

ఈ నెల నాల్గవతేదీ మొదలు 31 తేదీ వరకు ప్రజాహిత కార్యక్రమము నంతటిని మానివేయుటకు నేను నిష్కర్షగా నిర్ణయించుకొంటిని. ఇంటర్వ్యూలను, ఉత్తర ప్రత్యుత్తరములను పూర్తిగా మానివేయ నిర్ణయించుకొంటిని. ఈ కాలములో నేను వార్తాపత్రికలను చదవను. తలవని తలంపుగా ఏదైన విషమసంఘటన జరిగినప్పుడు మాత్రము ఈ నియమములను నేను సడలించెదను. ఈ కాలములో నాకు యిష్టమైన రాజకీయేతర గ్రంథములను చదువుచుండెదను. అవసరముగా మెదడుకు అలసటకలిగింపని విధమున నేను వాని చదువుచుండెదను. ఈ మాసములో నన్ను మాడదలచుచుండిన మిత్రులు ప్రస్తుతం యిచ్చటికి వచ్చుట దయతో మానివేయవలెనని నేను కోరితిని.

భయమునకు కారణంలేదు

ఈ చర్యకు నేను ముందు జాగ్రత్తకై కైకొంటిని, కనుక పాఠకులు భయభ్రాంతులు కానవసరములేదు. కొంకిపుడుసుబు సున్నసు క్రములు నశింపకపోవుట తప్ప నా శరీరారోగ్యంలో మరెట్టి లోపము లేదని డా॥ సుశీలా నాయకుగారు చెప్పుచున్నారు. కించిత్తు నేను క్రమలేకుండ నేను ప్రతిదినము షికారు చేయుగలుగు చున్నాను. ఇదివరకువలె యికముందు గూడ నేను ప్రతిదినము షికారుకు వెళ్లుచుండెదను.

(4-వ పేజీ చూడుడు)

అఖిలప్రపంచ కార్మిక మహాసభ

భారతీయ ప్రతినిధిగా డాంగీగారు హాజరుకావచ్చు

లండను, నవంబరు 30: అఖిలప్రపంచ కార్మిక మహాసభ లండనులో 1945 సంవత్సరారంభములో జరుగగలదు. అఖిల భారత ట్రేడు యూనియను కాంగ్రెసు యొక్క ప్రెసిడెంటయిన యస్. ఏ. డాంగేగారు ఇప్పుడు ఇంగ్లండులోనే ఉన్నారు. ఆయనను భారతదేశ ప్రతినిధిగా అఖిలప్రపంచ కార్మిక మహాసభవారు ఆహ్వానించవచ్చును. కాని, ఆయనను భారతదేశ ప్రతినిధిగా అంగీకరించుటకు ఏకాభిప్రాయం యిచ్చినట్లుగా యునైటెడ్ ప్రెస్ ప్రతినిధికి తెలియవచ్చినది అ. భా. ట్రేడ్ యూనియను కాంగ్రెసు ప్రెసిడెంటైన డాంగేగారు ఆ సభకు ఆహ్వానింపబడినట్లయితే, అ. భా. కార్మిక సమితి (ఫెడరేషను ఆఫ్ ఇండియన్ లేబరు) తమకు కూడా ప్రాతినిధ్యము కావలెనని వాదించి ప్రాతినిధ్యమును పొందవచ్చును.

అఖిలప్రపంచ కార్మిక సభవారొక కొత్త విధానమును నిర్ణయించదలచుకున్నారు. ఈ క్రొత్త విధానమును రష్యా కార్మిక సంఘములు, అమెరికా కార్మిక సంఘములు మొదలైనవి అమోదించుచున్నవి. ఈ విధానంలో ముఖ్యాంశం రెండు విధములైన కార్మిక సంఘములు ప్రపంచములో వ్యవహరిస్తూ ఉండాలి. ప్రతిదేశంలోని స్వదేశీయ కార్మిక సంఘ శ్రేయోభివృద్ధికి పనిచేసే కార్మిక మహాసభ ఉండాలి. ఇది గాక అంతర్జాతీయ కార్మిక మహాసంస్థ యొకటి ఉండాలని. ఇది మూడేళ్లకొకమారు సమావేశమవుతూవుండాలి.

అఖిలప్రపంచ కార్మిక సమితికి 14 మంది సభ్యులు అధికారభారం వహించి పనిచేస్తూఉండాలి. ఈ 14 మంది కార్యసభ్యులు గల అఖిలప్రపంచ కార్మిక సమితిని ఏర్పాటు చేయవలెనని లండనులో జరుగబోవు అ. ప్ర. కార్మిక మహాసభ సంకల్పించి యున్నది.

పంజాబు కాంగ్రెసుపార్టీ శాసన సభ్యులు

శాసనసభా సమావేశములకు హాజరయ్యెదరు

లాహోర్, డిసెంబరు 2: పంజాబు శాసనసభ కాంగ్రెసుపార్టీ సభ్యులుగనున్న వారిలో పెక్కుమంది కారాగృహములందు నిర్బంధములందున్నారు. 13 మంది మాత్రము కారాగృహముల వెలుపలనున్నారు. వీరిలో కొందరిమీద కొన్ని నియమములు నిర్బంధము అ విధింపబడినవి మొన్నటిదినం జరిగిన శాసనసభ కాంగ్రెసుపార్టీ సమావేశంలో డిసెంబరు 4 వ తేదీ నుండి జరగనున్న శాసనసభ సమావేశములకు కారాగృహములకు వెలుపలనున్న కాంగ్రెసుపార్టీ సభ్యులందరు హాజరు కావలయునను తీర్మానం గావింపబడెను.

అఖిలప్రపంచ కార్మిక మహాసభ

లండను, నవంబరు 30: అఖిలప్రపంచ కార్మిక మహాసభ లండనులో 1945 సంవత్సరారంభములో జరుగగలదు. అఖిల భారత ట్రేడు యూనియను కాంగ్రెసు యొక్క ప్రెసిడెంటయిన యస్. ఏ. డాంగేగారు ఇప్పుడు ఇంగ్లండులోనే ఉన్నారు. ఆయనను భారతదేశ ప్రతినిధిగా అఖిలప్రపంచ కార్మిక మహాసభవారు ఆహ్వానించవచ్చును. కాని, ఆయనను భారతదేశ ప్రతినిధిగా అంగీకరించుటకు ఏకాభిప్రాయం కొంతవరకు ఉన్నట్లుగా యునైటెడ్ ప్రెస్ ప్రతినిధికి తెలియవచ్చినది. అ. భా. ట్రేడ్ యూనియను కాంగ్రెసు ప్రెసిడెంటైన డాంగేగారు ఆ సభకు ఆహ్వానింపబడినట్లయితే, అ. భా. కార్మిక సమితి (ఫెడరేషను ఆఫ్ ఇండియన్ లేబరు) తమకు కూడా ప్రాతినిధ్యము కావలెనని వాదించి ప్రాతినిధ్యమును పొందవచ్చును.

అఖిలప్రపంచ కార్మిక సభవారొక కొత్త విధానమును నిర్ణయించదలచుకున్నారు. ఈ క్రొత్త విధానమును రష్యా కార్మిక సంఘములు, అమెరికా కార్మిక సంఘములు మొదలైనవి అమోదించుచున్నవి. ఈ విధానంలో ముఖ్యాంశం రెండు విధములైన కార్మిక సంఘములు ప్రపంచములో వ్యవహరిస్తూ ఉండాలి. ప్రతిదేశంలోని స్వదేశీయ కార్మిక సంఘ శ్రేయోభివృద్ధికి పనిచేసే కార్మిక మహాసభ ఉండాలి. ఇది గాక అంతర్జాతీయ కార్మిక మహాసంస్థ యొకటి ఉండాలని. ఇది మూడేళ్లకొకమారు సమావేశమవుతూవుండాలి.

అఖిలప్రపంచ కార్మిక సమితికి 14 మంది సభ్యులు అధికారభారం వహించి పనిచేస్తూఉండాలి. ఈ 14 మంది కార్యసభ్యులు గల అఖిలప్రపంచ కార్మిక సమితిని ఏర్పాటు చేయవలెనని లండనులో జరుగబోవు అ. ప్ర. కార్మిక మహాసభ సంకల్పించి యున్నది.

సంతానం తప్పక కలుగును
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం జరిగిన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా ఆప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.
ఒక ప్రెగ్నాలో సీసాలో 7 మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.
అర్థరాత్రి యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

బ్రిటనులోని భారత కాంగ్రెసు సంఘము

మహాత్ముని నాయకత్వాన్ని ప్రతిసభ్యుడు అంగీకరింపవలెను

లండను, డిసెంబరు 2: మహాత్ముని నాయకత్వంపట్ల విశ్వాసాన్ని ప్రకటించి 1942 సంవత్సరపు క్విట్ ఇండియా తీర్మానాన్ని అంగీకరిస్తు తమ ప్రత్యుత్తరం పంపవలెనని బ్రిటనులోని భారత కాంగ్రెసు కమిటి సభ్యులకందరకు సర్క్యులర్లు పంపబడినవి. ఈ 2 అంశాలను అంగీకరింపనివారు తమ సభ్యత్వమునకు రాజీనామా ఇవ్వవలెనని కూడ సూచింపబడినది.

పెన్నారులో ప్రమాదం

15 మంది మునిగిపోయిరి

నెల్లూరు, డిసెంబరు 1: నేటి దినం మధ్యాహ్నం రెండు గంటలప్రాంతాలు వెల్లూరు వద్ద పెన్నారునదిలో 50 మంది ప్రయాణికులను తీసికొని పోవుచున్న ఒకనావ తలక్రిందులయ్యెను. దాదాపు 15 మంది ప్రయాణికులు మునిగిపోయిరి.

డాక్టరు పులిగాడ్డ సోమయాజులు గారు నదిలో మునిగిపోతున్న యిద్దరు స్త్రీలను రక్షించారు. స్వ. వి.

భారతదేశ పరిశ్రమాభివృద్ధి సత్వరంగా జరగాలి

సర్ యస్. యన్. భట్నాగరుగారి అభిప్రాయము

లండను, నవంబరు 30: భారతదేశం నుంచి ఇంగ్లాండుకు విచ్చేసిన శాస్త్రవేత్తలు ఇంగ్లాండులో తమపని పూర్తి చేసికొని అమెరికాకు త్వరలోనే పోనున్నారు. అందువల్ల వారి గౌరవార్థంగా ఒక పీడోక్లబులిం దొసంగబడెను. ఆ సమావేశమునకు ఇండియా కార్యదర్శియైన ఎమెరీగారు అధ్యక్షత వహించారు. ఎమెరీగారు మామూలు రోకంటిపాటుగా ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

భారతదేశ వ్యవహారములయందు నాకు ప్రత్యేకశ్రద్ధా సక్తులు కలవు. పాశ్చాత్యులకు కాకి జ్ఞానోపదేశము ఎప్పుడున్నూ కూర్చు దేశాలనుండియే వస్తూ ఉన్నది. (ఎమెరీగారు కించిత్తయినను సిగ్గుపడకుండా చెప్పుకున్న పాతకథ అ. తా తిగీ చెప్పారు)

ఈ భారతదేశశాస్త్రవేత్తలు ఇంగ్లండు కువచ్చినప్పటినుండియు, వారికి యింగ్లాండులో ఊపిరిసలుపకుండా విందు, సన్మాన సభలు జరిగాయి. ఇంగ్లాండులోని అధిక ప్రాంతాలకు వెళ్లి అనేక యంత్రాగార పరిశీలనలు సందర్శించారు. అనేకశాస్త్ర పరిశోధనా సంస్థలను సందర్శించారు. టిన్నయిడ్ వద్దనున్న నౌకానిర్మాణ శాలలను సందర్శించారు. నౌకా వ్యాపారాధికారులతో కలిసి ఇచటి నౌకానిర్మాణ వ్యవహార విశేషములను వర్ణించారు. మాంచెస్టరులోని బట్టల నేత యంత్రాగారములనుకూడా సందర్శించారు.

ప్రముఖులైన బ్రిటిషు శాస్త్రవేత్తలను పారిశ్రామికులను సర్ శాంతి స్వరూప భట్నాగరుగారు మేఫెయరు హోటలులో ఒకవిందు ఏర్పాటుచేయుచుండగా ఫ్రీప్రెస్ పత్రికా ప్రతినిధి వారిని సందర్శించి మాట్లాడగా భట్నాగరుగారు యిలా చెప్పారు:-

భారతదేశవ్యవహారాలలోను, అందును ముఖ్యంగా భారతదేశ శాస్త్రాభివృద్ధి విషయంలోను పరిశోధనాభివృద్ధి విషయంలోను ఎక్కువ శ్రద్ధాసక్తులు వహించేటటువంటి బ్రిటిషు రాజకీయ వేత్తలను, బ్రిటిషు వ్యవహార సంఘములను కలిసికొని మాట్లాడితినాను. ఇండియా కార్యదర్శియైన ఎమెరీగారిని, జార్జి చక్రవర్తిగారిని కూడా సందర్శించాము. భారతదేశ శాస్త్రవేత్తలమైన మేము యీ దేశసంచారం చేయడానికి ఇండియా గవర్నమెంటు ఏర్పాట్లు చేశారు. ఇవన్నీ నిర్దిష్టంగా చేసిన ఏర్పాటుకాదనే భావం వారు ఉంది.

పారిశ్రామికవిషయములలోను, శాస్త్రజ్ఞానంలోను, సాంఘిక వ్యవహారాలలోను భారతదేశ భవిష్యద్వృద్ధికి భారతీయ

4 వ పేజీ చూడుడు

దక్షిణాఫ్రికాలో తెలుపు నలుపు విభేదాలు

డైట్రాన్స్‌వాలర్ మిత్రభేదతంత్రం

జొహాన్స్‌బర్గ్, డిసెంబరు 2: ఇక్కడి న్యూఛానులోని దక్షపక్షబజారును భారతీయులు 'బాయ్‌కాట్' చేశారు. దీనిని పురస్కరించుకొని 'డైట్రాన్స్‌వాలర్' అనే పత్రిక, దక్షిణాఫ్రికా ఆర్థిక జీవనం యూరపియనులు కాపాడ్డి వ్యాపారస్థుల హస్తగతం కావాలని వ్యాఖ్యలు చేసింది.

ఈ 'బాయ్‌కాట్' నవంబరు 24 నుంచీ జరుగుతోంది దీనికి కారణమేమిటో భారతీయులు తెలుపలేదు. కాని 'స్టార్' అనే పత్రిక తాటాపకు స్థక్తి బరదు చెప్పిన దానికిబట్టి, ఈ పక్షి విషయాలు ప్రజలను బరువగా నుచోపెట్టినంలో తెలుపు, నలుపు భేదం రావడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. తెల్లవారిని ఒక పంక్తిగానూ, భారతీయులనూ, నల్లీయులనూ ఒక పంక్తిగానూ నంచోయిన్నారట

ఒకక్రమం ఉండేదంటే కూడా, ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఉండేదనూ ఈ పద్ధతి పెట్టాడనీ, మిత్రేమ పంక్తులవల్ల చిక్కులున్నాయనీ చెప్పుచున్నారు.

'మళ్ళీ భారతీయుల గల్లంతు' అను శీర్షికను 'ట్రాన్స్‌వాలర్' ఇట్లా వ్రాసింది: రాజకీయంగా, ఆర్థికంగా తమకు యూరపియన్లతో సమానంగా ఎంచడం లేదు ఆగ్రహపడి, ఆగంచేసే భారతీయులు, యూరపియన్లకానీ మరొకజాతి వారిని నిలవడానికి అంగీకరించరు వ్యాపారంద్వారా వారిమద్దకుంటి డబ్బు ఒదుకునే టట్టయితే వీరికి ఈ విభేదం అడ్డురాదు. అ ప్పుడు చాలా సన్నిహితంగా ఉంటారిస్తారు. అయినా వారి పరవసను పంక్తిలో నుంచోడానికి మాత్రం ఇన్నిగిసుకు. యూరపియన్ విషయంలో వీరు చేచిపెట్టేస్తారు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. యూరపియన్లు కానివారి మధ్యకంటే యూరపియన్లనూ భారతీయులకూ చాలా అంతరంఉంది. భారతీయులకూ దేశీయులకూ సమాన ప్రతిపత్తి ఉండరాదని భారతీయులు అనేటట్లయితే, భారతీయులకూ యూరపియన్లకూ అట్టిది ఉండరాదనడానికి యూరపియన్లకు ఎంతో సంస్కృతి.

'ప్రతీకార చర్యలలో మీకు తీసిపోము'

జనరల్ లెక్లెర్క్ ఉత్తరువుకు జర్మన్ల ప్రత్యుత్తరం

బెర్లిను, డిసెంబరు 1: జర్మను ఆధికారులు గుర్తుచేయు ఇట్లా ప్రకటించారు: స్ట్రాస్‌బోర్గులో హతులయిన ప్రతి ఒక్క ఫ్రెంచి సైనికుడికీ బదులుగా 5 గురు జర్మను సైనికులను హతమార్చడం జరుగుతుందని గోడలమీద పత్రాలను అంటించవలసిందని జనరలు లెక్లెర్క్ ఉత్తరువు చేసినట్లు తెలిసింది. జర్మనీలో కొన్ని వేల మంది ఫ్రెంచిసైనికులున్న సంగతి ఇతనికి తెలియదన్నే వుంది. నిజంగా ఇకనూ, డిగాలూ ఈ పనికి పూనుకునేటట్లయితే ఇందుకు ప్రతిగా 'పక్క కౌటికి చెప్పబడ్డ' అనే సామెతను నిజం చేయగలం మేము.

అయితే, మేము అంతర్జాతీయ యుద్ధ నియమాలను పాటించడమూ పాటించకపోవడమూ అని అలోచిస్తున్నాము మా ప్రతి కక్షులు వాటి నిజివరకే ఉల్లంఘించినంతవరకైనా మేము కూడా ఉల్లంఘిద్దామా అని మా అలోచన.

ఈ సందర్భంలో పారిస్‌నుంచి ఊదిగువ వార్త తెలిసింది. జనరల్ లెక్లెర్క్, అతని సైన్యమూ ఇకరచర్యలు నిమిత్తం స్ట్రాస్‌బోర్గును వదిలివెళ్లాలనకనక అతని ఉత్తరువు రద్దయినట్లే ఎంచవచ్చును స్ట్రాస్‌బోర్గు లెక్లెర్క్ అధీనంలోలేదు. ఈ వార్త 6 వ సైన్యపు కార్యాలయం నుంచి అధికారికత్యా వచ్చింది.

ఇటలీ విదేశాంగమంత్రి నియామకం

బ్రిటన్ జోక్యం

లండను, డిసెంబరు 1: చాలా విశ్వసనీయుడుగా ఉన్న ఇటలీ ప్రధాని బొనామీకి కౌంట్ స్ఫోర్జా ప్రతికూలంగా పనిచేశాడు కనుక అతణ్ని విదేశాంగమంత్రిగా నియమించటం బ్రిటిషు ప్రభుత్వానికి హితవుగా లేదని బ్రిటిషువిదేశాంగ కార్యదర్శి ఆంథోనీ ఈడెన్ కామన్సు సభలో విస్పష్టంచేసి చెప్పాడు.

స్ఫోర్జా నడవడి

కౌంట్ స్ఫోర్జా విషయంలో ఈ ప్రభుత్వానికి కలిగిన అనుభవాన్ని బట్టే ప్రభుత్వం ఇలా తలచిందని ఈడెనుగారన్నారు. అమెరికానుంచి ఇటలీ తిరిగివెళ్ళి నదిమొదలు ఈ కౌంటు వేగమే ఇటలీ ప్రభుత్వానికి ప్రతికూలంగా కృషిసల్పటం, త్రిపక్ష ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఆ ప్రభుత్వానికి కూడా ప్రతికూలం కావటం బ్రిటిషుప్రభుత్వం గమనిస్తూనే ఉంది.

ఇటలీ గాథ

ఇటలీతో మొన్నటిదాకా బ్రిటన్ యుద్ధంచేస్తున్న దేశం, ఇది వేరుగుగా మనకు లభించిపోయింది ముసోలినీ నాయకత్వాన ఈ యుద్ధంలో బ్రిటన్, ఫ్రాంస్ దేశాల ఎదలనేగాక గ్రీస్, ఆల్బేనియాలయెడగూడా ఇటలీ చాలా కీడు చేటుగా ప్రవర్తించింది.

బ్రిటన్ హక్కు

ఇటలీని తోటికక్షిదారుగా తీసికొన్నాం కాని మిత్రరాజ్యంగా అంగీకరించలేదు. యుద్ధకృత్యాలకు ఇటలీ ఆశ్రయస్థానం కనక ఏ రాజకీయ అధికారి నియామకాన్ని సరిదైనా బ్రిటన్‌కు తన ఇంగితం తెలిపే హక్కు పూర్తిగా ఉంది.

సభ్యుల విమర్శ

కార్మికసభ్యుడు ఆన్యూరిన్ బెవాన్ చర్చలో పాల్గొని ప్రభుత్వచర్యను ఖండించాడు. ఇటలీలోని సోషలిస్టుపార్టీ బ్రిటిష్ ప్రభుత్వచర్యను నిరసించి ఏ ప్రభుత్వంతోను సహకరించ నిరాకరించారు.

మిషకారాదు

ప్రజారాజ్యవాది ఐనందునగాని ఇటలీలో ఏదో ఒక పక్షానికి చెందినందువగాని ప్రభుత్వం ఇదేదో మిషగా పెట్టుకొని అభిప్రాయం తరట్టటం లేదని నమ్మబలకలేనిందు పెథిక్ లారెన్సు చెప్పాడు.

అమెరికా స్ఫోర్జాను కాదనలేదు

రాజ్యాంగ కార్యదర్శి వివరణ

వాషింగుటను, నవంబరు 29: ఎడ్వర్డు స్టెట్టినియస్ మొదటి వార్తా సమావేశం ఒక రడిగిన ప్రశ్నకు ఇలా బదులు చెప్పాడు:

కౌంట్ స్ఫోర్జాను ఇటలీ విదేశాంగ మంత్రిగా నియమించే విషయంలో బ్రిటిషు ప్రభుత్వం వలచన్నట్లు తెలుస్తోంది. అమెరికా ప్రభుత్వాలకీ సంగతి ఇప్పుడే తెలిసి పరిశీలిస్తోంది. ఈ సందర్భంలో ఈ ప్రభుత్వం బ్రిటిషు ప్రభుత్వంతో కలవలేదు.

జర్మన్ సైన్యం 60 లక్షలు

సమర్థమైన సేన 15 లక్షలు

పశ్చిమరంగం, డిసెంబరు 1: ఇప్పుడు పశ్చిమ యుద్ధరంగంలో 70 డివిజనుల కంటే ఎక్కువసేన ఉన్నది. మొట్టమొదట ఫ్రాన్సులో బ్రిటిషు అమెరికనుసేనలు దిగినప్పుడు యీ దండయాత్ర నెదుర్కొనుటకు 65 జర్మను డివిజనుల సేన సిద్ధమవుచుండెను. కాని యిప్పటికంటే ఎక్కువ సేన లయారై యున్నది. ఇదివరకలో జర్మను కొండలు డివిజనులో 17 వేల మంది సైనికులు ఉండేవారు కాని యిప్పుడు 3 వేలమంది మాత్రమే ఉంటున్నారు. జర్మనీకి యింకా నిల్వసేన చాలా ఉంది. యీ సంవత్సరాంతానికి జర్మనీకి 60 లక్షల వరకు సైన్యం తేలగలదు. కాగా, 19 సం॥ వయస్సు మొదలు 46 సం॥ వయస్సు వరకుగల దృఢకాయులుగల సమర్థమైన సైన్యము 15 లక్షలు మాత్రమే ఉంటుంది.

వజ్రాసనం

ప్రొఫెసర్ డి. రాజగోపాల్

విద్యార్థి కాళ్లను బాగవాచి కూర్చొనవలయును. అప్పుడు విద్యార్థి ఎడమకాలును మోకాలిదగ్గరవంచి, నిక్కబొడుచు, మడమ పిరుదుకూ, మోకాలు ఎదురొస్తు ఎడమవైపున ఆనుకొనేలా పైకి ఎత్తవలెను. తర్వాత విద్యార్థి కుడికాలు ప్రక్కనకుడివేతిని ఉంచి, దాని పై మొండెమును కొద్ది బరువుమోపి, ఎడమ పిరుదును ఎత్తవలయును. అప్పుడు ఎడమ చేత్తో ఎడమకాలిపాదమును పట్టుకొని, ఎడమతొడ చెలుపలిభాగమునకు ఆననటులలాగి, మోకాలును నేలకు తగిలించి, కాలి వ్రేళ్లను ఎత్తి ఎడమపిరుదుక్రింద కుడిభాగములోనూ, మడమను పిరుదు ఎడమభాగములోనూ, అరికాలు పైకి కనబడేలాగా సవరించాలి. ఈసంస్థితిలో పాదము, కాలు గుండ్రనివంపులాగా ఉండి ఎడమపిరుదును బట్టి ఉండవలయును.

ఇదేవిధముగా కుడికాలునకూడా, పాదము, కాలు గుండ్రని వంపులాగా ఉండి కుడిపిరుదునుబట్టేలా సవరించాలి. ఆఖరిదశలో మడమలు తుంటిపడుసులనద్ద ఉంటాయి. పాదములపైభాగము నేలకు ఆని ఉండవలయును. అరికాళ్లు పైకి కనబడుతూ ఉండవలయును. కాలివ్రేళ్లు ఒకదాని కొకటి వ్యతిరేకంగా ఉంచి మధ్య కొంత ఖాళీగా ఉండునటుల సవరించాలి. మోకాళ్లు రెండు దగ్గరగా ఉంచాలి. తరువాత నెమ్మదిగా తిన్నగా ఉంచి, కళ్లను మూసి, అరచేతులను పంజా విప్పి మోచేతులు వంచకుండా మోకాళ్లపై ఆనించాలి.

నిబంధనలు

ఓరుగైన పడుసులు (జాయింట్సు) గలవారు యీ ఆసనమును చాలా జాగ్రత్తగా సాధనచేయవలయును. యీ ఆసనమును రెండునిముసములకంటె ఎక్కువకాలము చేయరాదు.

ఫలితాలు

మనశ్చాంచల్యాన్ని మాపుతుంది.

తొడకండరాలకు రక్తమును బాగా ప్రవహింపజేయును.

ఈ ఆసనములో అధోఅంత్రాలు, ప్లక్సర్సు అధికముగా బిగిస్తుంది. ఎల్ పెక్సర్సు ఎక్కువగా విస్తరిస్తుంది.

అధోఅంత్రాల రక్తప్రసరణ తిన్నగుంది. నాభిస్థానము చుట్టూ ఉండుప్రదేశము (పెల్విక్) పొట్టలోని మంచి రక్తనాళము (అయోర్టా)నుంచి మంచి రక్తమును పొందుతుంది. కోసిన్ కాక్రుల్ నరములకు మంచి రక్తము సరఫరా అవుతుంది.

భారత సాకాశాలలో మద్రాసు బాలికలు

కొండపల్లి చిత్రకారులు

శ్రీ కామబుషి సత్యనారాయణ వర్మ

కొండపల్లిగ్రామం విజయవాడకు చేరువగానే ఉంది. ఇక్కడ ఉన్న కిల్లా, శిల్పులై కొన్నికట్టడాలూ చారిత్రకంగా ప్రశస్తిని పొందేయి. ఆ కిల్లాప్రాంతంలో ఎంతో ఉపయోగించినా తరగని ఓపిక గుట్టలున్నాయి. ఆప్రాంతంలో పాణికపెట్లు విస్తారంగా దొరుకుతాయి. ఆగ్రామంలో కొతతరాలనుంచీ ఆర్యక్షత్రియులు అనేవారు ఈ పాణికకర్రతో చిత్రవిచిత్రమైన బొమ్మలు చేస్తారు. వీటినే కొండపల్లిబొమ్మలంటారు. వీరిని కొండపల్లిలో 'సకాషా' లంటారు. అనగా హిందుస్తానీలో చిత్రకారులన్నమాట. ఈరంగుపని, బొమ్మలపని చేసేవారిని ఆంధ్రశిల్పులలో ఇతరచోట్ల రాచవారని, ముచ్చివారని, చిత్రకారులని కూడా పిలుస్తారు. ఈదారుశిల్పం అనాదిగా వీరిలో కులవృత్తిగా వస్తూంది. సుమారు 150 సంవత్సరాలక్రితం కొండపల్లిలో 100 లకుటుంబాలకు పైగా ఈ బొమ్మలు చెయ్యటమే కులవృత్తిగా జీవించేవారు. నేడు 7,8 కుటుంబాలమాత్రం ఈ విద్యను బ్రతికించుకుంటూ వస్తున్నాయి. ఈ ఆర్యక్షత్రియులు ఆంధ్రజిల్లాలోనూ, యితరరాష్ట్రాలలోను అత్యల్పసంఖ్యాకులుగా ఉన్నారు. భారతదేశంలోని ఉత్తర, దక్షిణప్రాంతాలలో ఊళ్లలవృత్తితో, ఈ ఆచారవ్యవహారాలతో ఉన్నవారు పలుచోట్ల ఉన్నప్పటికీ వీరిలో శాఖాభేదము లేర్పడి, పరస్పరము రాకపోకలు లేక, జాంధవ్యములు శిథిలమై వర్ణం సర్వవిధాలా సంకుచితమైపోయినది.

చిత్రకళకు సంబంధించిన ఉపవిద్యలెన్నో వీరిలో బహుముఖాలా అభివృద్ధి చెందినవి. ఒకప్పుడు ఆంధ్రదేశమే గాక యావద్భారతదేశంలోను ప్రతిగృహాన్నీ అలంకరించిన ఈ బొమ్మలను నేడు ఏ చిత్రపత్రప్రదర్శనశాలల్లోనో చూడవలసినదుర్గతి పట్టింది. ఆంధ్రదేశస్థ మగు ప్రసిద్ధ జేవాలయాలలోని వాహనాలు చాలామట్టుకు ఈ వర్ణశిల్పులకళా ప్రతిభనే చాటుతాయి. పిఠాపురం, పెద్దాపురం, నరసాపురం, పాలకొల్లు, బందరు, కొండపల్లి మొదలైన గ్రామాలలో ఒక ఆర్యక్షత్రియ క్రిందివరకు ప్రసిద్ధికెక్కిన శిల్పులు

[రేపు పేజీ చూడండి]

కవులు భిక్షాటకులేనా?

అష్టకష్టాలు

శ్రీ చెళ్లపిల్ల వెంకటశాస్త్రి, శతావధాని

మన నానికరు—

"ప్రతిక్షణవిజృంభణాదుభయబాహుకూలంకషస్తనప్రకటితకంచుకం నమత యౌవనం యోషితామ్"

అన్నరీతిని విజృంభించడం చాలాఅభినందనీయం. యీసందర్భమేనా నిర్బంధకట్నాలను వారిస్తే బాగుండును. కొన్నిశాఖలలో విద్యనిబట్టి ధనాన్నిబట్టి భూమినిబట్టి గౌరవాన్నిబట్టి కట్నాలతారతమ్యంవుంటుంది. కొన్నిశాఖలలో విద్యాదు లేమీ ఆవశ్యకం లేదు. పెండ్లికొమారుడు, అనే డుప్రత్యయానికే అట్లిస్టు—

నాలుగువేలు పయిగా చెల్లించాలి. ఆ యీమహాఘోరం ఇరవయ్యో శతాబ్దారంభాన్నుంచి మొలకెత్తింది. యిప్పుడు బాగా పెరిగిపోయింది—యీకట్నం అడగడంలో అడగనట్లు అభినయించేవారు కొందరు. మచ్చుచూపుతాను — ఒక విద్యాలవారం టూరు కదా?

"అయ్యా! మాకు యేమీకట్నంతో అవసరంలేదు. ఉభయఖర్చులూ పెట్టి పెండ్లి సలక్షణంగా చేసి పంపండి. అట్లుండు కట్నం కోరలేదు గనుక పెండ్లికూతురుకు నగలు పెట్టండు. మీరే మీపిల్లకు నగలు పెట్టుకోండి."

యిది వొకమాదిరి. యిది కవులభిక్షాటనానికంటే కూడా పైతరగతిలోకి డేరకుంది. యేదో ప్రాస్తా దేనిలోకో వచ్చాం. అసలేమో వ్యాపం కవులభిక్షాటనాన్ని గురించి ఆరంభం. ముగించే సమయానికి

గాయకులు

వచ్చి కలిశారు. అంతేలో నేటి—

పెండ్లికట్నాలు

వచ్చికలిశాయి-మంగళాంతంగా వ్యాసం ముగించడం శ్రేయఃప్రదమేకదా! కవులు భిక్షాటకులు కారని సమర్థించడానికి కలం చేతబట్టినా తుదకు అర్థార్థనిధి కాలేదనుకుంటాను. భిక్షాటకులు కాకపోతే రసజ్ఞలోకానికి—

మంచివిత్తం

వుదయించు- యేమంటారా? ఆపకం లో కవియిల్లు కదులనే కదలడు. అప్పుడు-

(1) "శ్లో. మద్గేహేమశకీవమూషికకపోతాస్త్రీవ మార్జాలికా, మార్జాలీకఖనీకనీకనృపిణీ వాచ్యాకిమన్యే జనాః."

(2) "శ్లో. ఋత్వర్థదాశాః కుటుంబిన్యో, మయి జీవతి నాన్యగాః, తాసామంత్యా ప్రియతమా, తస్యాశ్శృంగారచేష్టితమ్"

(3) "శ్లో. ఆరనాళకళ దాహశంకయా మన్ముఖా దపగతా సరస్వతీ"

(4) క. "క్షితిలసలిలస్నానము, ధూతలమున శయ్య యొంటిపూట మెకుకులు, న్నాతి గల బ్రహ్మచర్యము, నాతరమా? రోజు గసప నారయ గూపా!"

(5) "శా॥ వేషాల్ కట్టఁగరాదుగానొ భువిలో విద్వాంసులల్ జేయనే, లాధీచాతురిఁ జేసెఁ జేనినసుల్ మాపాటుతోఁబోకక్షు ద్బాధాదుల్ రచియింపనేల? అది కృత్యంబైనయుగాథాత్ములకా, ఛీ! ధాత్రీసురుల్ జేయనేమిటికయా! శ్రీకాళహస్తీశ్వరా?"

[6 వ పేజీ చూడండి]



పారిసునగరంలో నాజీసేనాని తెల్లజెండా తీసికొని రాజీకోరుచై ఫ్రాన్సు దేశీయసేనల కేంద్రానికి వచ్చుట.

ఉత్తరసర్కారుల చరిత్ర

శ్రీ దిగవల్లి వేంకటశివరావు

గీతాపఠనం

ప్రాతఃకాలమున దంతధావనము చేయునపుడును, స్నానముచేయునపుడును గీతనల్లించుచుంటిని. దంతధావనమునకు 15 నిమిషములును, స్నానమునకు 20 నిమిషములును పట్టెడిని. నేను తెల్లవారినతో నిలువఁబడి పలుఁ దోమెడివాఁడను. గీతాశ్లోకములను చిన్న కాకితములపై వ్రాసి ఎదుటి గోడ కంటించి చూచుచు వల్లించుచుంటిని. ఈరీతిగా స్నానము చేయునపుడు శ్లోకములువచ్చెడివి. దినపాఠము వల్లింపను, వెనుకటి వానిని గుర్తుచేసికొనను ఈకాలము సరిపోయెడిది. ఇటులు పదుమూఁడధ్యాయముల వఱకును వల్లించినటులు గుర్తు.

—మహాత్మాగాంధి

* * *

తెలుగువారి సంపద

దాక్షిణాత్య సంగీతమందలి సుప్రసిద్ధ రచనలలో ముక్కాలు పాలు తెలుఁగువారివే. శొంఠివారి వర్ణములు, శ్యామాశాస్త్రులు, త్యాగరాజు మొదలగువారి కీర్తనలు, రసమూర్తియగు క్షేత్రయ మొదలగు వారి పదములు తరువాతి వారికి మార్గదర్శకములు మాత్రమేకాక యిప్పటికిని నాటిలేక విలుచున్నవి. వీరి రచనల నెఱుంగని వారికి దక్షిణ సంగీతపు గాంభీర్యము, మాధుర్యము, అందుగల విచిత్ర కల్పనల కవకాశమును అర్థము కాదన్న సత్యమేకాదు. అందును తెలుఁగు వారిలో తెలుఁగువాఁడైన త్యాగరాజును మఱచిన గాయకుఁ డేచెఱువునీళ్లు త్రాగఁగలఁడు? ఈ గాన మందిరమున కతఁడు మూలస్తంభము.

—రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

రాజుల ఆదరణకుకూడా పాత్రులైనారు

ఎరుకుల ఆచారాలు

శ్రీ ఏ. ఎం. సోమసుందరం

వీళ్ల ప్రథ పూర్వంగోల్జుల్లో అమోఘంగా జరిగింది. బ్రిటిష్ ప్రభుత్వం మన దేశంలో స్థాపింపబడకపూర్వం దక్షిణదేశమంతాగూడా చిన్నచిన్న రాజులచే నిండిపోయింది. ప్రతిరాజూ ఈదొంగలజట్టుకొంతవరకు పోషిస్తూవుండేవాడుట. దీనికి ప్రతిఫలంగా వల్లబంధ్రులు తాము దోపిడీద్వారా సంపాదించిన దానిలో కొంత భాగం ఈ రాజులకు చెల్లిస్తూ ఉండేవాళ్లు. ఇతే ఇదంతా సమాన్యవ్యాపారంగా జరిగేది. ఇల్లాంటి రాజ్యాలలో పరప్రజాకంటకులక్రూరాలనుండి తప్పించుకోటానికిగాను నిస్సహాయులైన గ్రామీణులు, వీళ్లతో ఒకవిధంగా రాజీచేసుకోక తప్పేదిగాదు. జట్టు నాయకుడితో ప్రతి గ్రామస్థుడునూడా, సంవత్సరానికి ఒక పాలలా పన్ను చెల్లించేటట్లునూ, ప్రతిఇంటికి ఒక కోడిపెట్టను ఇచ్చేటట్లునూ, ఇందుకుగాను జట్టునాయకుడు ఆ గ్రామంలో ఇంకో జట్టు వచ్చి దొంగతనం చెయ్యకుండా బాధ్యత వహించేటట్లునూ ఏర్పాటు చేయబడేది.

ఎరుకల పైన్యం

టిప్పు సుల్తాను పైమీరు పరిపాలించే సమయంలో, అతడు ప్రత్యేకంగా "కల్లబంధ్రుల" పైన్యాన్ని బలపరిచి ఏర్పాటు చేశాడు. వీళ్లు చేసేపని రాత్రిళ్లు శత్రు పైన్యాన్ని దోచటం, వాళ్ల ఉద్యోగస్థుల సుఖాల్ని తుపాకులను దొంగిలించటం, శత్రువుపైన్యాలు సేకరించటం అయివుండేది. వ్యక్తిగత సామర్థ్యాల ననుసరించి వీళ్లకి సుల్తానుగారు ప్రతిఫలం నిర్ణయించేవారు. దేశం శాంతియుతమై ఉన్నప్పుడు వీళ్లే ఇతర రాజ్యాల్లో పక్షి, దోపిడి చేసేవాళ్లు.

వీళ్ల స్త్రీలు తమపని నెరవేర్చుకోటానికి ఎల్లాంటి సాహసమైనా చేస్తారు. సిగ్గువిడిచి ఏపనికైనా జోరబడతారు. దొంగిలించిన వస్తువులు చిన్నవయితే, మర్మాయవముల లోనూ, గొంతుకలోను, కడుపులోను దాస్తారుట.

వీళ్లుచేసే దొంగతనాలు సామాన్యంగా రాత్రుళ్లయందే చేస్తారు. ఇడీచప్పుడూ లేకుండా ముందు గ్రామంలో ప్రవేశించి లంబాడీలకువలెనే నాలుగుసూలలయందు మనుష్యులను కాపలాపెడ్తారు. వాళ్లు నిద్దేశించుకొన్న ఇళ్ల గోడలమీదుగా ఎక్కి లోపల ప్రవేశించి ఇంట్లో ఉన్న సమస్తం దొంగిలించి వచ్చిన దారినే వెళ్లుతారు. అసలు తలుపులు పగులగొట్టరు. లేకపోతే నెమ్మదిగా ఇంటిమట్టిగోడలకు పదునైన ఇనుపపనిముట్టుతో ఒకమనిషి పట్టేటంత కన్నం వేస్తారు. సామాన్యంగా వీళ్లేప్పుడూ పట్టుపడరు. ఒకవేళపట్టుపడితామనే భయం వల, వంటినిండా జారిపోయేటందుకు ఆముదం పూసుకొంటారు. ఎవరైనా పట్టుకొంటే తమ స్వరూపజ్ఞాన్ధార్థం ప్రత్యేకిని చంపటానికి వీలు ఏమదియ్యని వాడిపనిసరులు వీళ్లు! ఇల్లాంటి దొంగతనాల్లో ఎనుములవాడు ఎవరైనా చచ్చిపోతే వాడికి తోడుగా

[7 వ పేజీ చూడండి]

మొగలాయి రాజప్రతినిధిత్వమునజాం

మొగలాయిసామ్రాజ్యపతి ఔరంగజేబు గోలకొండను జయించి ఆరాజ్యాలన్నీ మొగలు సామ్రాజ్యంలో చేర్చివేశాడు. అయితే ఔరంగజేబు దక్షిణహిందూదేశపు పరిధానులో మొగలుప్రభుత్వం స్థాపించడంలో నిమగ్నుడైనందున ఈ తూర్పుసముద్రతీరపురాజ్యాలవైపుకు దృష్టిమరల్చి ఇక్కడ మొగలాయి పరిపాలనస్థాపించలేదు. 1707 లో ఔరంగజేబు చనిపోయినతరువాత క్రీ. శ. 1713 లో హైదరాబాదులో చక్రవర్తిప్రతినిధియైన నిజాము ఉల్ ముల్కును దక్షిణహిందూదేశానికంతా సుబేదారుగా నియమించగా అతడు కళింగరాజ్యములో మొగలాయిప్రభుత్వం స్థాపించడానికి పూనుకొని తరువాతి కర్ణాటకనవాబుగా ప్రసిద్ధిచెందిన ఆన్వరుద్దీనుఖానును చికాకోలు సర్కారు పరిపాలనకు నియోగించాడు. రుస్తుంఖాను అనే యనెడిని రాజమహేంద్రవరం సర్కారుకు, దానికి దక్షిణాన్నున్న సర్కారులకు పరిపాలకుడుగా నియమించాడు. అప్పుడు శిస్తువసూలుచేసి యిజారాదారులు దేశానికి ప్రభువులై యుండుచూవుండేవారు. ప్రభుత్వాన్ని మోసంచేసి పరిపాలనలో అక్రమాలు జరిపి ప్రజలను పీడించిన జమీందారులను గట్టిగాను కఠినంగా దండించేవాడు. అలాంటివారి తలలు తీయించి ఆపుత్రులలో రాజమహేంద్రవరంలో ఒక స్తంభమున్నూ బందరులో ఒక స్తంభము

[6 వ పేజీ చూడండి]

నెరసిన వెంట్రుకలు

రంగులు వాడవద్దు. మా వానినూనె వాడి నెరసిన మీ వెంట్రుకలను 60 ఏండ్ల వరకు నల్లపడునట్లుచేసికొనుడు. మీకంటి చూపుగూడ బాగుపడును. తలనొప్పి నయమగును. తల కొంచెంగా నెరిస్తే రు 2.8, యింకా కొంచెం యెక్కువగా నెరిస్తే రు 3-8, తలంతా నెరిస్తే రు 5 లు బుడ్డి కొనుడు. మా నూనె పనిచేయకపోతే ఖరీదు రెండింతలు డబ్బు వాపసు చేస్తాం.

Vaidyaraj AKHIL KISHORE RAM,
No. 34, P. O. Katrisarai (Gaya).

హోమియోపతి పరీక్షలు

మా కాలేజీలో మనుష్య జంతువైద్యములు, నేర్పబడును. ప్రైవేటుగా చదివి పరీక్షకు కట్టవచ్చును. పూర్తి వివరములకు 4 ఆణాలు తపాలుచీటి పంపుడు.

హోమియోపతి మెడికల్ కాలేజి,
కింతాడకోటపాడు పోస్టు,
చోడవరం S. O. విశాఖపట్నం జిల్లా.

మీ టెంపరేచరు

మీ టెంపరేచరు 102 పు ఎక్కువయినయెడల బాధ పడునది మీ కేశములు మీకు. చిన్నమ్మనా రయినను ఎయిర్ ప్లూయంజా, టైఫాయిడ్, అయినను లేక న్యూమోనియా జాడ్యమయినను మలేజాడ్యమయినను, పెద్ద జ్వరమునకు తరుపరి శిరోజములు అమితముగా నూడిపోవును. జ్వరమెంత కొద్దిదైనను జుట్టురాలుట సత్యము. దానిని నివారించు ప్రయత్నము చేయకపోయినచో అటులనే రాలుచుండును.

తీట్టి పదల నాశ్రయింపబడకు. ఇప్పుడే కేశవర్ధినితో మీ తలవెంట్రుకలను రక్షించుకొనుడు. జాడ్యము మీ కడుగురులను ఎంతో సన్నగా చేసెను సరిసే. కేశవర్ధిని మీకేశములను పొడవుగాను, సమృద్ధిగాను చేయును. 6

కేశవర్ధిని

యిప్పు డెందు కుపయోగించ కూడదు?

కేశవర్ధిని	సాలు	0 12-0
కేశవర్ధిని పౌడరు	,,	0-12-0
కేశవర్ధిని క్రీం	డా.	1- 0-0

ప్యాకింగు పోస్టేజి ఆధికము.
వర్తకులందరివద్దను దొరుకును లేక

సౌత్ యిండియా కెమికల్స్,
158, తిరువెంకటస్వామి రోడ్డు,
ఆర్. యస్. పురము — కోయంబత్తూరు.

గమనిక:— దీనినిపోలిన యితర యిమిటేషన్ నూనెలకొని మోసపోవద్దు, మీరు కొనుటకుముందు, దానిమీద, "కేశవర్ధిని" మరియు "సౌత్ యిండియా కెమికల్స్" అను పేర్లనుచూచి తీసికొనుడు.

రసూలపటుత్వమునకు మెహతాకంపెనీవారి

భాస్వర తైలము

(పైపూతకు)

శరీరములో ఏభాగమునందున్న నొప్పులనైనను నిర్మూలించు దివ్యౌషధము. ధాతుపుష్టికి దీనిని పైపూతకువాడి, మర్దనచేసిన క్షీణించిన పరమాణులకు పటుత్వము చేకూర్చును.

K. S. MEHTA & CO.,
Chemists & Druggists,
250 China Bazar, MADRAS

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమువలు, దెగ, సదాయి వ్యాధులకు. గ్యారంటీ చికిత్స: కాయలాగు దద్దరము, జి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు, బి. రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డు) గోపాలపురం, పశ్చిమగోదావరి జిల్లా.

A Quick remedy for FILARIA

ARSENO-TYPHOID has been successfully used since 1928 in FILARIAL FEVER, ELEPHANTOID LEG HAND and every form of FILARIA

ARSENO-TYPHOID

Particulars Free From
CALCUTTA CLINICAL RESEARCH
6, CHOWRINGHEE ROAD, CALCUTTA.

TONSO-CURE (Regd.)

(ఆపరేషన్ అవసరములేదు.)

కళగ్రంథులు అనువ్యాధి యీకాలములో తరుచుగా పుట్టుచున్నది. దీనికి అనవసరముగా ఆపరేషన్ కయించి దేహారోగ్యమును చెడగొట్టుచున్నారు. టాన్సిల్సు అనునవి మనశరీరములోనుండు రక్తమునందుగల అపరిశుద్ధ పదార్థమును శుభ్రపరచుటకున్నూ, బయటనుండి చెడుపదార్థములు లోనికి చొరకుండ చేయుటకును ఏర్పడిన అత్యావశ్యకమైన గ్రంథులు. ఆగ్రంథులు మనశరీరములోనుండు అనారోగ్యమువలన వృద్ధిచెందును. వానిని కోసివేయక ఎట్టికారణములచే నవి వృద్ధిచెందినవో అట్టివ్యాధికి ఔషధము వాడిన వృద్ధిచెందిన టాన్సిల్సుతగ్గి, వాని వలన కలిగిన యితరవ్యాధులనుకూడ నిస్సంశయముగా మాన్పి పుష్టినిచ్చును. వేనకు వేలుకుదిర్చి యోగ్యతాపత్రికలు పొందియున్నాము. అనేకమంది డాక్టర్లచే వాడబడుచున్నది.

వివరములకు నేడే వ్రాయుడు. వాడువిధానము సీసాపై నుండును.

శ్రీ చెన్నకేశవ ఆయుర్వేదఫార్మశీ, రాబర్టుసన్ పేట, మచిలీపట్నం.
శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు దొరుకుచోట.

ఇప్పుడు మొండిమొలతో బ్రతుకుతూ వుండవచ్చు.. కాని,

12 సంవత్సరాల తరువాత మీ బిడ్డకు మంచి బట్టలు, మంచి విద్య కావాలి



మీ బిడ్డ భవిష్యత్తునకు పరవాలేకుండా ఇప్పుడే

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్స్ కొనండి

1 అవి 12 సంవత్సరాలలో 50% పెరుగుతాయి.
2 ఈ పెట్టుబడిమీద మీరు ఆదాయంపన్ను చెల్లించనవసరంలేదు.
3 3 సంవత్సరాల తరువాత వడ్డీతోసహా వాటిని మార్చి డబ్బు చేసుకోగలరు.
4 అవి 10, 50, 100, 500 లేదా 1000 రూపాయం ఖరీదులో దొరకును.
5 ఒక్కసారిగా 10 రూపాయలు పెట్టి కొనలేకపోతే, 1 రూ. 8 ఆణాలు, 4 ఆణాలు ఖరీదులో సేవింగ్స్ స్టాంప్సు కొని, అవి పెరిగినతరువాత నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్సుగా మార్చుకోవచ్చు.
6 నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్సును, సేవింగ్స్ స్టాంప్సును ప్రభుత్వఅనుమతిపొందిన ఏజంటులవద్దగాని పోస్టాఫీసులలోగాని, బ్యాంకులలోగాను, దొరకును.

వాటికోసం త్వరపడుండి.
ఆలస్యం చెయ్యవద్దు!

శ్రీ టంగుటూరి ప్రకాశం

చెన్నపట్టణములో ఒక భవనమును, లీలగికొండలో తాను సంపాదించుకున్న కొండమీద 'గోదావరీహౌస్' అను భవనమును కట్టించుకోవడమే కాకుండా, కొంత భూవసతిని, కొంత నిల్వధనమునుగూడ సమకూర్చుకున్నాడు. నా కిప్పటికీ జ్ఞాపకం - చాలా కాలంక్రిందట మానిడదవోలు యస్టేటుకు కూడా ఈతడే న్యాయవాది యగుటవల్ల, ఈ యస్టేటుకు సంబంధించిన వేటూరు గ్రామవిచారణసందర్భంలో నిడదవోలు వచ్చాడు. ఆతడు ఉదయమునకే మద్రాసు మెయిలునుండి నిడదవోలులో బండికట్టిస్తే తికి యస్టేటు మేనేజరు తన సిబ్బందితోనూ, స్వారీబోయీలతోనూ కనిపెట్టుకొనిఉన్నాడు. బారిస్టరు ప్రకాశం పట్టుక్లాసు కంపార్టుమెంటులోనుండి క్రిందికి దిగాడు. ఇంగ్లీషు ట్వీడుసూటు, సుడిపడు స్టిక్‌కాలరు, నెక్‌టై, కాళ్లకు నిగనిగమని రంగులీనే బూటులు, పసిమివర్ణము గలిగి పుష్టియైన, గంభీరమైన, అందమైన ముఖమండలము, కండ్లకు బంగారుచట్రములో నమర్చబడ్డ ప్రక్క కమానులులేని ముక్కద్దములజోడు, ఆహుంటాలనను, ఆనవకతీరు చూస్తే మగవాడ్రకే మోసాము పుట్టేటట్టుగా కనబడ్డాడు. ఈతడు బారిస్టరీచదవడముకు వెళ్లినప్పుడే కాకుండా నిడదవోలు యస్టేటుపంపకము దావా ప్రీవీకౌన్సిలుకు అప్పీలుకు వెళ్లినప్పుడు అప్పటి యస్టేటుజమీందారు ప్రకాశం పంతులును ఇంగ్లాండుకు పంపించాడు. ఇది రెండవపర్యాయ మన్నమాట ప్రకాశంపంతులు ఇంగ్లాండు వెళ్లడము.

శ్రీ నిడదవోలు వేంకటరావు

ప్రకాశంపంతులు పూజంగా స్వాతంత్ర్యప్రియుడు గనుటవల్ల తాను న్యాయవాదిగా మన్నరోజులలో కూడా ఒక్కొక్కప్పుడు న్యాయమందు తనలోగల స్వాతంత్ర్యమును ముందుముక్క లాలోచించకుండా కనబరచేవారనే యుండేవాడు. ఈసందర్భమైన కథల నిప్పటికీ చెప్పుకుంటూంటాము.

ప్రకాశాకాసమయమందు ఒక న్యాయమూర్తి దెయుటు ఒకవ్యాజ్యంలో ప్రకాశంపంతులు ఆర్గ్యుమెంటు చెబుతూండగా ఆ న్యాయమూర్తికి కునుకుపట్టిందట. అది కనిపెట్టి ప్రకాశంపంతులు తన వాదమును నిలిపివేసి ఆయనకు తిరిగి మెలకువనచ్చేవరకూ తన కుర్చీలో కూర్చునియున్నాడట. ఈవిధంగానే మరియొక వ్యాజ్యసందర్భంలో నీతకు వాదన ప్రారంభించాడట. ఈతని ఆర్గ్యుమెంటుపింటూనే అక్కడి న్యాయమూర్తి నుర్రు ప్రారంభించాడట. ప్రకాశంపంతులది మూసి తనసంచి, కాకితాలకట్టపట్టుకుని టకటకమని క్రిందికి దిగి వెళ్లిపోయినాడట. అపుమయంలో తన వ్యాజ్యవ్యవహారానికి ఆలోచించకుండా ఆత్మగౌరవమునే ఎక్కువగా పాటించియుండవచ్చును. ప్రకాశంపంతులు క్రింద జూనియరు వకీళ్లుగా హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేసిన శ్రీ వేంకటరమణారావునాయుడుగారు మున్నగు ప్రముఖన్యాయవాదులు కొందరు పనిచేస్తూండేవారు. ప్రకాశంపంతులు తన న్యాయవాదవృత్తిని విరమించేటప్పుడు తనయొద్ద నున్న స్థలమును శ్రీ వేంకటరమణారావు నాయుడుగారి కిచ్చాడని వినికిడి. ఆ రోజులలో ప్రకాశంపంతులుకూడా హైకోర్టులో న్యాయమూర్తిగా నియమింపబడుదునే పదంతికూడా బయలుదేరింది.

అసహాయోద్యమము

శ్రీ గాంధీ మహాత్ముని యొక్కయూ, దేశీయమహాజనసభయొక్కయూ ఆ దేశానుసారంగా బహిష్కరణోద్యమము ఆచరణలోనికి వచ్చినప్పుడు దేశస్వాతంత్ర్యప్రియుడగు మన ప్రకాశంపంతులు మంచి యభివృద్ధిలో నున్న తన న్యాయవాదవృత్తికి జలాంజలి నిచ్చాడు. చెన్నపురిలో ప్రచురింపబడుచూండే ఆంగ్లదైనికపత్రిక "హిందూ" ప్రకాశంపంతులనుగూర్చి ధైర్యసాహసోపేతుడను ప్రకాశంపంతులు త్యాగము మెచ్చదగినదనియు, వంగరాష్ట్రమునకు చిత్తరంజనదాసు పెట్టినాయకుడో చెన్నరాష్ట్రమునకు ప్రకాశంపంతు లట్టినాయకుడని అభినందించింది. ప్రకాశంపంతులు న్యాయవాదవృత్తిని వదలివేసేటప్పటికి నెల 1 కి దాదాపుగా 10 వేల రూపాయలవరకూ ఆదాయం వస్తూండేదని వినికిడి. ప్రకాశం పంతులు దేశస్వాతంత్ర్యసమరంలో తన ధనమాన ప్రాణములను సర్వమును సమర్పించి, గాంధీ మహాత్ముడు ప్రవేశపెట్టిన దౌర్జన్య రహిత సహాయనిరాకరణోద్యమములో సంపూర్ణముగా ప్రవేశించాడు. ముందుగా తమ క్షేమలాభములను జూచుకుంటూ, తరువాత దేశసేవకు ప్రాధాన్యమిచ్చే స్వభావము గలవాడుకాడు. తాను నమ్మినదానిని త్రికరణశుద్ధిగా ఆచరించడమే కాకుండా, ముందువెనుక లాలోచించకుండా సర్వార్పణముచేసి పనిచేసే తెగువ గలవాడు. ఈతడు ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ సంఘమున కధ్యక్షుడుగా నుండి రాష్ట్రవ్యవహారములను కడుసమర్థతతో నడుపుతూ, కమిటీలో అప్పుడప్పుడు భిన్నభిన్నపార్టీల వారిలో చెలరేగుతూండే వాదోపవాదప్రభంజనములను మిక్కిలి చాకచక్యముతో పరిష్కరిస్తూ, అన్నిపార్టీలవారి ప్రేమవిశ్వాసములనూ పొందుతూవచ్చాడు. 1926-వ సంవత్సరములో జరిగిన ఎన్నికలలో స్వరాజ్యపక్షాభ్యర్థిగా నిలిచి, ఢిల్లీ సామ్రాజ్యశాసనసభ్యుడుగా బహుసంఖ్యాకములగు వోట్లతో విజయలాభమును పొందగలిగాడు. 1926-వ సం॥రం॥ మొదలు 1930 వరకును సామ్రాజ్యశాసనసభ్యుడుగా నుండి, కాంగ్రెసు ఆదేశానుసారంగా 1930 వ సం॥రం॥లో తన సభ్యత్వమునకు రాజీనామా నిచ్చి కారాగారమునకు వెళ్లడమే కాకుండా, అనేకసారు లీమహోద్యమములో పాల్గొంటూ నిర్బంధావాసములకు గురియగుతూ వచ్చాడు. ఒకప్పుడు ఉన్నతన్యాయస్థానములో గొప్పన్యాయవాదిగా నుండి, సమస్తైశ్వర్యములను అనుభవించుటకు అనేక అవకాశములను కల్పించుకోగల పురుషుడు నాడుకాదుగదా నేడుకూడా జైలులో చిక్కువడిన మృగరాజువలె నైచ్ఛికముగా కఠోరకారాగారవాస మనుభవిస్తున్న మన ఆంధ్రకేసరిత్యాగము నిరుపమానము.

అమెరికా అధ్యక్షులు ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్

డెమోక్రాటిక్ కన్వెన్షన్‌లో ప్రతినిధుల స్వాగతమును స్వీకరిస్తున్నారు.



బాలబాలికల ఆరోగ్యంకొరకు రూట్‌వెల్ట్ ఎంతో సహాయం చేసినాడు. భార్యా భర్త లిరువురూ కలిసి వారమ్‌స్ట్రింగ్స్‌లో పక్షవాతంచే పీడింపబడే పిల్లల చికిత్సాలయమును స్థాపించినారు.



1934 లో వర్జీనియారాష్ట్రంలోని 'విలియం అండ్ మేరీ' కళాశాలవారు రూజ్‌వెల్ట్‌కు "డాక్టర్ ఆఫ్ లాస్" బిరుదమును ఇచ్చిరి.

డా॥ అంబేడ్కరు క్రొత్త గ్రంథము

కాంగ్రెసు అల్పసంఖ్యాకుల కేమి చేసింది

'అస్పృశ్యులకు కాంగ్రెసు చేసినదేమి' అను పేరుగల క్రొత్త గ్రంథమును గౌ॥ డా॥ బి. ఆర్. అంబేడ్కరుగారు రచియించియున్నారు. ఈ గ్రంథము త్వరలో ప్రచురింపబడనున్నది. భారతదేశములో కాంగ్రెసు మెజారిటీ పార్టీయని కాంగ్రెసువారు చెప్పుచున్నమాట నిజము కాదని బుజువు చేయుటయే గ్రంథోద్దేశ్యమైయున్నది. ఈగ్రంథములో 200 పుటలు కలవు. ఈ పుటల ప్రూఫులను ఆయన స్వయముగా చూచుకొనిరి.

కాంగ్రెస్‌వారు చాల రాష్ట్రములలో అధికారమునకు వచ్చుటకు కారణ భూతమైన 1937 సం॥ ఎన్నికల ఫలితములను ఈ గ్రంథములో డా॥ అంబేడ్కరుగారు విమర్శనాబుద్ధితో పరిశీలించుచున్నారు. కాంగ్రెసువారికి చేకూరిన మొత్తం స్థానముల విషయమునను ప్రభుత్వమువారి పరిశీలనలో గల లెక్కల నాధారము చేసికొని ఆయన కాంగ్రెసు నిజముగా దేశములో మెజారిటీపక్షమా అని యడుగుచున్నారు. కాదనియే ఆయన నిర్ణయము,

ఒక అధ్యాయములో డా॥అంబేడ్కరుగారు కాంగ్రెసు ఎంతవరకు అస్పృశ్యుల అభిప్రాయమును ప్రకటించును? అను విషయమును చర్చించుచున్నారు. 1935 సం॥ పు రాజ్యాంగ విధానము ననుసరించి షెడ్యూలు తరగతులని ప్రత్యేకింపబడిన స్థానములలో యొక్క వస్థానములను కాంగ్రెసువారు గెల్వజాలకపోయిరని డా॥ అంబేడ్కరువాదించుచున్నారు. ఈవాదమును బుజువుచేయుటకు ఆయనసంఖ్యలను చూపుచున్నారు. అస్పృశ్యుల అభ్యున్నతికై గాంధిమహాత్ముడు ప్రారంభించిన వివిధ సీక్షణము గ్రంథమునందు తీవ్రముగా విమర్శింపబడుచున్నవి.

డా॥ అంబేడ్కరుగారు రచించిన 'బౌద్ధిస్థాను'యొక్క ద్వితీయ ముద్రణము కొలదిరోజులలో సిద్ధమగును. ఈ గ్రంథములో గాంధి-జిన్నా సంధానములకు సంబంధించిన విషయములుగూడ చేర్చబడినవి. (టైమ్సు ఆఫ్ ఇండియా)

మంచి కాంతి! నాణ్యమైన రకం!! చౌక ధరలు!!!

ఇండియన్ "స్టార్లో" వజ్రములు

(రిజిష్టర్డు)

అన్ని సైజులలో తగింపురేట్లు.	7. 1. ½ & ¾	సైజు	100	స్టోనుకు	రు. 25/-
	2½. 3. 4 & 5	..	100	..	.. 17/-
	6. 7. 8. 9 & 10	..	100	..	.. 15/-
	11 to 20	..	100	..	.. 14/-

ఎస్. జే. సుబ్రహ్మణ్యశెట్టి,

జాయలర్, :: తిరుచునాపల్లి.

సరియగు మార్గమున పండ్లను, నోటిని శుభ్రపరుచు కొనకుండుటకు కారణము లేదు!



మీయొక్క నోటిని పండ్లను తోముటకు ఇది సరియగు మార్గము

కూడదు: పండ్లపై గీరలు పడునట్టిగాని బాగుగా పాక్ చేయని చూర్ణములనుగాని సుచాసనలేని వస్తువులనుగాని ఉపయోగించ కూడదు. ఇందులో ఏ ఒకటియైనను హాని గలిగించును.

ఖర్చు అధికము కాదు

డబ్బు అధికముగా ఖర్చుచేయక గిబ్స్ డెంటిఫ్రిస్ వాడవచ్చును. 500 సారులు నోటిని పండ్లను శుభ్రపరచగల గిబ్స్ డెంటిఫ్రిస్ అందమైన పెట్టెలో యున్నది. ప్రతి దినము గిబ్స్ డెంటిఫ్రిస్ ఉపయోగింపుడు నెలకు మీకు ఒక అణా మాత్రమే ఖర్చు.

మంచిది: క్రిమి నాశనశక్తి గల గిబ్స్ డెంటిఫ్రిస్ మిక్కిలి శ్రేష్ఠము. అది మృదువుగా శుభ్రపరచును. ఆరోగ్యశాస్త్రము ననుసరించి అందమైన పెట్టెలో ప్యాక్ చేయబడి యున్నది. గిబ్స్ డెంటిఫ్రిస్ పండ్లను తెల్లగాను, ఆరోగ్యముగాను వుంచును.



60-10-111 TL D. & W. GIBBS LTD., LONDON, ENGLAND

నేషనల్ కెమికల్సు లిమిటెడ్,

వర్క్సు అండ్ హెడ్డాఫీసు: మచిలీపట్టణం. (సౌత్ ఇండియా).

రిజిష్టర్డు ఆఫీసు: 4, బ్లాకర్సురోడ్, మదరాసు.

ఇందువలన సంతోషపూర్వకముగ తెలియజేయునదేమనగా, మాచే తయారు చేయబడిన, నాణ్యమైన గ్యారంటీ, స్టాండర్డు కెమికల్సు

సోడియం అసెటేట్ (చేతపనులకు) అసెటోన్
టేబిల్ సాల్టు పొటాసియం పర్మాంగనేట్
బేరియం సల్ఫైడ్ మొదలైనవి

ఇవుడు అమ్మకమునకు దొరకును. పూర్తివివరములకు నేడే వ్రాసి కనుగొనుడు.

బొంబాయి ప్రెసిడెన్సీ మరియు మధ్యపరగణాలు సదరన్ డిస్ట్రిక్టులు నైజామ్సు టోబుమినియన్సు మరియు బీరార్

మెసర్సు అమృతలాల్ కృష్ణదాస్ & కో, 68, 3-వ బోయివాడ, భులేశ్వర్, బొంబాయి 2.

జే. ఆర్, కోదండరామన్ బి.ఏ, (అనర్సు) ట్రిచీ.

మెసర్సు రెడ్రె అండ్ కో, 3561, కింగ్సువే, సికింద్రాబాద్ (డక్కన్).

హిందూ'లా' సవరణ

వివాహ విచ్ఛిన్నతహక్కు

శ్రీ కామరాజు కృష్ణమూర్తి

భార్యాభర్తలు కలిసి నివసించడం, భర్త భార్యను పోషించడం వివాహబాంధవ్యవిధి. ఈ విషయంలో హిందూ లాసవరణసంఘమువారు కొన్నిసిఫార్సులు చేశారు. తన వద్దనివసించి ఉన్నన్నాళ్లు భర్త భార్యను పోషించాలి. కొన్నిసందర్భాలలో భర్తను వదిలి భార్యా ప్రత్యేకంగా నివసించినా భర్త ఆమెను పోషించవలసిందే. పోషించవలసిన హక్కుపోదు.

ప్రత్యేకంగానివసించడానికి నిరూపించిన సందర్భాలు. భర్త అసహ్యకరమయిన రోగిష్టివాడు అయినప్పుడున్నూ, (ఆరోగము భార్యద్వారా సంక్రమించనిదయితే) భర్త ఉంపుడుకత్తెను తెచ్చి ఇంట్లోపెట్టుకొన్నప్పుడున్నూ, భర్త భార్యను మహాక్రూరముగా చూచి హింసపెట్టి భర్తతో నివసించడం హానికరంఅయి దుర్లభము అని తోచినప్పుడున్నూ, ఇష్టములేనిదే భర్త భార్యను వదలివేసినప్పుడున్నూ, భర్త ఇతరమతములో చేరినప్పుడున్నూ, ఇంకా ఇతరతగూ కారణములు నిరూపించినప్పుడున్నూ భర్తతో నివసించకుండానే భర్తపోషిత అవుతుంది.

ఈ సవరణలు అందరికీ అనువర్తిస్తవి. సవరణలు అమలులోకి రాకపూర్వము జరిగిన వివాహాలకున్నూ అనువర్తిస్తవి. వివాహం విచ్ఛిన్నంచేసుకోకుండానే భార్యా ప్రత్యేకముగా నివసించే హక్కులు ఇవ్వడము అయినది.

ఈ సవరణరోడ్ అమలులోకి వచ్చిన తరువాత వివాహములు రద్దుచేయించుకొనే హక్కు కొత్తగా ఇవ్వడము అయినది. జిల్లాకోర్టులలోనూ, హైకోర్టులలోనూ చర్యలు జరపవచ్చును. వివాహము రద్దుచేయించుకోడానికి భార్యకానీ, భర్తకానీ చర్య కోర్టులో నడిపించకోవచ్చును. వివాహము రద్దుఅయితే విడాకులూ, వివాహబాంధవ్యమూ రద్దుఅయినట్లే. ఆతరువాత తిరిగి వివాహముచేసుకోవచ్చును.

ఉన్నట్లు తెలిసినా ఆ వివాహము రద్దుచేయించుకోవచ్చును. అయితే వారిసంతతి మాత్రము సక్రమ వివాహసంతతిగానే పరిగణించడమవును. ఈ సందర్భములు రుజువు అయినట్లయితే వివాహము జరగనట్లే ఎంచుకోవలసిఉంటుంది. దీన్నే ఇంగ్లీషులో "నల్లిటి" అంటారు. దీన్ని వివాహవినాశము అని పైపవచ్చును.

వివాహబాంధవ్యము విడగొట్టుకోడానికి కొన్నిసందర్భములలో అంగీకరించినారు. దీనిని ఇంగ్లీషులో "డైవార్స్" అంటారు. సంస్కృతములో "వివాహవిమోచనము" అన్నారు. ఇందుకు ఈ సందర్భములు సవరణరోడ్‌వారు చెప్పినారు.

(1) వివాహము విమోచనము చేయమని కోరడానికి పూర్వము ఏడుసంవత్సరాలకింద టినుంచి నయముకాని పిచ్చిఉన్నా,

(2) ఘోరమయిన కుష్టురోగముఉన్నా- ఈ సందర్భములో వ్యాధి పిటీషనరు దగ్గిరనుంచి సంక్రమించనిదయి ఉండవలెను.

(3) పిటీషనరును ఏడుసంవత్సరాలనుంచీ వదలివేసిఉన్నా,

(4) ఏడుసంవత్సరాలనుంచీ అంటువ్యాధితోనానీ, సుఖవ్యాధితోగానీ బాధపడుచూఉండి ఆవ్యాధి పిటీషనరువల్ల సంక్రమించనిదయినా,

(5) భార్యాభర్తలలో ఏ ఒకరునతము మార్చుకొన్నా,

(6) భర్తకు ఉంపుడుకత్తెఉన్నా, భార్య మరొకరికి ఉంపుడుకత్తె అయిఉన్నా వివాహవిమోచనము చేసుకోవచ్చును.

వివాహము లు వివాహముచేసుకొనేహక్కు వివాహములు విమోచనముచేసుకొనే హక్కు హిందూ'లా'సు వినూత్నములు. ఈకొత్తహక్కులు సమంజసములేనా అవసర

[8 వ పేజీ చూడుడు]



యెలాసిగరెట్లు మంచి పొగాకుతో, చాలనేపు కులాసాగా కాల్చుటకనుకూలముగా నుండునట్లు తయారుచేయబడినవి.

...గొంతు పట్టుకొనదు.

మీకు అందుబాటులో లభించు సిగరెట్లు మీరు నమ్మవచ్చును.

GT. 160. GOLDEN TOBACCO CO., Bombay.

మీ అదృష్టం ?

మీకు ఘటిల్లే శుభాశుభములను అని రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే మీ అడ్రసు, ఒక పువ్వుపేరూ వ్రాసిపంపండి. మీకు రానున్న సంవత్సరములో గలిగే లాభ నష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది, రూపాయలు ఎట్లా దొరుకుతవి, నౌకరీలో అభివృద్ధి, సతీసుతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, కోర్టు వ్యవహారములు, మీ జీవితములో ఉన్నతపదవి, మొదలగు విషయములను వ్రాసిపంపగలము: మాకు ఉత్తరము వ్రాయువారికి పూర్తివివరములు వ్రాసి, V. P. P. ద్వారా పంపుడు; V. P. P. చార్జి రూ. 1-4-0. పోస్టేజి ప్రత్యేకము. వివరములకు:— 4 (2-91)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P .M.) Jullunder City.

స్టర్లింగ్ జనరల్ యిన్సురెన్సు కంపెనీ లి॥

హెడ్డాఫీసు: న్యూ ఢిల్లీ.

అనుమతి పొందిన మూలధనము	...	...	రు. 50,00,000
జారీచేయబడిన మూలధనము	...	...	రు. 25,00,000
చెల్లించిన మూలధనము	...	...	రు. 12,50,000
మొత్తము ఆస్తులు	...	...	రు. 20,00,000

జీవితము, అగ్ని, ప్రమాదములు వగైరా భీమావ్యాపారము నిర్వహింపబడును.

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలలో ధారాళమైన వడ్డీ పద్ధతులమీద ఏజంట్లుగా పనిచేయుటకు, గౌరవము, నిధ్య, పలుకుబడి గలవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

బ్రాంచి మేనేజరు,
10, లింగిచెట్టి వీధి, మ. టి. మదరాసు.

ప్రకటన

చీపురుపల్లి తాలూకాలో యున్న ప్రస్తుతము కోర్టు ఆఫ్ వార్డ్సు మేనేజ్‌మెంటులో యున్న శిరిపురం జమీందారికి చెందిన కింతలి యెస్టేటు గ్రామములు: (1) కింతలి (2) తోలాపి (3) జాట్లపల్లి (4) తాడివలస (5) అలమాజీ నేట (6) దళ్లవలస గ్రామములు మొత్తము పైని గాని, వేరు వేరుగా గాని అమ్మబడును. కొనదలిచిన వారు పార్వతీపురం యెస్టేటు కలక్టరువారికి వ్రాసి తతిమా షరతులు తెలిసికొనవలెను.

W. H. JACKS,
Estate Collector, Parvatipur.

టెండరు నోటీసు

గుంటూరు టౌన్ కోకమిటీ,
గుంటూరు.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1945-వ సంవత్సరములో ఈ ఆఫీసుకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి జేయుటకు సీల్డు టెండర్లు కావలెను. టెండర్లు యీ ఆఫీసులో 26-12-44 తేదీ ఉదయం 11 గంటలవరకు తీసికొనబడును. టెండర్లు పంపువారు గవర్నమెంటు ట్రెజరీలలో చెనిలో పైన "డిపాజిట్ ఆఫ్ లోకల్ ఫండ్సు - అదర్ ఫండ్సు - అదర్ మిస లోనియస్ ఫండ్సు - మార్కెటు కమిటీ ఫండ్సు" అను క్రెడిట్ హెడ్ క్రింద రు 30/-లు (ముప్పది రూపాయలు) డిపాజిటు చేసి, సదరు చలానా గూడ టెండరుతోపాటు పంపుకొనవలెను

ఈ స్టేషనరీ సామానులకు సంబంధించిన వివరముల కొరకు ఆఫీసుపని జేయు రోజులలో యిచ్చుటకు వచ్చుచో వుచితముగా పొందవచ్చును. లేక పోస్టు ద్వారా వాటిని తెప్పించుకొనుచో 0-8-0లు చెల్లించవలెను

గుంటూరు, 29-11-44. } కె. వెంకయ్య, వైస్ చైర్మన్.

అత్యవసరము

మద్రాసు హైకోర్టు

సి. ఎస్. నెం. 243 ఆఫ్ 1944

వాది:—వి. సభాపతినాయకర్.

ప్రతివాది:—ఎం. ఏ. యెతిరాజులు నాయుడు.

మద్రాసు, చూళై, నెం. 6 చొక్కవేలు స్ట్రబ్రహ్మణ్య కోయిల్ వీధియందు అల్యూమినియం తడతర లోహము సామానులను తయారుచేయు గజలక్ష్మి మెటల్ వర్క్సు అను ఫ్యాక్టరీ, సదరు ప్లాంటు, మెషినరీ, పనిముట్లు వగైరాలతో సహా, యిపుడు పనిచేయుచున్న కంపెనీగా అమ్మబడును. ఫ్యాక్టరీయొక్క తనిఖీయన్నూ, ఫ్యాక్టరీలోనున్న సామానుల యిన్‌వెంటరీయన్నూ, ముందుగా నాకు వ్రాసి సా॥ 5 గం॥లకు చూచుకొనవచ్చును. ఈ రోజు మొదలు రెండు వారములలోగా రు 40,000 లకు తక్కువకాని ఆధరులు సీలుచేసిన కవర్లలో కోరబడుచున్నవి. టెండరుతోపాటు రు 250/-లు ధరావతు మొత్తము చెల్లించవలెను. టెండరు అంగీకరింపబడని వారి ధరావతు మొత్తము వాపసు చేయబడును. ఆఫర్లు కోర్టువారి యెదుట నుంచబడి, వాటిని అంగీకరించు విషయమై కోర్టువారి ఆర్డర్లు తీసికొనబడును.

వి. ఎస్. జగన్నాథరావు,
కమీషనరు.

మద్రాసు బార్ ఆసోసియేషన్, బార్ ఛేంబర్సు హైకోర్టు, మదరాసు.

కూరగాయ విత్తనములు

డిసెంబరు జనవరి మాసములలో వేయడానికి ఇంగ్లీషు-ఇండియన్ కూరగాయల విత్తనములు 20 ప్యాకెట్లు రు. 4/- గ్యారంటీ. నాగన్న బ్రదర్స్, ఆలమూరు, బెంగళూరు.

బహుళాంధ్రదేశచరిత్ర

(A History of the Early Dynasties of Andhradesa 200—625 A. D.)

వెల రు 15 లు. 720 పుటలు.

శ్రీ భావరాజు వేంకటకృష్ణరావు, ఎం.ఏ., బి.యల్. గారు రచించినది.

ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారు ఎం.ఏ., డిగ్రీ నిచ్చినది—కొలదిప్రతులు మాత్రమే గలవు కావలసినవారు:—

వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్సు,
ఎస్ప్లనేడ్, మదరాసు, జి. టి.

ఉచితము

1945 జయతి క్యాలెండరు. మా మెడ్రాస్ న్యూగోల్డు ఆభరణములను వ్యాప్తిపరచుటకుగాను, 1945 సంవత్సర జయతి క్యాలెండరు ఉచితముగా నిచ్చుటకు నిశ్చయించినాము. నేటే ఆభరణముల కొనిల్సురు జయతి క్యాలెండర్లను గ్రాయుడి.

Crystal Commercial Co.,
K. C. Amritsar.

ప్రకటన

విశాఖపట్టణములో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతిపత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీఅల్లంరాజు సత్యనారాయణ మూర్తిగారిని శ్రీ యస్. సూర్యనారాయణగారి స్థానే మా న్యూస్ ఏజంటుగా ది. 1-12-1944 తేదీ నుండి నియమించినాము

మేనేజరు.

గంటల పంచాంగం

శార్వరి సం॥ మార్గశిర బ॥ చవితి 1944 సం॥ డిసెంబరు 3 ఆదివారం

ఆ॥ నవమి తె॥ 49 పుష్య రా॥ 11-16 వర్జ్యం ప॥ 11 0 మొ॥ 12-34 కు

బ॥ పంచమి డిసెంబరు 4 సోమవారం

సో॥ పం॥ తె॥ 5 26 పుష్య రా॥ 12-19 వర్జ్యం ఉ॥ 7-38 మొ॥ 9-18 వ.

ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొనరించిన, నరవర యప్రియము తన మనంబున కగు, దానొరులకు నవి సేయకునికి, పరాయణము పరమధర్మపథముల కెల్లన్.

(మహాభారతము)

1944-వ సం॥ డిసెంబరు నెల 3-వ తేది ఆదివారము

విముక్త దేశ ప్రభుత్వములు

జర్మనీపైని యుద్ధము ఆశించినంత త్వరలో ముగియదని చర్చిల్‌గారు పార్లమెంటు సభ్యులను హెచ్చరించినప్పటికీ కూడ జర్మనీ పతనము త్వరలోనే తప్పక సరిఅని యుద్ధగతి నిరూపించుచున్నది. అందువల్లనే సైనిక సమస్యలకన్న ఎక్కువ తీవ్రముగా తాకకపోయినప్పటికీ వాటితో సరిసమానముగా యూరపు నందు రాజకీయ సమస్యలు తలఎత్త సాగినవి. ఈ వారాంతములో, బెల్జియము ఇటలీ లయందు, ప్రభుత్వ నిర్మాణ అధికారములను వశపరచుకొనుటకు జరిగిన సంఘటనలు దీనికి తార్కాణము ఇంతకు పూర్వము, పోలెండు సరిహద్దు విషయమున ఏర్పడిన సమస్య పర్షియాలో నూనె గనుల కొలు పెరిట ఆదేశ ప్రభుత్వాధికారులలో వచ్చిన మార్పుకూడ, పైన చెప్పిన రాజకీయ సమస్యలను అనుసరించి వచ్చినవే. ఈ సంఘటనలు వివిధ దేశములందలి అంతరంగిక సంఘటనలనిగాక, వాటన్నిటికీ పైనుక ఒక అదృశ్య శక్తి ఒక సిద్ధాంతము ఉన్నదని గ్రహింపఘట అవసరము. యుద్ధసమయావసరములు, ప్రతి కూలాదర్శములు, విరుద్ధ అపేక్షలున్న, దేశములకు ఏవిధముగా, సంయోగము కలిగించగలవో, అదే విధముగ శాంతి సమయములోకూడ ఆ దేశములు తమ ఆదర్శ అవసరాలను కూలతను బట్టి ఇతర దేశములతో ఒడంబడికలు మొదలైనవి చేసికొనుట పరిపాటి.

ఆ మధ్య చర్చిలుగారు తమ ఉపన్యాసములో శత్రుఓటమి దరిదాపునకు వచ్చిన కొద్దీ, యుద్ధము యొక్క ఆదర్శస్వభావము కొంత సన్నగిల్లునని చెప్పుట లో గల అంతరార్థము పై భావమును స్ఫురింపచేసియుండెన అది సహజము. అలాగే మొన్న పార్లమెంటులో మాట్లాడుచుండగా కార్మిక సభ్యులైన బెల్లింగర్ గారి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ, ప్రస్తుతము ఒక్క యుద్ధ విషయమున తప్ప శాంతికి సంబంధించిన రాజకీయ సమస్యల యొక్క చర్చలపైన దృష్టిని, నిగుడ్చుకూడదని అనుటవల్ల, ప్రస్తుతము పైనికావసరములే ప్రధాన స్థానము నాక్రమించుచున్నవని అనుకొనవలానికి అవకాశమున్నది. కాని బెల్జియములో సంభవించిన సంఘటనల సందర్భమున బ్రిటిషు ప్రభుత్వవైఖరిని విమర్శించుచూ, నచ్చిన వ్యాఖ్యలు మరొక అభిప్రాయానికి దారితీయుచున్నవి. కమ్యూనిస్టులకు, పలూబర్టు పిర్‌లాట్ ప్రభుత్వమునకు వచ్చిన సంఘర్షణలలో, పిర్‌లాట్‌ను బలపరచి, కమ్యూనిస్టులను అణచివేయుటకు బ్రిటిషు ప్రభుత్వము తనకి అయుధ పరికరాలను ఇచ్చినదనీ, పార్లమెంటు కార్మిక సభ్యులైన షిన్‌వెల్‌గారు, ప్రఖ్యాత వ్యాఖ్యాత బ్రేలిన్‌ఫర్డ్ గారు తీవ్రముగా నిరసించారు. డెయిలీహెరాల్డు పత్రిక విదేశవార్తా సంపాదకుడు కూడ ఇదే ధోరణిలో తన దేశ ప్రభుత్వవైఖరిని ఖండించెను. పిర్‌లాట్ ప్రభుత్వమును నిలబెట్టుటకు బ్రిటిషు ప్రభుత్వము చేసిన సహాయము, ఈ విమర్శకులు చేసిన ఉద్దేశ్యముతో చేయబడినదా అన్నదే ఆలోచనీయాంశము. లండను పైమ్సు చెప్పినట్లు విముక్త దేశములలో అధికారము ఆదేశముల ప్రభుత్వములకు వప్పచెప్పవలసియున్నది. అది తాత్కాలిక ప్రభుత్వముగానే ఉండగలదు. దాని అధికారము శక్తివంతమై, ప్రజాసముదాయ అభీష్టమును వ్యక్తీకరింప గలిగి, మిత్రరాజ్యములకు సహాయము చేయవలసినదిగా ఉండవలెనన్న పైమ్సు పత్రిక అభిప్రాయముతో కూడ అందరు ఏకీభవించెదరు. అంతేకాక యుద్ధసమయములో ప్రజాభిప్రాయమును సంప్రతించుట సాధ్యముకాదు. ఈ పరిస్థితులకు లోబడి అయినా ప్రస్తుత బెల్జియము ప్రభుత్వము సంస్తవనీయమైనదా? పిర్‌లాట్ ప్రభుత్వము ఇన్నాళ్లుగా లండనులో కాండిశీక ప్రభుత్వముగా ఉన్నది. బెల్జియము నాజీ ఆక్రమణ క్రిందయున్న కాలములో, శత్రునిరోధక ఉద్యమాన్ని నడిపినవారు సహజముగ తాత్కాలిక ప్రభుత్వాధికారములో తమకు తగిన స్థానము ఉండవలెననిపట్టుబట్టడమునహజం. శత్రులను తొలగించిన బాధ్యత నిర్వహణనుబట్టీ, ప్రజానముదాయంలో వారికిగల పలుకుబడినిబట్టీ, యుద్ధనిర్వహణకు అడ్డురానలతవరకు, ప్రభుత్వములో వారికి స్థానం ఇవ్వటం అవసరము. ఏవత్రమునకైనా, దానికి ప్రజలలో ఉన్న పలుకుబడి ప్రతిష్ఠ ప్రధానముగాని, ఇతర దేశముల ప్రభుత్వము చెప్పచేతలలో అది ఎంతవరకున్నదీ అన్నది ప్రమాణముగా తీసికొనకూడదు. ఒకదేశ ఆ విధమైన నింద బెల్జియము నిరోధక ఉద్యమ నాయకులమీద వేయుటకు అవకాశమున్నప్పటికీ యుద్ధనిర్వహణ విషయమున వారు పెనుకాడుదురను నింద వారిపైన వేయుటకు వీలు లేదు కదా? ఫ్రాన్సులో డిగాలీప్రభుత్వమునకు ప్రపథమమున సర్వాధికారము ఇచ్చుటకు సంకోచించి, తరువాత అతని పలుకుబడిని గుర్తించి యావదధికారము అతనికి ఇవ్వలేదా? ఇపుడతను ఇతర దేశములతో ఒడంబడికలు చేసికొనుటకు కూడ వ్యవహారము జరుపుచున్నాడు. కాబట్టి మిత్రరాజ్యములు ఆయా విముక్త దేశములలో బలపరచు ప్రభుత్వములను-తాత్కాలిక ప్రభుత్వములనైనా సరే - బలపరచుటకు పూర్వము వాటికి ఆదేశ ప్రజాసముదాయ బలము ఎంతవరకున్నది అనిగమనించుట అవసరము. ప్రజాభిప్రాయమును యుద్ధసమయములో తెలిసికొనుటకుగాని, అందు కవసరమైన సవ్యమైన సాధన సంపత్తిగాని ఉండక పోవచ్చును. కాని యుద్ధానికి పూర్వ మెపుడో ఉండి, కొన్ని ఏళ్లుగా తమ ప్రజలతో ప్రత్యక్ష సంబంధములు లేని ప్రభుత్వములు, న్యాయమైన పైనప్పటికీ, సవ్యమైన ప్రాతినిధ్య ప్రభుత్వములు కాజాలవు.

మిత్రసేనలు మెర్జిగెవద్ద సారెనది చేరెను

బ్రాండెన్బర్గు మీదకు అమెరికను సేనదండయాత్ర

ప్యారిస్, డిసెంబరు 1: అమెరికను మూడో సైన్యం సీగ్ఫ్రీడులో చేరిన మెర్జిగ్ అనే పట్టణమును చేరుటవల్ల సార్ నదిని సమీపించినది. అమెరికను సేన తాలూకు టాంకులు నదీతీరమును చేరుచుండగా జర్మనులు ఆ నదిమీది వంతెనను మందుసుందుప్రేల్చి ధ్వంసంచేశారు.

జర్మను ఫిరంగులు స్ట్రాస్బర్గుమీద తీవ్రంగా కాల్పుచున్నవి. సార్ నదీ ప్రాంతమును ఆక్రమించుకొనడానికి స్ట్రాస్బర్గులోని 7 వ సైన్యం జర్మను సరిహద్దుల వైపుకు క్రమశః ముందుకు పోవుచున్నది. జర్మను సైనికశ్రేణి కొన్నిచోట్ల భేదింపబడిన దని జర్మను వార్తా సంఘం ప్రకటించింది.

అమెరికను ప్రథమ సైన్యం నేడుదయం, బ్రాండెన్బర్గు మీదకు దండయాత్ర సాగిస్తోంది. ఇది డ్యూరెనుకు 7 మైళ్లు వడమరగా ఉంది. జర్మనుఫిరంగులు కాల్పులు చాలా తీవ్రంగా ఉండడంవల్ల అమెరికను సేన కొంచం వెనుకకు పోవలసి వచ్చెను. కాని అమెరికనుసేన 400 గజాలు ముందుకు రాగల్గెను.

జర్మను వార్త

జర్మను వార్తా సంఘం నేడు యిలా ప్రకటించింది:—

ఆకెనకు ఉత్తరంగా జర్మనుసైన్యం నందల కొలదిగజాలదూరం వెనుకకు త్రోసివేయబడినది.

అమెరికను 9 వ సైన్యం (1) విండెర్మ్, (2) వీట్జు అనే పట్టణాలను శత్రునిశ్శేషం చేసినవి. రోరునది తూర్పుగా జర్మనులు కొత్త స్థావరములు నేర్పాటు చేసికొని సన్నాహాలు చేస్తున్నారు. వీట్జుకు దక్షిణంగా ఇండేనదిని అమెరికను 9 వ సైన్యం దాటింది.

ఇండేనదిని దాటుటకై అమెరికనుసేన గురువారంనాడు చాలా తీవ్రంగా పోరాడింది. ఈ పోరాటంలో చాలా మంది మరణించారు. ఇండేనదిరోరునదికి ఉపనదిగా ఉన్నది. తాత్కాలికంగా జర్మనులదే విజయమన్నట్లుగా ఉంది కొలదిగా అమెరికను పటాలములు నదిని దాటి అవలియొడ్డున రక్షణస్థానము నేర్పాటు చేసికొన్నవి. కాని, కొలదిగంటల వ్యవధిలోనే జర్మనులు తిరిగి టాంకులతో ఎదురుదాడి సాగించారు. అమెరికనులను తిరిగి నది అవలియొడ్డుకు తరిమివేశారు అమెరికనులు తిరిగి కొత్తపటాలముతో దుడెత్తివచ్చేలోపుగా, ఆనదిమీది వంతెనలను జర్మనులు ధ్వంసంచేసి ద్రవ్దలుకొట్టి వేశారు.

బరిస్సాలో ఎ. ఆర్. పి. ఏర్పాటుల సడలింపు

కటక్, నవంబరు 30: బర్మాలో మిత్రరాజ్యాలస్థితిగతులు మెరుగుగాఉన్నాయి. భారతదేశానికి దండయాత్ర భయం తగ్గిపోయింది. కనుక ఎ. ఆర్. పి. శాఖలో పనిచేస్తున్నవారి సంఖ్యను బాగా తగ్గించి వేయవచ్చుననీ, దీపాలపై నిర్బంధాలను చాలామటుకు తగ్గించవచ్చుననీ బరిస్సా ప్రభుత్వం తలుస్తున్నట్లు తెలుస్తోంది.

రామస్వామి మొదలియారు స్థానే క్రొత్త సభ్యుడు

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, నవంబరు 29: ఇండియా ప్రభుత్వ సప్లయి శాఖా సభ్యులుగానున్న సర్ రామస్వామి మొదలియారుగారు జనవరి మాసం మధ్యలో ఇండియానుంచి బయలుదేరి లండనుకు పోతున్నారు. బ్రిటిషు రాజ్యాల పరస్పర వ్యవహార సంబంధముల గూర్చిన మహాసభ లండనులో సమావేశమగును. ఆ సభకు వారు భారతదేశ ప్రతినిధిగా పోవుచున్నారు. వారి స్థానే ఇక్కడ ఢిల్లీలో స్వదేశరక్షణ శాఖా సభ్యులను సర్ ఫిరోజ్‌ఖానూను నూనుగారు సప్లయిశాఖా మెంబరుగా పనిచేస్తారు.

మాండలే రైలుమార్గం మీద పిన్యో మిత్రవశం

మిట్కినా, నవంబరు 30: బ్రిటిషు 36 డివిజనుసేన కుడివారాలు ఏకదీక్షగా పోరాడుటవల్లను, భామోకు దక్షిణంగా 4 మైళ్ల దూరంవరకు జైనాసేనలు ఉత్తర దిశనుండి దిగువకు వచ్చుయుండుటవల్లను, మాండలే నగరానికి పోయేత్రోవలో ఉన్న పిన్యో అనే పట్టణాన్ని బ్రిటిషుసేన ఆక్రమించినదని నేటరాత్రి అధికారిత్వాన్ని ప్రకటింపబడెను. ఆని జనరలు సుల్తానుగారి ప్రధాన కార్యాలయమువద్దనున్న ఆస్నోసియేటెడు ప్రతినిధులకు రాజామణిగారు తెలియజేయుచున్నారు.

భామో నగరం దాటి దిగువగా దక్షిణంగా 40 మైళ్లవరకు జైనాసేనలు వచ్చాయి. భామో నగరము పూర్తిగా నలువైపుల ఆవరింప బడియున్నది. కనుక, భామోనగరం యుద్ధతంత్రం విషయంలో అంత ప్రధానమైనది కాదు. రెండువైపుల నుండి మిత్రసేనలు బర్మాలో ముందుజ చేస్తున్నాయి. ఈ పురోగమనం మరొక స్థాయిలోకి వచ్చింది. ఇంత వేగంగా యీ దండయాత్రలో మిత్రసేనలు ఇది వరలో పురోగమించి యుండలేదు.

బ్రిటిషు 36 డివిజన్ సేన ఆక్రమించిన పిన్యో పట్టణం న్యాబ్ జంక్షనుకు 7 మైళ్లు ఉత్తరంగా ఉంది. అక్కడ మిట్కినా-మాండలే రైలు మార్గమున్నూ, రైలు మార్గ శాఖయున్నూ కలుస్తాయి. పిన్యో పట్టణంలో నిన్న బ్రిటిషు సేనలు ప్రవేశించినప్పుడు అక్కడ జపాను సైనికులు ఎవ్వరున్నూ లేరు. జపానుసేన పట్టణాన్ని ఖాళీచేసి పారిపోయింది. కాని, 100 మంది జపాను సైనికుల శవములు మాత్రము పడిఉన్నాయి. చాలా మోటారు లారీల నిండా మందుగుండు సామగ్రి అక్కడ జపానువారు విడిచిపెట్టి పోయినారు.

వైనావారి 38 డివిజనుసేన భామో-మోమూకు రోడ్డుమీద 280 గజాల రంగంలో కొంతదూరం ముందుకు బజారువైపుకు రాగల్గెను. భామోకు ఉత్తరంగా అయిరావతీనదీతీరము వెంబడికూడా కొలది విజయములు సాధింపబడెను.

పెరలు హార్బరు విచారణ

వాషింగ్టను, డిసంబరు 1: జపానువారు పెరలు హార్బరును ఆక్రమించిన సందర్భంలో అమెరికా సైనికాధికారులు అప్రమత్తులై యుండిరా అను విషయమై, అమెరికా ప్రభుత్వమువారు జరిపిన విచారణ ముగిసినది. ఈ సందర్భంలో ఏ అధికారిమీదగాని నేరారోపణ మోపక పోవడం కోర్టు మార్షల్ విచారణ సలుపుటకు ఎట్టి ఆధారము దొరకలేదని అమెరికా యుద్ధశాఖాధికారులు, నౌకాశాఖాధికారులు నేడొక ప్రకటన గావించిరి.

గాంధిజీ హెచ్చరిక

1 వ పేజీ తరువాయి

ప్రజలకు హెచ్చరిక

ఒకటి రెండు బహిరంగ ప్రకటనలు గావింపవలెనని నేను ఆశించుచుంటిని. సాంఘిక సమస్య విషయమునను, ప్రజాహితమునకు సంబంధించిన మరికొన్ని సమస్యల విషయమునను నేను వెలిబుచ్చిన అభిప్రాయములకు గైకొన్న చర్యలకు కొంత మంది అపార్థములు కల్పించిరి. అధికార ప్రమాణంతో నేను చెప్పియుండని మాటలను ప్రజల విశ్వసింపరాదని యిదివరకెన్నిసార్లో గావించిన హెచ్చరికను మరల యిప్పుడు గావించుచున్నాను. ప్రత్యక్షంగాగాని పరోక్షంగాగాని నేనెన్నడు చెప్పజాలని విపరీత వాక్యముల నసేకము నేను చెప్పినట్లుగ పత్రికలలో చూచితిని.

ప్రధాన తమమగు కొన్ని సమస్యల విషయమై నా అభిప్రాయములకోరుచు విలేఖరులు ఉత్తరములు వ్రాసిరి. ప్రస్తుతం వాటికి సమాధానము లిచ్చుజాలక పోయినందుకు వారు నన్ను క్షమించెదరుగాక! ఒకమాసమైన తరువాత నా అభిప్రాయము కనుగొనవలసిన ఆవశ్యకత కలదని అప్పుడు గూడ వారు తలచినయెడల తిరిగి వారు ఉత్తరములు వ్రాయదనను. అంతా సవ్యంగా జరిగేయెడల నేను వానికి సంతోషపూర్వకంగా ప్రత్యుత్తరము లొసంగెదను. కోటానుకోట్ల ప్రజలతో వ్యాపార, రాజకీయ మార్కెటు వ్యాపారము, అక్రమ ధనార్జన అను విషయములు యిప్పటివలె ముందు గూడ నా మనస్సును వ్యాకులము కలుగజేయు చుండును. ప్రస్తుత దుస్థితిని తగ్గించుటకు తమ చేత పైన దండయు చేయవలెనని నా అసంఖ్యాక సహచర బృందమును ప్రార్థించుట తప్ప నేను చేయగలిగిన దేమియు లేదు. అన్నము లేక మలమల మాడుచున్న కోటానుకోట్ల ప్రజల విషయమై శ్రద్ధ వహించుట తమ ప్రథమ కర్తవ్యమని ఈ సమయంతో ప్రమేయము గలవారందరు తలచునెడల ప్రస్తుత దుస్థితిని తగ్గింపవీలగునని నిశ్చయముగా చెప్పగలను.

(అ. ప్రె.)

పౌదానిన్యాయంవల్ల అపత్తు

భారతసమస్యగూర్చి

కార్మిక సభ్యుని హెచ్చరిక

లండన్, డిసెంబరు 1: భారతస్వరాజ్య విషయంలో ప్రభుత్వం ఉదారబుద్ధితో ప్రవర్తించవలసిందని కార్మికపక్ష సభ్యుడు మెకెక్‌లాండ్స్ రాజప్రసంగంపై జరిగిన చర్చలో పార్లమెంటు వెబ్బాడు. రాజకీయంగా అశాంతి ఉన్నప్పటికీ ఈ భూఖండం యుద్ధకృషికి అగత్యమైన సాయం విస్తారం చేసింది.

మధ్యప్రాచ్యంలోను దూరప్రాచ్యంలోను భారతదేశ ప్రశస్తయోధ నివహాల సాయమే లేకపోతే ఏమయేదో చెప్పజేను.

చిరకాలంనుంచీ స్వరాజ్యం ఇస్తాం అని అంటున్న మాటను నెరవేర్చే తరుణం రానేరాలేదు. చెనుచూపు కీలుతేలు. ముందుకే పోవాలి. కార్యక్లేశం నాకు తెలుసు. అయితే ఏమీ చేయక ఊరకున్నందున మరీ ఆపత్తుల బారాతానుని తెలుసు. జర్మనీ ఓటమిని, జపాను అవన్నీ పరాజయాన్నీ ఊహిస్తున్నాము. ఉదారబుద్ధితో ప్రవర్తించవలసిందని పార్లమెంటు ఈ తుది సమావేశంలో ప్రభుత్వాన్ని వేడుతున్నాను.

అమెరికా రష్యా మిత్రరాజ్యాలకు బ్రిటిషు దీవులేదీటు కావని హూర్ బెలిపాగారు అన్నారు. స్వయం పాలకమైన డొమినియన్లు, కాలనీలు చేరితేనే బ్రిటిషు దీవులు వాటికిక్షీణత్వం. కోటానుకోట్ల ప్రజలతో భారతభూఖండం చేరినప్పుడే బ్రిటిష్ విస్తీర్ణం లోనూ, జనాభాలోనూ మిత్రరాజ్యాలను మించుతుంది బలప సామ్రాజ్యాన్ని పూర్వం చూచిన పద్ధతి లేబర్‌పార్టీకి సమ్మతంగా లేదని లారెన్సుగారన్నారు. కాలనీలకు అంతకన్న మంచి ఆదరణ లభించాలని లేబర్‌పార్టీ సంకల్పించింది. దూరప్రాచ్యంలోనేగాని ఆఫ్రికాలోగాని ఇతరత్రాగాని ఉన్న కొలోనియల్ సామ్రాజ్యం బ్రిటన్‌తో ఉత్సాహంగా కలిసి గట్టిగా ఉండేట్లు చేస్తామని సభానాయకుడు హామీ ఇవ్వవలసిందని లారెన్సు గారడిగారు.

బర్మా చర్చ

శుక్రవారం చర్చలో బర్మానుగురించి తర్కిస్తారు. సామాన్యంగానే అరరోజు ఉంటుంది. ప్రతిపాదించిన సవరణను చర్చించరు.

సుమారు 30 సవరణలున్నవి. వీటిలో చాలా ప్రస్తావించనే ప్రస్తావించరు. కనుక బర్మా చర్చ సవరణలోని అంశాలకే కట్టుబడక విపులంగా జరుగుతుంది.

ఈజిప్టు ఎన్నికలలో వాఫ్ పార్టీ పాల్గొనదు

నాయకుడు నహాస్‌పాషా నిర్ణయం

కైరో, డిసెంబరు 1: ఈజిప్టులో జరుగనున్న ఎన్నికలలో పాల్గొనందని వాఫ్ పార్టీవారు నిశ్చయించారు. కైరో రాజకీయ వర్గాలలో ఈ నిశ్చయం ఆశ్చర్యం కలిగించలేదు. ప్రభుత్వంలోఉన్న మిశ్రమ మంత్రివర్గంవారు పార్టీలు ఆధారంగా ఎన్నికలు జరుపుతారని వాఫ్ పార్టీ అనుకుంటూ వచ్చింది. ఆ విధంగా జరిగితే దేశంలోకల్లా బలవత్తరమైన పార్టీ నెగ్గుతుందికదా అని వారు ఆశించారు. కాని, అట్లా జరుగదని ప్రభుత్వం ప్రకటించడంతో వారిఆశ ఆడియాస అయింది

నిన్నరాత్రి జరిగిన వాఫ్ పార్టీ సమావేశంలో నాయకుడు నహాస్‌పాషా వాఫ్ పార్టీకి చెందినవారెవరైనా ఎన్నికలకు నుంచుంటే వారిని పార్టీనుండి గెంటివేయడం జరుగుతుందని స్పష్టంగా ప్రకటించాడు. ఎన్నికలను జరిపేందుకు ఒక స్వతంత్ర మంత్రివర్గాన్ని నియమించవలసిందని నహాస్‌పాషా ఘహూక్ నవాబుకు మహజర్ పంపాడు.

అటు ప్రభుత్వవర్గంలో, అభ్యర్థుల ఎన్నికనిమిత్తమై ఆఖరికి ఒక రాజీకుదిరింది. సుక్రం దీన్ ఘాషా ఇంట్లో మూడు గంటలసేపు చర్చజరిగాక ఈ రాజీ కుదిరింది.

స్వరాజ్యపార్టీ అవసరం

బెజవాడ, డిసెంబరు 2: ఉత్తరాదిని సంచారంచేసి ఆంధ్ర స్వరాజ్యపార్టీ అధ్యక్షుడు డి. వి. సుబ్బారావుగారు తిరిగి వచ్చారు. సర్ తేజ బహదూర్ సప్రూ, డా॥ మూంజే పండితులు మాలవ్యా దున్నపు నాయకులతో ఈయన ప్రత్యేక రాజకీయ స్థితిని గురించి చర్చించినట్లు తెలుస్తోంది. భారతదేశ మత ప్రశ్నను న్యాయశాస్త్ర కోణంలో విచారించే యత్నం మంచిదని వీరు ప్రకటిస్తున్నారు. అయితే సర్ సప్రూగారు జిన్నా సాహెబ్‌గారిని గాంధీగారి జిన్నా గారినిగాని కలవకపోవటం నిరాశకరం. దేశానికి సూజుగా ఉండేకీలిని క్రొత్త రాజ్యాంగం రచించటానికి క్రొత్తగా ఉత్సాహవంతంగా పనిచేసే అఖిలభారతీయ స్వరాజ్యపార్టీ పెట్టటం ఇప్పుడు అవసరమని సుబ్బారావుగారు భావిస్తున్నారు.

చైనా యుద్ధంలో జపాన్ కొత్తఎత్తు

చుంకింగుకు 200 మైళ్ల చేరువలో పోరు

చుంకింగు, డిసెంబరు 1: దాడిచేయబోతున్న జపానువారి బలగాలు చాలా ఉత్తర క్వాంగ్సీ రాష్ట్రపు హుదాటి క్వైచౌలోకి పొడుచుకుపోయే సన్నాహంలో క్రొత్త స్థావరాలను బలపరచుకుంటున్నారు. అగ్రదళాలు అప్పుడే క్వైచౌలో పోరాడుతున్నవని జపానువారంటున్నారు. కాని అసలు సేన ఇంకా చైనావారితో తలపడవలసివుంది. చైనావారు క్వాంగ్సీ క్వైచౌ సరిహద్దున లియూచాయ్ కియాన్ అనే పట్టణాన్ని తగు ఏర్పాటు చేసి ఉంచుకున్నారు. ఆ పట్టణం కదలిపోయారు. క్వాంగ్సీ రాష్ట్రంలో జపానుసేన ఇండో చైనా సరిహద్దున ఉన్నవారి నగర రక్షక దళాన్ని కలుసుకున్నారో లేదో తెలియదు. క్వైచౌ రాష్ట్ర ముఖ్యనగరమైన క్వైయంగకు ఉత్తరాన ఇంకా పెద్ద మట్టడి జరుగవచ్చు. ఈ రాజధాని నగరం జపానువారు ఆక్రమిస్తే చుంకింగుకు 200 మైళ్ళ లోపు దాపునకు వస్తారు. అంతే కాక క్వైచౌకు తూర్పున ఉన్న అమెరికను విమాన స్థానాన్ని అటంక పరచనూ గలరు. బర్మారోడ్డున ఉన్న చైనా చివరిస్థానమైన కుమ్మింగుకు చుంకింగుకు మధ్య రాకపోక లంతగా ఇబ్బంది పడవు.

క్వైచౌ యుద్ధం జరిగే ప్రాంతం చుంకింగు వాకిలి అనవచ్చు. చుంకింగులో జనం ప్రశాంతంగా ఉన్నారు. వెంటనే చుంకింగుకు ముప్పులేదని గాభరా పడక్కర్లేదని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నవి.

పరిశ్రమాభివృద్ధి

1 వ పేజీ తరువాయి

శాస్త్రజ్ఞులు చాలా ప్రధానమైన కార్యభారమును వహింపవలసి యున్నారనే విషయమును బ్రిటిషు ప్రభుత్వమువారు గ్రహించియున్నారని నా నమ్మకం. ఏదో ఒక నిర్ణీతకాలప్రమాణంలోనే, బహుశః యుద్ధం ముగియకపూర్వమే భారతదేశానికి బ్రిటిషువారు అధినివేశ ప్రతిపత్తిని ఇస్తారని నేను ఇక్కడ విన్నవిషయాలనుబట్టి చూచిన విషయాలను బట్టి చెప్పగల్గుచున్నాను.

భారతదేశముయొక్క భావిపరిశ్రమాభివృద్ధి శాస్త్రపరిశోధనలమీదనే ఆధారపడివుంది. యుద్ధానంతరం అమెరికా యున్నూ, ఇంగ్లాండున్నూ తమ యంత్రాగారములలోని ఉత్పత్తి చాలా హెచ్చు చేస్తాయి. వారు చూచిన శాస్త్రపరిశోధనలు కూడా అందుకు సాధనభూత మవుతాయి. కనుక, యుద్ధానంతరం అమెరికా సరకులు, బ్రిటిషు సరకులు అపారంగా ఇండియాకు రవాణా అయినప్పుడు, ఇప్పుడు ఇండియాలో వృద్ధిపొందియున్న యంత్రాగార పరిశ్రమలుకూడా ఆ విదేశ దిగుమతుల ప్రవాహంలో మునిగి మాయమైపోతాయి. కనుక, ఇప్పుడు ఇండియాలో సజీవంగా ఉన్న ఫ్యాక్టరీలు కూడా అప్పుడు ఆ పోటీకి నిలువలేవు. ఆ పోటీకి నిలువవలెనంటే, భారతదేశం కూడా తన పరిశ్రమలను సత్వరంగా వృద్ధిచేసుకోవాలి. ఇతరదేశాలు తమ యంత్రాగార పరిశ్రమలను బ్రహ్మాండమైన భారీ ప్రమాణంలో వృద్ధిచేస్తున్నాయి.

తాతా కంపెనీవారు ఉక్కు సామానులను ఇండియాలో తయారు చేస్తూనే ఉన్నారు. అయినప్పటికీ ఆస్ట్రేలియాలో తయారైన ఉక్కు సామగ్రులు ఇండియాలో తయారైన ఉక్కు సామగ్రులకంటె చౌకగాఉంటున్నాయి. ఇండియాలోని ఇనుము ఉక్కు ఫ్యాక్టరీలలో పనిచేసే పనివాండ్రకున్నూ

యూరపులో ప్రాబల్యంకొరకు ప్రయత్నాలు

(అంతర్జాతీయ రాజకీయ విలేఖరి)

అబిసీనియా పరిపాలకుడైన హెయిలీ సెలాస్సీకిన్నీ బ్రిటిషువారికిన్నీ కచీలుగా వున్నట్టు తెలుస్తున్నది.

అబిసీనియా

1942 లో, అనగా, పూర్తిగా అక్షరాజ్య సైన్యములు అబిసీనియానుండి తోలగింపబడినప్పుడు ఆదేశములో ఒగ్డామెన్, హరార్ అనే పరగణాలను బ్రిటిషువారు తమ సైనిక ఆక్రమణలో వుంచుకుని శత్రుసైన్య విముక్తం అయినతర్వాత తిరిగి ఆ పరగణాలను హెయిలీ సెలాస్సీకి యిచ్చివేస్తామని ఒప్పన్నం చేసుకున్నారు. అంతే కాకుండా యుద్ధ కారణంగా హెచ్చుగా దబ్బతిన్న ఆ దేశమును ఆర్థికంగా పునరుద్ధరణ చెయ్యడానికి యించుమించు 35 లక్షల రూపాయలు హెయిలీ సెలాస్సీకి ఋణదానం చేశారు. ఆ బదులు కు హామీ అని పేరు పెట్టి దేశంలోని పరిపాలనా విధానముపైన విశేషంగా పలుకుబడినికూడా సంపాదించారు. అప్పుడు చేసుకున్న సంధిగడువు యింకా పొడిగించేటందుకు ఒత్తిడిచేస్తూ, తమ స్వాధీనంలో వున్న పరగణాలను ఏదో మిషలు పెట్టి తమ ఆక్రమణలోనే వుంచుకుంటేటందుకు ఇష్టపడు ప్రయత్నిస్తున్నారట. ఇట్టి ప్రయత్నం కేవలం అబిసీనియా క్షేమం కోసం, అభివృద్ధికోసం అని బ్రిటిషు సామ్రాజ్యవాదులు చెప్పడంలో వింత ఏమీ లేదు. ఇట్టి సమాధానాలు తమ సామ్రాజ్యములోవున్న బాలా దేశాలను గురించి చాలా కాలంనుంచి చెప్పుచూనే వున్నారు. నమీన వాణిజ్యకతలో కొంచెం వెనకబడి, బలహీనము గానున్న దేశములకు సహాయం చేసే ఆయా దేశములను తమ పలుకుబడి లోనికి వచ్చేటట్లు చేసుకొనే రాజనీతి బ్రిటనుకు పరిపాటి అయిపోయింది. ఈ వైఖరిలో యుద్ధానంతరంకూడా ఏమీ తేడా వుండదని చెప్పేలు నెప్పేమాటలను బట్టేకాకుండా యింకా యుద్ధం జరుగుచుండగానే చేసే యీచేతల వల్ల స్పష్టం.

పోలెంత్ సమస్య

పోలెండు సరిహద్దుల నిర్ణయ విషయములో, అట్లాంటిక్ ప్రణాళికకు వ్యతిరేకంగా, రష్యా పట్టిన పట్టుకు రూజువెల్టు కూడా లొంగిపోయి నాడా అనేసందేహం కలిగే వార్త ఒకటి పుట్టింది. యుద్ధోత్సాహము పోలెండు విషయములో తాము చేసిన వాగ్దానాలన్నీ, బుట్టదాఖలాచేసి రష్యాను ఖుషీకరించ లేక, పోలిష్ వారిని మంచి మాటలతో బుజ్జగించడానికి ఇంగ్లీషు రాజ్యాంగవేత్తలు ప్రయత్నిస్తున్నారు. ఒక్కొక్కరే, తమ అభిప్రాయాలను పోలిష్ మంత్రివర్గంలో ప్రధానియైన మికొలాజిక్ ఇచ్చిన రాజీనామా సందర్భంలో మాట్లాడుతూ తెలియజేస్తున్నారు. పోలెండుయొక్క భావి సరిహద్దుల విషయంలో బ్రిటనుతో కలసి అమెరికా పూచీ యిచ్చుటకు అంగీకరించ లేదనిన్నీ, ఆ కారణంచేత పోలిష్ మంత్రివర్గంలో అభిప్రాయభేదం ఏర్పడిందనీ ఒకవదంతి. ఇదే నిజమైతే, రష్యాపైఖరికి అమెరికా పూర్తిగా సమ్మతించుతూ వున్నట్టు కనుపించదు. బ్రిటనుయొక్క సమ్మతి తోనో, యథేచ్ఛగా రష్యా నిర్ణయించే పోలిష్ సరిహద్దులను, అవి అట్లాంటిక్ ప్రణాళికకు వ్యతిరేకంగా నిర్ణయింపబడు చున్నప్పుడు, తాను కూడా రక్షిస్తానని ఏ మంటో, అమెరికా పట్టుకొనగలదు? వాగ్దానాలు దిగమ్రింగే అలవాటున్న దేశాలు మాత్రమే చురుకుగా అట్టిపూచీలు పడగలవు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు ఏకకంఠమైనట్టైమ్స్ పత్రిక, పోలిష్ సమస్యనుగూర్చి చర్చిస్తూ యిలా వ్రాసింది: "మనస్థ యూరపులో సోవియట్ పరాక్రమయొక్క కోరికలకూ, రాజ్యాంగ వైఖరులకూ, వ్యతిరేకంగా బ్రిటను కలుగజేసి కోడానికి సాహసించదనే విషయం, నెప్పనక్కర లేనంత స్పష్టము." ఇట్టి పరిస్థితులలో వాగ్దానాలకు విలువ ఏ మంటుంది?

రష్యా ప్రాబల్యం

బాల్కనులలోనూ, బాల్టిక్ రాజ్యాలలోనూ మాత్రమే కాకుండా పశ్చిమ యూరప్ దేశాలలో కూడా రష్యను రాజ్యాంగ సిద్ధాంతాలు కొంతవరకైనా పాటుకున్నట్టుగా జెర్జియంలో యీమధ్య జరిగిన, జరగబోయిన, విప్లవాన్ని బట్టి ఊహించవచ్చును. తన దేశం ప్రస్తుతం మిత్రసేనల ఆక్రమణలో వుండటంచేత మిత్రసేనా నాయకుల సహాయం ప్రాపుగా చూసుకొని జెర్జియం ప్రధాని కమ్యూనిస్టులను అణగద్రొక్కినాడు. ఫ్రాన్సులో కూడా, కొంతగా కమ్యూనిస్టు పార్టీ బలపడినట్టు సూచన లున్నాయి. ఆ పార్టీవారు తమ బలం వృద్ధిపొందడానికి రష్యాయొక్క సాయం పూర్తి సహాయం ఆపేక్షించడం సహజం. ఆ కోరికకు నెరవేర్పుడానికి రష్యాకు ఏమీ అభ్యంతర ముంటుందని తోచదు. స్పెయిను లో ఫ్రాంకోకి వ్యతిరేకంగా తిలయత్తలోనూ, ఏమైనా తేడా తెచ్చుటకు చూచవలసియున్నది. అంతర్జాతీయ సారవిమానయానసమావేశంలో శ్రేయాణ ప్రబలి బ్రిటనూ, ఫ్రాన్సు, పరబంధం కదలుకున్నాయని తెలిసింది. పరస్పర సహకార దృష్టి అంతర్జాతీయ వాణిజ్య సమావేశంలో కూడా కొరవడింది. పైకంగా విశేషబలం కలిగియున్న అమెరికా గట్టిపట్టు పడితేనే కాని తక్కిన దేశములు భావిప్రపంచ నిర్మాణంలో పాలుకలుగజేసుకొనవు. ఇది సిద్ధించుటకు స్టెట్టినస్ దృఢశ్చిత్తయుడై వుంటాడని ప్రపంచశాంతికోరే ప్రతివాడూ కోరుకుంటాడు.

ఘోష్ దంపతులు: తమనృత్యంద్వారా భారతగ్రామీణ జీవిత సౌందర్యమును అమెరికన్ ప్రజలకు ప్రదర్శించుతూవున్నారు.

అమెరికాలో భారత చిత్రకారుడు

అమెరికాదేశీయులకు భారతగ్రామీణ సౌందర్యమును ప్రదర్శించటం, అమెరికా వాణిజ్య చిత్రరచనావద్దతుల తెలుసుకొని భారతవాణిజ్యమునకు సహాయం చేయటం—

ఈరెండు ఆదర్శాలలోనూ పని చేస్తూవున్నాడు అమర్ ఘోష్. వయస్సు 36 సంవత్సరాలు. గత 20 సంవత్సరాలుగా అమెరికాలో దనలక్ష్యసిద్ధికి కృషిపెట్టుతూ వున్నాడు.

వ్యాపార చిత్రపటముల రచయితగా అమర్ అమెరికాలో పేరుప్రతిష్ఠలు సంపాదించుకున్నాడు. ముఖ్యంగా కేటలాగుల్లో ఫాషన్ చిత్రాలకు గాను ఫోటోగ్రాఫిక్ నెగిటివులను రచన అవసరాలకు తగినట్టుగా మార్చుకోవడంలో సిద్ధహస్తుడు. వ్యంగ్యచిత్ర రచనలోకూడా కొంత అనుభవం ఉంది. ప్రాచీన చిత్రపటముల, వస్త్రస్థితిలో నున్నవాటిని - తిరిగి స్వస్వరూపమును పొందునట్లు చేయడంలో సమర్థుడు. రంగుల ఫోటోగ్రాఫులను తీయడంలో సినిమాఫోటోగ్రాఫులకై వెలుతురును సరిచేయడం. స్వంతంగా చిత్రాలను 'ఎయిర్ బ్రషింగ్' విధానంలో సృష్టించడం ఇత్యాది పనుల్లో అందెవేసిన చెయ్యి.

భారతదేశంనుంచి అమెరికాకు దిగుమతి అయ్యే చేనేతవస్త్రముల డిజైన్లను తయారుచేస్తూ భారతీయ పరిశ్రమలకు సాయపడడం ప్రారంభించాడు. 'భారతీయరాను కాపాడుకో అమెరికా అభిరుచులకు తగ్గట్టుగా డిజైన్లు వ్రాయడం ఆయన సంకల్పం. ఇకను వ్రాసిన భారత దృశ్యము లెన్నో అమెరికన్ భవనములను నలంకరించి యున్నవి. శివపాండవము, రాధాకృష్ణ, తాజ్‌మహాల్ దరిన గ్రామం, బౌద్ధదేవాలయం ముందుగబోవు ఏనుగ - ఈ నాలుగు చిత్రాలు రంగులలో దుంచి అర్ట్‌కాగితంమీద అమెరికన్ స్వాగతపత్రాలు అచ్చయినవి. సంచార కళా ప్రదర్శనములలో ఆయన చిత్రపటములు ఎన్నియో ప్రదర్శింపబడుతూ వున్నాయి.

భారతదేశమును గురించి, పల్లె ఏడాలద్వారా, నృత్యంద్వారా అమెరికన్ ప్రజలకు బోధిస్తూ వుండేవారు కొన్ని సంవత్సరాలక్రితం.

1908 లో కలకత్తాలో జననం. కాప్రసమ్మతమైన భారతీయ సంగీతగాయకులలో పేరొందిన నరేంద్రఘోష్ ఈయన తండ్రి. బొమ్మలు గీయటంకూడా ఈయనకు సరదా. ఘోషుకు 10 ఏళ్ల వచ్చేసరికి చిత్రకళలో అభిరుచి కలిగి బొమ్మలు గీయడం ప్రారంభించి 14-వ ఏట కలకత్తా కళాపాఠశాలలో చేరి అయిదేళ్లు చిత్రరచనను అభ్యసించినాడు. విద్యార్థిదశలోనే ఆతని రచనలను విజ్ఞులు మెచ్చుకొన్నారు.

తన చిత్రకళను అభివృద్ధి చేసుకుందామని యూరప్ వెళ్లాడు. పారిస్, లండన్ మ్యూజియాల్లో కొంతకాలం ఉన్నాడు. వ్యాపార చిత్రపటరచనలో ప్రత్యేకకృషి చేయాలని అందరికి బుద్ధి పుట్టింది. అందుకే అమెరికా చేరాడు.

న్యూయార్క్ నగరంలో ఒక సంవత్సరం ఉంటకక, ఇంజనీరింగ్ కాలేజ్లోనూ, రెండేళ్లు కళావిద్యాలయం సమీపరోడ్లో ఒంటి ఇరుకుపడ్డ కూడా విద్యాభ్యాసం చేస్తూ వుండేవాడు.

ఒక్క పోటోగ్రాఫు తెగిడకను తన అవసరములకు కడుపులంగా పూర్తిగానికి 10 గంటలు పనిచేస్తాడు.

వస్త్రుల చిత్రపటముల గీయడంలోను కూడా ఈయన ప్రత్యేకతను సంపాదించినాడు. గత 15 సంవత్సరాల్లోనూ 350 చిత్రపటములను తయారుచేసినాడు. రూపాచిత్ర అభ్యసనం చదువుల రెండిటి చదువుచేసి అభ్యసనకు ఉన్నతిని కారులలో దుంచినాడు.

అతను ఒక అమెరికను స్త్రీనే వివాహమాడినాడు. ఆమెకు తరలేదు నృత్యమును నేర్పినాడు. బ్రాడ్వే మ్యూజియంలో భారతనృత్య ప్రదర్శనములను దీపపుయుగాలు చదివి నర్తకులాడారు. ఈయన కొడుకు పదూల్ల ఎదిగాడు. పెద్దవాడు కారావచుకు 12 సంవత్సరాలు. రెండవవాడు రోనిన్. ఎనిమిదేళ్లు.

(యుసోవి)

చిత్రకారుడు: అమర్ ఘోష్

స్థానిక సంస్థలు: ప్రభుత్వ జోక్యం

కలకత్తా సభలగూర్చి

మదరాసు మేయరు ప్రకటన

చెన్నపురి, డిసెం 1: కలకత్తాలో జరిగిన మేయర్ల సభనుంచి తిరిగివచ్చిన మదరాసు మేయరు శ్రీ రాధాకృష్ణపిళ్లగారి క్రింది ప్రకటన చేశారు: మేయర్ల కీర్తి ప్రతిష్ఠల చాటటానికి కాదీ మేయర్లు సభ చేసింది. స్థానికసంస్థల కృషిపాలాల్లో ప్రభుత్వ జోక్యానికి అగ్రహాన్ని ప్రకటించటానికి అమ్మకాలపన్ను, ఏనోదాలపన్ను, మున్నగునవన్నులలో అధిక భాగాన్ని స్థానిక సంస్థలకు ఇవ్వాలనీ మా సభవారు తీర్మానించారు.

నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్లు

చెన్నపురి, డిసెంబరు 2: జాతీయ సేవింగ్ సర్టిఫికెట్ల దశోత్సవాన్ని మద్రాసు గవర్నరుగారు నిన్న సాయంత్రం ప్రారంభించారు. హాలులో ప్రారంభించారు. సర్ జేమ్స్ నట్టర్ గారు అధ్యక్షత వహించారు. గవర్నరుగారు పొగడుచేసుకోవటం మంచిదన్నారు. మద్రాసు రాష్ట్రం గత సాలుకన్నా 14 కోట్లు నెయ్యరలసివుంటే యీ 23 కోట్లు నేరించిన కూర్చింది, అందులో 21½ కోట్లే చిన్న ముట్టాలు. యీ 5/- సర్టిఫికెట్లుగూడా కొనుక్కోవటానికి వీలుండే ఏర్పాట్లు చేస్తున్నాం 18 మాసాలయ్యాక డబ్బు మళ్లీ తీసుకోవచ్చు. ఈసాలు రూ. 20 కోట్లు పోషం చెయ్యాలి. ఇంతవరకు రూ 10 కోట్లే పోగయినవి. యుద్ధానంతరం ధరలు పడిపోయినప్పుడు ఇది చాలా పుపయోగపడుతుందని చెప్పాడు.

మరికొంతమంది మాట్లాడాక కమిషనర్ కెనాయ్ వందనాలతో సభ ముగిసింది.

మిత్రమండలి వర్గం: గాంధీజీకి శ్రీ కాళేశ్వరరావు జాబు

బెజవాడ, డిసెంబరు 1: కాంగ్రెసు పదోనికి చెందిన హరిజన నాయకులు మునుస్వామిపిళ్లై, శివమణ్ముగంపిళ్లై గారలు రాష్ట్రాల్లో మిత్రమండలి వర్గం స్థాపించాలని చేసిన ప్రతిపాదన సత్యమా, అసత్యమో తెలుపవలసిందని గాంధీజీకి శ్రీ కాళేశ్వరరావుగారొక జాబువ్రాశారు.

సంతానపత్రకం

భారతదేశం ఎంతపెద్దదో భారతం కూడా అంత పెద్ద దని ఒక మిత్రుడు మొన్న అన్నాడు. ఆమాట నిజమే. ఆమాటకువస్తే, భారతదేశం అనేక విషయాలలో భారీప్రమాణంగా ప్రవర్తించింది. ఇంకా భారీప్రమాణంగానే ప్రవర్తిస్తుంది. నాలుగు వేదాలు ఏకధాటీని కంఠస్థం చేసి ఒప్పగించడం అంటే సామాన్యమైన పనికాదు. ప్రపంచంలో ఏదేశంలోను ఎవ్వడు న్నూ చెయ్యలేని అసాధ్యమైన పని అది. ఘనజటతోసహా అన్నిఋక్కులను స్వరం తప్పకుండా ఏకధాటిగా ఎక్కడికిగి తే అక్కడికి ఒప్పజెప్పగల అద్భుత మేధానిధులు భారతదేశంలో తప్ప ఇంకో దేశంలో లేరు. అష్టావధానం చేయగల మేధానిధులు భారతదేశంలో తప్ప, అందులో ముఖ్యంగా ఆంధ్రదేశంలో తప్ప, ప్రపంచంలో ఏయితర ప్రాంతాలలోనూ లేరు.

ఈవిధంగా చూస్తేభారతదేశం ఎంత బ్రహ్మాండమైనదో భారతజాతికూడా అంత అద్భుతమైనది. భోగంలోను, త్యాగంలోను, యోగంలోనుకూడా భారతదేశానికి పాటి భారతదేశమే అనిపించుకున్నది. పాశ్చాత్యులు యంత్రసామర్థ్యంవల్ల సాధించిన అద్భుతవిశేషాలన్నీ మనవాళ్లు యోగసామర్థ్యంవల్లను, మంత్రతంత్ర ప్రయోగాలవల్లను అనేకవేల ఏండ్లు క్రిందనే కనిపెట్టారు. నవ్యదృష్టిసాధకంచేసి ప్రపంచంలో ఎక్కడి ఏదిజరుగుతున్నదో తెలివిజనుయంత్రంలో కంటె ఎక్కువగా చూడగలిగినారు. ఇన్నిమాట లెందుకు? చచ్చినవానిని బ్రతికించారు మనవాళ్లు. సంజీవిపుల్లకోసం వెతకే లేకుగాని, జెముదుకాకి గూళ్లోఅదిఉంటుందని మాటల్లో ఒకగొల్లనుసలమ్మ అనేది. జెముదుకాకిగూడు వెతికితెచ్చి నీటిప్రవాహంలో వేస్తే, సంజీవిపుల్లమాత్రం ప్రవాహానికి ఎదురుగా పోతూ ఉంటుందని చెప్పింది. కాని, దానిని వెతకి సంపాదించడమే సాధ్యంకాలేదు.

భారతదేశంలో ఒకప్పుడు మనము 30 కోట్లు భారతీయులమే ఉన్నాము. "త్రింశత్కోటి కంఠనినాదంతో" వందేమాతరం అన్నాము. తర్వాత 35 కోట్లు అయినాము. 40 కోట్లుకూడా అయినాము. రాబోయే జనాభాలక్కలలో ఇంకా ఎంత ఎక్కువగా లెక్క తేలుతామో? పల్లని బ్రిటిష్ ప్రభుత్వమువారి పలువనవల్లనే మన మింత వృద్ధిలోకి వచ్చామనికూడా ఇటీవల బ్రిటిష్ ప్రముఖులు కొందరు అన్నారు. మనం ఇంత వృద్ధిలోకి రావడం వాళ్లు పలువనవల్లనా? మన ప్రయోజకత్వంవల్లనా? బ్రిటిషుప్రముఖులు ఆ మాటలు అనడంలో అర్థం ఏమిటి? మన వృద్ధికి వాళ్లుచేసిన ప్రోత్సాహమేమిటి? సంతోషకరమైన అవకాశంలో చేశాలలో సంతానం కన్నినవాళ్లకు చదువుమానాలు యిస్తామని ఆ దేశాల ప్రభుత్వాధికారులు ప్రకటించారు. బ్రిటిషుప్రభుత్వం మనకోసమైనా సంతానపరులకు యిచ్చి సన్మానించినదా? ఆరోగ్యవారాలూ, శిశువారాలూ జరిపించామని అంటారు. లిటిలిగ్రోప్రభువు పనిగట్టుకొని వృద్ధిలోకి వస్తే పరిణామం వృద్ధి అయిందా? శిశువారాలూ అంటే, పైసమ్మదుగా జనసంతానం బాగావృద్ధి అవుతున్నదని బ్రిటిషుప్రముఖులు విదేశాలలో చాటించడంవల్ల మనకు దృష్టిదోషంకూడా తగులుతోంది. చీటికీ, మాటికీ, మీకు సంతానం సమృద్ధిగా కలుగుతోంది అనడం మర్యాదేనా?

చూడండి, దానిఫలితం ఎట్లాపరిణమించిందో? మొన్న ఇండియా గవర్నమెంటువారు మనదేశంలోని జనసంఖ్యాభివృద్ధి లెక్కలు పరిశీలిస్తే అన్నిరాష్ట్రాలలోనూ సంతానోత్పత్తి చాలాతగ్గిపోయింది. 1941 సంలోగల జననముల రేటు వేయింటికి 34 వంతున ఉంది. 1943 సంలోగల వేయింటికి 32 వంతుకు తగ్గింది. మొత్తంమీద అన్నిరాష్ట్రాలలోను జనరేటు తగ్గింది. బెంగాలు రాష్ట్రంలో మరీతగ్గింది. ప్రజోత్పత్తిఇట్లా ఎందుకు తగ్గిందో, రాబోవు జనాభాలెక్కలనాటికి మన సంతానవృద్ధి ఎట్లా ఉంటుందో ఆలోచించడానికి ఒక కమిటీనికూడా ఏర్పాటు చేశారు. ఉన్న ఆధారప్రమాణాలను బట్టి మనదేశాని కొక సంతానోత్పత్తి పథకం తయారు చేస్తున్నారని మొన్న నెవరో అన్నారు.

భావసంచారి

డా॥ పట్టాభిగారి జయంతి

ఏలూరు, నవంబరు 25: డా॥ పట్టాభిగారి 65వ జన్మదినోత్సవం స్థానిక పట్టణ అసెంబ్లీ అభ్యర్థాన యువ జన సంఘ భవనాన జరిగింది. ఆత్మకూరి గోపి, చాచాకొల్లు గారు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు బుద్ధిరాజు రాజభూషణరావు, గారపాటి నారాయణ, సోమంచి లింగయ్యగార్లు ఉపన్యసించారు.

పత్తేబాద: స్థానిక యువజన కాంగ్రెస్ అధ్యర్యాన పత్తేబాదలో పట్టాభిగారి జయంతిదిన జరిపారు. శ్రీ పృథివి కోటయ్యగారు అధ్యక్షత వహించారు.

ద్రాక్షారామం: పై సందర్భంలో స్థానిక కాంగ్రెస్ ప్రముఖులచే మండలాధీశ్వర చౌకునందుసభ జరిగింది. శ్రీ లేపాక్షి సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

తిరుపతి: శ్రీ వెంకటేశ్వర సంస్కృత కళాశాల విద్యార్థిసంఘంవారు శ్రీ కే. రామచంద్రమూర్తిగారి అధ్యక్షతను పట్టాభిగారి జన్మదినోత్సవం సభజరిపారు.

నుజివీడుపట్టణ విద్యార్థి కాంగ్రెసు కార్యాలయములో గత నెల 24 న శ్రీ కె. నారాయణదాసుగారి అధ్యక్షతను పట్టాభిగారి జన్మదినోత్సవం సభ జరిగింది.

కొవ్వలి: స్థానిక యువజన కాంగ్రెసు యాజమాన్యాన గత 24 న పట్టాభిగారి జన్మదినోత్సవ సభ జరిగింది. శ్రీ వట్లపట్ల శేషగిరిరావుగారు అధ్యక్షత వహించారు.

నూజివీడు: స్థానిక విద్యార్థి, యువజన, కిసాన్ కాంగ్రెసుల యాజమాన్యాన విశ్రోత్సవ పురమందిరమున శ్రీ దేవిక సూర్యప్రకాశగారుగారి అధ్యర్యాన పట్టాభిగారి జన్మదినోత్సవ సభ జరిగింది.

బొగ్గు కిరసనాయిలు సప్లయిలు

న్యూఢిల్లీ, డిసెంబరు 1: బొగ్గు కిరసనాయిలు సప్లయిలు క్రమపరిచడంగ పున్నందున బొగ్గు పరిశ్రమ విషయమై విధింపబడిన నిర్బంధాలు సడలింపబడిన పనియు, చేటి నుండి కిరసనాయిలు లేమను కోటా అధికం చేయబడినదనియు ఇండియా ప్రభుత్వం వారొక ప్రకటన గావించుచున్నారు.

మదరాసు రేడియో

డిసెంబరు 4 సోమవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.30: మ॥ 1-0 సంగీతంపాటి అప్పాజీరావు (వీణ) మ॥ 2-10, సా॥ 5-30 ప్రైవేటు పరస్పతి మ॥ 2-30: సా॥ 7-15 కే. బలరామయ్య (మురళి) సా॥ 6-0 ఆంధ్రదేశమ్మోకనం. రా॥8-0 తిరుచినాపల్లిలో పరె.

మదరాసు 2. (60 98 మీటర్లు) ఉ॥ 7-40: మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 అదే వినాళరారణము - తెర్లోస్లావియా దోపిడి - టి. ధర్మరేజచే తెలుగుప్రసంగం. 7-15గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5.0 టి. కళ్యాణసుందరం రోపరులు (నాగస్వరం) సా॥ 6-0 యం. ఆర్. వాసవాంబాళ్. 8-0 యం, కే. త్యాగరాజభాగవతారు.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 2:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినవస్త్ర డిడో ఆఫీసు బెల 63-0-0 63-8-0 వేరు సెనగ మూసె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి బెక్కు రకం స్టారులేదు ఎక్సుపెల్లర్ సేల్స్ టాక్సుకో సహా 163-0-0 పెంగాయ మూసె 38 పౌను గల డబ్బా 1 కి 20-8-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాలేకి 95-0-0. 105-0-0: అమడము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగంది 11 వ రకం 170-0 0

పత్తి: కాన్పూరు 51-0-9 52-0-9 బంగారు. బెండి: పదరను 1 కి (చిల్లరధర) 45-12-0 పెట్లాలంగారు తులం 65-4-0. కిడుబెండి తులమ 100 కి (తెడి) 122-8-0 తులం బెండి 1 కి 1-4-0.

పేల్సుటాక్సు, ప్రత్యేకం

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, డిసెంబరు 1:

న్యూయార్కు దూది: డిసెంబరు 21.67 / 21.67 జనవరి 21.65 / 21.65 మార్చి 21.75 / 21.76 మే 21.74 / 21.74 జూలై 21.53 / 21.54 అక్టోబరు 20.81 / 20.83 డిసెంబరు 20.75 / 20.75 జనవరి 20.70 / 20.70 మార్చి 20.65 / 20.70.

మిడ్లింగ్ హాజరు	22.14
డిసెంబరు (గరిష్టధర)	21.76
(కనిష్టధర)	21.66

డిసెంబరు వాయిదా ధరలు

రేటిప్రారంభం వెల	21.81
చివర ..	21.75
నేటి ముగింపు వెల	21.75
చివర ..	21.76

WANTED

APPLICATIONS ARE INVITED from holders of Drug Control License to distribute RAYMANN PRODUCTS throughout Madras. Apply: General Manager, Raymann Laboratories, Post Box 12210, Calcutta.

లక్షకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి పీస్లు వేసి పంపిన దేవిమహిమచే ఫలితములు వ్రాసి మీసీస్లు కవరుసహా పంపుటకు రు 2/- సంవత్సరఫలితం నెలలవారీ రు 8/-.

పంతి సేనాని సోమేశం శర్మ, కాకినాడ.

దోమతెరలు

బాగా పట్టినవి. చాలకాలము మన్నును, శ్రేష్ఠమైన తెల్లని పలుగుద్దరో చేయబడినవి. నాణ్యమూలు పూర్తిగా నూలు బదినవి.

పొడవు.	వెడల్పు.	ఎత్తు.	ధరలు.	మేలురకం.
6 అ॥	3½ అ॥	3½ అ॥	రు 4-2	రు 4-14
6 అ॥	4 అ॥	4 అ॥	రు 4-14	రు 5-12
6½ అ॥	4½ అ॥	4½ అ॥	రు 5-10	రు 6-14
7 అ॥	5 అ॥	5 అ॥	రు 6-12	రు 7-14
7½ అ॥	6 అ॥	6 అ॥	రు 7-8	రు 8-14

పోస్టేజి రు 1/- ఏ నమూనా తెరలకైనా ఒకేసారి అర్డరుయిస్తే పోస్టేజి వుచితము.

EASTERN WATCH CO., Post Box No. 12219, Calcutta (A)

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు: "ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు" నార్త్‌మేడిరోడ్, మదరాసు.

బ్రాంచీలు:

యెస్‌ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, పరశువాకం.

పాండిచేరి, మధ్యపు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో గ్రామీణ సదుపాయములు కలవు.

జారీచేసి, చందా వేయబడిన

మూలధనము	రు.	60,00,000
చెల్లించినమూలధనము	..	33,48,561
రిజర్వుఫండు	..	32,00,000
డిపాజిట్లు	..	10,00,00,000 పైగా

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

వివరములకు యీ బ్యాంకు ఆఫీసువైపు వారిని తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాల అయ్యర్, కార్యదర్శి.

N. P. B. 101

ఆతంకనిగ్రహ మాత్రలు

దేనికివినియోగపడునో మీకు తెలియునా? వీర్యనష్టము, అకాలమృత్యువే నీరసము, శరీర, మానసిక దౌర్బల్యము, గుండెదడ, ఆకలి లేకపోవుట, మలబద్ధకము, అజీర్ణము మున్నగు దోషముల నీమాత్రలు నిర్మూలించును.

పైన ఉదాహరించిన దోషములతో మీరు బాధపడుచున్నారా? అటులైన యీమాత్రలు సేవించి బాధనివారణచేసుకొనుడు. ఒకసారివాడి, సంతృప్తినొందుడు

32 మాత్రల డబ్బీ ఖరీదు రు 1/4-

ఆతంకనిగ్రహ ఫార్మసీ, 26, బ్రాడ్వే, మదరాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కు రోడ్డు, బెజవాడ. నీలం & కో, మైకోరోడ్డు, విశాఖపట్టణము. ఆర్. వి. యన్. శర్మ, రాజమహేంద్రవరము.

లివరైట్సుకంపెనీ

కాసీ-వటి

దగ్గులను, రొంపలను గొంతు బాధలను పోగొట్టు దివ్యౌషధము.

శ్రీ ఆయుర్వేద సేవాశ్రమము

కలకత్తా - బ్రాంచి - కాకినాడ.

ఏజన్సీ వివరములకు:

మెస్సర్సు: గుడ్‌లక్ అండు కంపెనీ సోల్ ఏజంట్సు, కాకినాడ.

సర్వవాతమునకు అమోఘమయిన

కీరబల 101 సార్లు అనుభవము

ఆయువరము

పాడిచూడుడు. తృప్తి పొందుడు.

ఆయుర్వేదాచార్య ఎ॥. మూరవమీనా, ఎ. ఎం. ఎ. ఎ. కళావల్లింగు పిషియరా.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు

101 బ్రాడ్వే, మదరాసు



అవి ఎప్పుడును సంతోషముగా నున్నట్లు తెలియుచున్నవి. మీరుకూడ వాని సంతె ఎప్పుడు సంతోషముగా నుండవచ్చును. ఆరోగ్యమే మహాభాగ్యము. ధనముండియు, ఆరోగ్యము లేనియెడల అది వాసనలేని పుష్పముతో సమానము.

మదనమంజరిమాత్రలు

మిమ్ములను ఎల్లప్పుడును సంతోషముగాను, ఆరోగ్యముగాను ఉంచునట్లు చేయును. ఈ మాత్రలు శుక్రమును శుద్ధపరచి, వ్యక్తిపరచును, అజీర్ణ వ్యాధులను పారద్రోలి, నుఖదిరేచనమును కలుగచేసి, వృద్ధులకూ యౌవనము చేకూర్చును. ఉచ్చ రు. 1-4-0.

అరిమిలి:— శ్రీ సంగిత్యస్సు.
అమలాపురము:— శ్రీ వర్మాచారి, అండ్ కంపెనీ.
అమలాపురము:— శ్రీ వర్మాచారి, అండ్ కంపెనీ.
బెజవాడ:— శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కు రోడ్డు.

లోకప్రసిద్ధి పొందిన

వి. వి. రాజన్ అండ్ కంపెనివారి

శ్రేష్ఠమైన మదరాసు నస్యం

R. S., సుగంధ ముక్కుపొడి.

అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయుము.

తయారించేవారు } వి. వి. రాజన్ అండ్ కంపెని, అర్కోణం Arkonam, N. A. Dt

కాలిమీద పుండ్లచే బాధపడకుడు

జాంబక్ బాధను పోగొట్టి గారడీలాగున మాన్పును.

జాంబక్ బాధను పోట్లా మాన్పినదా, వ్రణములనుచి రక్తము కారుట పోట్లు పోగొట్టినదా యని మీ రాశ్చర్యపోవుదురు. మీరు చేయుచదల్లా, జాంబక్ పౌడరుగా రాని పైన కట్టుకట్టవలెను. జాంబక్‌లోని శుద్ధిపర్చిన మూలికల నూనెలు త్వరగా చర్మములోనికి యింకును. ఈ విధముగా బాధ, మంట త్వరగా తగ్గింపబడును.

ఏజంట్లు:— దాదా & కో., పి. టి. మద్రాసు.

ZAM-BUK

ఇందులో జంతువుల క్రొవ్వు కలియలేదు.

దేహమునకున్ను మెదడునకున్ను బలము నిచ్చునది

జండు వారి చంద్రప్రభ మాత్రలు

ఉష్ణకాలములో కలుగు అధికమైన నేడి, ప్రమేహం, ప్రదర వ్యాధులు, మూత్రవ్యాధులు, అన్నియు ఈమాత్రలు సేవించిన లోడనే గుణపడుట నిశ్చయము. ఎటువంటి మూత్రసంబంధమైన వ్యాధియు నయమగును. ధర 1-కి 1-5-0. తపాలు ఖర్చులు వేరు.

సూచన:—మా యొక్క సలహాయిచ్చు వైద్యులు:

డాక్టరు కమణికలాల్ దేశాయి, L. I. M.

ప్రతిదినము ఉదయము 8 ఘంటలు మొదలు 11 ఘంటల వరకును. సాయంత్రము 4 ఘంటలు మొదలు 7 ఘంటలవరకు రోగులకు ఉచితముగ సలహా యివ్వబడును.

ZANDU

మద్రాసు ఏజంటు:-దామోదర్ & కంపెనీ, 113 నైనియప్పనాయక వీధి, పి. టి.

ఫ్యాక్టరీ: తిరుచినాపల్లి. Tel: "VENKATESA"

ఒరిజినల్ వెంకటేశ డైమండ్లు

(మంచి శాంతి గలవి)



రిజిష్టర్డు ట్రేడ్ మార్కు

ఒరిజినల్ బేబీ స్పెషల్ డైమండ్లు

(నాణ్యమునకు పేరొందినవి)

షరాపు వర్తకులవద్ద ప్రతిచోట నుదొరకును.
రాళ్లువేసినవగలు ఆర్డరుకు చేసి యివ్వబడును.

ప్రొప్రయిటరు: పి. నంబినాయుడు,

షరాపుమర్చంటు, బిగ్‌బజారు, తిరుచినాపల్లి.

ఇవి ఒరిజినలు కావు. ఇవి ఒరిజినలు కావు.

లెప్పరొక్యూర్

(రిజిష్టర్డు)

సవామేహము, కుష్టు, బొల్లి వ్యాధులకు గ్యారంటీ చికిత్స.

లక్ష్మి అండ్ కో., (రిజిష్టర్డు)

H. O. వాత్తేరు, ఆర్. యస్.

బ్రాంచీలు: గాంధీనగరం, బెజవాడ.

తపాలపెట్టె 187, మదరాసు.

నుండు వాడుటకుపూర్వం. నుండు తిన్నపిమ్మట.

రీటా

తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లను బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకల రాలుట, చెరయుట, దుంప్రు, బద్దలవు, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలువాటి గుణమునుపొందియున్నారు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రతిదోటదొరకును వెల పీసా 15 అణాలు.

రీటా హెయిర్ టానిక్

VETCO COMPANY, 15 NEW ROADWAY, MADRAS.

అష్టకష్టాలు

(2-వ పేజీ తరువాయి)

(6) "శా॥ సంతోషించితిఁ జాలుఁజాలు బహురాజద్వారసౌఖ్యముల్లన్, శ్రాంతిన్ జెందితిఁ జాలుఁజాలు రతిరాజద్వారసౌఖ్యముల్లన్, శాంతిన్ జెందఁడు జూపు బ్రహ్మ పనరాజద్వారసౌఖ్యంబు నిశ్చింతస్వాంతుండ నామనీకగుణచే శ్రీకాళహస్తీశ్వరాంశీ!"

(7) "తిండికైతె పదిమంది వసంతి, తెండుబాలు గృహమందు నసంతి, రండనా కొడుకు లెల్ల నసంతి కొండగోసులు నృపేంద్ర విలుసంతి"

కవులు ఆనర్భక్రీమంసులుగా వుండే సమయంలో ఆయీ పూర్వోక్తరీతిని చక్కని సవిత్వం వెలువడ దని ఆలోచించే అనుకుంటాను బ్రహ్మదేవుడు కవులను నాలా విధమైన—

భిక్షాటక

తరగతిలో సృజిస్తాడు. బ్రహ్మదేవుడు ఆలోచించి ఆలోచించి కవులనూ గాయకులనూ పూర్వోక్తవిధంగా సృష్టించినా ఆయీ రెండు తెగలలోనూ కొండలు తమ

స్వాతంత్ర్యాన్ని

నిల్పుకుంటూనే జీవయాత్ర సాగించినట్లు కనపడుతుంది.—

"చ॥నిరుపహతిస్థలంబు రమణీప్రియమాతిక జెచ్చియిచ్చుచ, ప్పురవిడె మాత్మకింపయిన భోజనముయ్యెల మంచమొప్పుచ ప్పరయుర సజ్జు లూహాగలయంగల లేఖకపాఠకోత్తముల్, దొరకినఁగాకధూరకకృతుల్ రచియింపు మటన్న శక్యమే"

ఆయీపద్యం రాయలకు యేదో సందర్భంలో పెద్దన్నగారు యిచ్చిన జవాబు. దీనిలో కవి తెవకుఁగల స్వేచ్ఛను వెలుపరించాడు. శ్రీ విజయనగర సంస్థానగాయకశిరోమణులలో నొకరైన, కీ. శే. లు శ్రీకలిగొట్ల కామరాజుగారిని గూర్చి చిత్రంగా చెప్పుకుంటారు. పల్లవిలో ఈమహనీయుఁడు అద్వితీయుఁడని చెప్పఁగా వినడం. ఆ యీగాయకశిరోమణి తనకు తోఁచినప్పుడే గాని ప్రభువు కోరినా పాడే ఆచారంలేదని విని కి. శ్రీపరవస్తు రంగాచార్యయ్యవార్లంగారు, తమ యేర్పాటుప్రకార మైతేనేగాని విజయనగర సంస్థానంవారి ఆస్థానానికి వెళ్లడానికి వొప్పుకోనేలేదు- ఆయేర్పాట్లు

(1) సవారీతో కోటద్వారం వఱకూ వెళ్లడం,

(2) అక్కడ సవారీ దిగి పాదుకలతో సభవఱకూ వెళ్లడం,

(3) అక్కడ పాదుకలు వదలి సభకు వెళ్లి సభలో చిత్రాసనమీఁద కూర్చోవడం.

ఆయీమూఁడింటిలోనూ మూఁడవదానికి శ్రీమహారాజావారు. చెప్పిన అడ్డంకి యేమిటంటే? స్వామీ! సభలో మీరు

చిత్రాసనం

మీఁదకూర్చుండడానికి మాకేమీ అభ్యంతరం లేదుకాని ఆసందర్భం మాపండితుల కవమానకరంగా వుంటుంది గనక అంగీకారం కాదన్నారనిన్నీ, ఆపద్ధతిని—

మేము రానేరాము

అని ఆచార్యులవారు నిరాకరించారనిన్నీ మూపరమసురువులు చెప్పఁగా విన్నాను- యెవరోతప్ప మహావిద్వాంసులుగాని మహాకవులుగాని—

మిథ్యాస్తవాలు

చేయరు. ఒక షట్శాస్త్రవేత్త మహాపండితునకు, ఒక మహాసంపన్నుఁడు నూటపదహారూలు పెద్దకాసులూ సేలువులూ యిచ్చి సన్మానించాఁడు. ఆ యీసన్మానం వేఱొక పండితుని ప్రయత్నంమీఁద జరిగింది. ఆప్రయత్నించినపండితుఁడు ఆ గృహస్థుని గూర్చి కొంచెం శ్లాఘించవలసిందని హెచ్చరించేటప్పటికి

ఆ మహావిద్వాంసుఁడు

శ్లాఘించిన వాక్యం యిక్కడ వుదాహరించే లేదు.—తాత్పర్యం వ్రాస్తాను:

మీ యిల్లు యిల్లులాగ లేదు. అనఁగా, యేదో మహారాజుగృహంలాగ వుందని శ్లాఘించినట్లయింది. కాని దానిలోనుంచి వ్యంగ్యం తీస్తే ఆ గృహస్థు యేకులంవాఁడో ఆ కులాన్ని యీసడించినట్లయింది.

అష్టకష్టాలు

లోకంలో ప్రసిద్ధం. అందులో

మిథ్యాస్తవం

చేరలేదు. కాని చేరతగ్గదే. దానిలో యేకొంచెమో గుణం వుంటే, "పరగుణపరమాణూన్ పర్వతీకృత్య" అనేది పెంపు చేసి ప్రసింగించవచ్చును గాన కేవలం—

నిర్గంధకుసుమాలని

గూర్చి ప్రశంసించడం చాలా కష్టం. ఆయీ బాధ కవుల కప్పుడప్పుడు కలుగుతూ వుంటుంది:

(1) "మాతర్నాతః పరమనుచితంయత్ప్రలాపాం పురస్తా దాస్తాశంకం జఠరపిఠరీపూర్తయే సత్రితాని" (లీలాసుకుఁడు.)

(2) అరసికాయ కవిత్వనివేదనం శిరసి మాలిఖ మాలిఖ చూ"

యీవిధంగా పలువురు కవులు తమ పశ్చాత్తాపాన్ని వెలిబుచ్చియున్నారు. యేమైనా సరే అంతో యింతో కవి

ఖిల్లాటకుఁడు

గా వున్నప్పుడే కొంత అందం వుంటుంది. ఆగర్భ శ్రీమంతత్వ కవిత్వానికి సహాయపడదు.

"తెలుగంగపతి చేశదేశాలనంబడి
పదపలేఁ బడరాని పాటుపెట్ల
కవులు కవులన్నమాత్రాన కవులుగారు
విజయనగరమహారాజ విపులతేజ!"

సంపూర్ణం

ఉత్తరసర్కారుచరిత్ర

[2 వ పేజీ తరువాయి]

న్నూ కట్టించాడు. శిస్తుల వసూలుకు పూర్వం నియమింపబడిన హిందువులైన జమీందార్లను తీసివేసి ముస్లిం 'అమాను'లను ఏర్పరచి చూశాడుగాని అనుకుదపనందున మళ్లీ పూర్వపుహిందూ యిజారాదారులనే యేర్పాటుచేశాడు. వారికి కొన్ని ప్రత్యేకసౌకర్యాలు దఖ్లాలుండే అవి వంశపారంపర్యముగా అనుభవించడంవల్ల ఒకజమీందారీ కులం బైలుదేరింది.

నిజాముగారి కిందనున్నప్పు డీరాజ్యమంతా (1) గుంటూరు మూర్తిజూనగరు లేక కొండవీడు (2) కొండపల్లి లేక ముస్తఫానగరు (3) ఏలూరు (4) రాజమహేంద్రవరం (5) చిక్కాకోలు సర్కారులని ఐదు రాష్ట్రాలుగా విభజింపబడి పరిపాలింపబడేది. గుంటూరు సర్కారుకు ఉత్తరమున పడమట కృష్ణానది పరిహద్దు. దక్షిణాన కడపఁ బంగోలు. పరిహద్దు: ఉత్తరాన ఏలూరు పట్నం. కొల్లేరుసరస్సు దక్షిణం కృష్ణానదికి మధ్యవుండేభాగం కొండపల్లి సర్కారులో చేరినది. ఇదేతరువాత కంపెనీవారికాలంలో మచిలీబందరుజిల్లాలో ఒక భాగమైనది. కొండపల్లిదగ్గరనుంచి నర్సాపురందగ్గర సముద్రంలో కలిసే గోదావరి దక్షిణపుపాయదాకా ఏలూరురాజ్యభాగం. రాజమహేంద్రవరంవరకూ రాజమహేంద్రవరం సర్కారు దానికి వుత్తరానవున్న పెద్దరాజ్యభాగమంతా చిక్కాకోలుసర్కారులో చేరి వుండేది. ఇదిగాక మోటుపల్లి దగ్గరనుంచి గోదావరి (పాయింటు) వరకూగల ఒక పట్టీకను 'మచిలీపట్నం సూబేలీ' అనేవారు. ఈ సూబేలీధూములు ప్రభుత్వంచేసే అధికారుల స్వంతధూములు. ఇవి ప్రత్యేకంగా ఒకపరిపాలకుడికింద వుండేవి. ఉప్పుమర్లున్నూ, నిజాంపట్నం మొదలైన రేవుల ఎగుమతి దిగుమతి సుంకాల వసూలున్నూకూడా ఆపరిపాలకుడికిందనే వుండేవి. ఆరోజుల్లో ఉత్తరసర్కారులకంతా ప్రధానరాజధానినగరము, కోట, మచిలీబందరే.

కొండపల్లి చిత్రకారులు

(2 వ పేజీ తరువాయి)

ఉండేవారు. అవలంబనము, ఆదరణము లేక నశించిన యితరవృత్తులు, కళలతోపాటు వీరిలోనూకూడా ఈవిద్యలన్నీ నామమాత్రావశిష్టాలౌతున్నాయి. ఆంధ్ర దారుశిల్ప సంప్రదాయాన్ని బోధించే చరిత్రలు అంతగా కానరావు. దారు శిల్పకల్పనలోను, చిత్రరచనలోను ఒకవిశిష్టస్థానాన్ని అధిగమించిన ఈ కొండపల్లి చిత్రకారుల చరిత్ర, వారి కళాప్రతిభను తెలుసుకోవటం కళాక్రియలకూ, ఆంధ్రదారు శిల్పచరిత్రకూ దోహద మిస్తుందనుకుంటాను.

జాతిచరిత్ర

బ్రహ్మాండపురాణం- వర్ణ వైభవ ఖండంలోని మూక్తికోపాఖ్యానం వీరి జాతిచరిత్రను చెపుతూంది. ఈ మూక్తికోపాఖ్యానాన్ని భీమగ్వర పాపయలింగకవి అనే వారొకరు, కామరుషి నాగలింగంగారు రమువారొకరు ఒక శతాబ్దిక్రితం ప్రబంధరూపంలో ఆంధ్రీకరించారు. ఈ మూక్తికోపాఖ్యానం ద్రవిడకృతియైన బిల్వారామాయణం అనే గ్రంథానికి ఆంధ్రీకరణంగా మహామహోపాధ్యాయ శ్రీ కొక్కొండ వేంకటరత్నంపంతులుగారు రచించిన బిల్వేశ్వరీయ ఎదవ బింబంలోకూడా ఉన్నది. వీరిలో అత్యధికసంఖ్యాకులు శైవమతస్తులు, లింగధార్లు. వీరికి వేదోక్త మగు షోడశకర్మలు ఉన్నాయి. దువ్వగ్రామంలో ఉండే పండితారాధ్యులు వీరి కులగురువులు. రామరామ వైష్ణవసంప్రదాయాన్ని అవలంబించినవారుకూడా ఉన్నారు. వివాహం అయితే భార్య భిగ్రహతాన్ని స్వీకరిస్తుంది.

వీరికి ఈ శిల్పం కులవిద్యగా ఏలా వచ్చిందీ ఈ పురాణకథలో ఈవిధంగా చెప్పబడి ఉంది.

'జానుమండలుడనే రాక్షసుడు బ్రహ్మవర ప్రసాద గర్వితుడై ఒకప్పుడు దేవతలను బాధిస్తూన్నాడు. అందుకోసం బ్రహ్మాది దేవతలచేత ప్రార్థితుడైన ఈశ్వరుడు తన దక్షిణబాహువునుండి 'ముక్తబుషి' అనే క్షత్రియవరుణ్ణి పుట్టించాడు. ఈముక్తముని పరాశక్తి స్వరూపిణి నిముసాంబాదేవి వర ప్రసాదంచేత శివాజ్ఞగా జానుమన్ దైత్యుని చంపి లోకాలకు శాంతిసమకూ రుస్తాడు. తరవాత ముక్తముని దూర్వాపకన్యకను పరిణయం చేసుకున్నాడు. తన సంతతిధనిష్ఠమును గురించి ఈశ్వరుని ప్రార్థించి అడుగలేదు. ఆయన ఇలా చెప్పాడు. "నీసంతతివారు ఋషిగోత్రములు కలిగి వేదోక్త జాతకర్మాది షోడశకర్మలు జరుపుకుంటూ మౌనిబాహువునుండి పుట్టినవా రవటంచేత ఆర్యక్షత్రియు లని ('మౌనస్యబాహోర్జనా దార్యక్షత్రియనామకం') అనిన్నీ 'మద్బాహుజనితం యస్మాద్బాహుజ క్షత్రియోమతః' అనిన్నీ (బ్ర. పు. మా- ఖండం) ముక్తఋషిసంతతివా రైనందువలన మూక్తికులని పిలువబడుతూ ఇతర క్షత్రియులతో సంబంధం లేకుండా రాజ్యసంపాదకులుగా ఉండవలసినది; లేనిచో హస్తుకర్మలకు బదులై నిత్రపటాలు నిర్మిస్తూ శిల్పులుగా ఉండి రాజులనూ, దేవతలనూ రంజింపజేస్తూండవలసినది' అని అనుగ్రహించినట్లుగా ఉన్నది.

ఈ విధంగా మూక్తికఋషిసంతతివారు మూక్తికులని వ్యవహారంలోనివచ్చి, రాను రాను మూక్తికశబ్దానికి తెనుగు 'ముత్యేము' అనేమాటే ఉచ్చారణలో ఎంతో స్రవంతంలో వ్యవహరింపబడే ముత్తివారూ 'ముచ్చి'వారు అనేపదాలుగా మారినట్లు ఊహించవచ్చు. తెనుగుజిల్లాలలోగూడా 'ముచ్చివారు' అంటే బొమ్మలుచేయువారు, రంగులు వేయువారు అనే అర్థంలోనే వ్యవహరిస్తున్నారు.

ప్రభుత్వకార్యాలయాలలోను, జమీందారీకార్యాలయాలలోను ఈ 'ముచ్చి' అనే పదం ఒక ఉద్యోగిపేరుగాకూడా వ్యవహారంలో ఉంది. ఈ ఉద్యోగి సీలు, సీరాపొడుములుచేయుట - కాగితాలు, కలాలు మొదలైనవి (Stationary) జాగ్రత్తపరచటం, పక్షిరూపాలతో కలాలుకట్టడం, పుస్తకాలకు పైకింగుచేయటం, కార్లువేయటం, తపాలుపనులు చూడటం మొదలైనపనులు నిర్వర్తించవలసినదిగా విధించేరు. మొత్తంమీద ఈపనులుకూడా కొంత చిత్రసంప్రదాయానికి చెందినవిగానే తోస్తున్నవి.

విరేచన బద్ధకం

ఉపేక్ష చేయవద్దు

అట్లా చేస్తే

1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద బొక్కలు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమౌందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అవి తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3

కొత్త రకాలు! ప్రొత్త పోకడ!!

నవరకము బంగారు - కావలసినప్పుడు పొట్లు తేలుకోవచ్చును.

ఉంగరములు



ఇవి బంగారు గిల్టువేసినవి కావు. లోపల లోహపు కడ్డీమీద బంగారు రేకు తొడగబడి యుంది. కొద్ది ఖరీదుకే ఎక్కువ గౌరవము.

మా కాలెదారులందరు మూ టి.డి.యస్. గోల్డన్ సెంటల్ నగలు కొన్ని సంవత్సరాలయిన తరువాత వన్నె తగ్గుతున్నవీ, అట్లు లేకుండా చేయవలసిన దని వ్రాసిన లేఖలకు మేము ఈ జీవిత కాల గ్యారంటి రకాలను ప్రచారంలోకి పెట్టుతున్నాము.

ఉంగరము 1-కి రూ. 10-0-0.
వి. పి. చార్జి రూ. 0-10-0.

టి. సి. నాగలింగప్ప అండ్ కో.,
280, వాల్‌టాక్సురోడ్, పి. టి. మద్రాసు.
ఏజంట్లు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు, గోదావరి బిల్డింగ్స్, బెజవాడ.

దగ్గువలనబాధ పడువారికి

దగ్గు, ఉబ్బసము, ఆయాసము మొదలగు అన్ని శ్లేష్మవ్యాధులను శీఘ్రముగ పనిచేయును. గుండె ఉపద్రవిత్తి వ్యాధులను పోగొట్టి రాకుండ కాపాడును. అన్నిచోట్ల దొరకును. సీసా రు. 2-0-0.

కౌశిక్

గిరిజా కంపెనీ,
రాజమండ్రి. GK.2.

'శ్రీ గణపతిస్'

జ్వరహరి

చలిజ్వరము పట్టు విడుపుగల జ్వరములను గ్యారంటీగా కుదుర్చును. వెల 1 బౌ॥ సీసా 1-కి 1-0-0 వి. పి. చార్జీ రు. 0-10-0.

ఈ క్రింది చోట్ల దొరకును:

1. వెంకటెం వెంకటరాములుగారు, చీరాల.
2. పూట్ల గోపాలంగారు, పిఠాపురం.
3. కరి రెడుపలిలావుగారు, నందిగామజోట.
4. గుడివాడ హనుమంతరావుగారు, తెనాలి.
5. డా॥ పి. వి. రెడ్డిగారు, రేపల్లె (మార్కెట్‌బజార్).
6. డా॥ జి. మద్దుబ్రహ్మదాసిగారు, దాగర్లపూడి.
7. భవానీ మెడికల్ స్టోరు, రాజమండ్రి.
8. యిమ్మిడి వెట్టి చన్నయ్య అండ్ బ్రదర్స్, చేబ్రోలు.
9. గంజి రోటిరంగంగారు, చిలకలూరిపేట.
10. మెడికల్ ఎంపోరియం, అగ్రహారం, గుంటూరు.

డాక్టరు పూట్ల పాపయ్య,
చేబ్రోలు, గుంటూరుజిల్లా, బ్రాంచి: చీరాల.

నోటీసు

'USCO' బ్రాండ్ కెరోసిన్ ఆయిల్ లాంపులు

మరియు

'USCO' బ్రాండ్ హరికెన్ లాంతర్లు

కంట్రోలు ధర

సివిల్ సప్లయిబ కంట్రోలర్ జనరల్ గారు 'USCO' బ్రాండ్ లాంపులు, లాంతర్ల యొక్క ధరలను దిగువ విధముగా నిర్ణయించియున్నారు:—

కొనగోలుదారునకు గరిష్ఠ చిల్లరధర.

'USCO' బ్రాండ్ కెరోసిన్ ఆయిల్ గ్లాసు లాంపులు బ్రాకెట్-రిఫ్లెక్టర్‌తో పూర్తిగా ఒక్కొకటి	...	రు	3	12	0
'USCO' బ్రాండ్ టేబిల్ లాంపు	...	,,	3	12	0
'USCO' బ్రాండ్ హరికేన్ లాంతర్లు	...	,,	5	8	0

ఈ ప్రకటన కొనుగోలుదార్లకు సూచనగా చేయబడినది

ఏజిలైనను యొక్కవధరలు చెప్పినట్లయితే, వెంటనే సదరు వివరము దిగువ చిరునామాకు తెలియజేయుడు.

మెసర్సు విజయ కార్పొరేషన్,

117, అర్మీనియన్ వీధి, జి. టి., మదరాసు

లేదా

కొచ్చిన్ హౌస్ కాన్సస్ట్రీట్, కోయంబత్తూరు. లేదా పాలయం బిల్డింగ్సు, మట్టాంచేరి, కొచ్చిన్.

లేదా

కంట్రోలర్ జనరల్ ఆఫ్ సివిల్ సప్లయిస్,

1-వ మేరైన్ వీధి, దోబితలాపు, బొంబాయి 2.

ది భారత లక్ష్మి బ్యాంక్, లిమిటెడ్.

(బ్రాంచీలు:—సరసాపురం, గుడివాడ, బొబ్బిలి)

చెల్లించబడిన మూలధనం (29-11-44 నాటికి) రు. 2,10,675/-

సీజన్ డిపాజిట్లు

3 నుండి 6 మాసముల వాయిదా	మీద	3%
6 నుండి 9 డిట్టో	మీద	3¾%

మూ 3 సం॥ ల క్యాషు సర్టిఫికెట్లుమీద 4% సాలు సరికాంపౌండు వడ్డీతో గిట్టుబాటువుంటుంది.

అన్నివిధములైన బ్యాంకింగు వ్యాపారములు చేయబడును.

వివరములు దయచేసి విచారింప ప్రార్థితులు.

మచిలీపట్నం 28-11-44

భోగరాజు వెంకటరత్నం, కార్యదర్శి.

ఎల్లప్పుడు వాడుడు.

రెడిమేడ్ దుస్తులు

M.D.M. Co. MADURA CLOTHINGS REGD SWAN BRAND

తయారుచేసినది:

మధుర డ్రెస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, మధుర.

ఆంధ్ర జిల్లాలకు సోల్ ఏజంటు:

ఆర్యస్తాన్ ఏజన్సీస్, గాంధీనగర్, బెజవాడ.



చక్రము

మానవజాతులకు విశ్వాసకరమైన దేవకులలో నొకటి.



MICHELIN TYRES

వాటిని సక్రమంగా ఉపయోగించు కొనుటవల్ల, యుద్ధకృషికి తోడ్పడినవా రయ్యెదరు

MICHELIN TYRE (INDIA) LTD.

Distributors for South India :—

Messrs : PARRY & Co, Ltd. MADRAS.

మెట్టివేదాంతం

[కథ]

'మనఫూల్'

[శ్రీ చక్రపాణి తర్జుమా]

ప్రాణకాంతుడు పాపులరుగా నున్నాడని నానమ్మకం. గణేషుడు పాపులర్ వ్యక్తి. ప్రజలకు ఇష్టుడు కావటానికి ఏ గుణాలు అవసరమో అవన్నీ అతనిలో ఉన్నై. క్లుప్తంగా చెప్పాలంటే, అతను మిథ్యావాది, మిష్టభాషి, స్వార్థపరుడు. అనర్గళంగా అతను ఆబద్ధాలాడుతున్నా, అతని కమ్మనిమాటలకు మనం కరిగిపోతాము; పైగా మనస్వార్థంకోసమే అతన్ని వదలిపెట్టనేము. గణేషుని గనక ఎదిరిస్తే ప్రాణకాంతునికి పరాజయం తప్పదు.

ప్రజాప్రియుడు కాబట్టి గణేషుడు అజాతశత్రువని నేను చెప్పటం లేదు. ప్రజాప్రియుడు కాబట్టే అతనికి శత్రువులున్నారు. కాని వీరంతా పరోక్షంగా ఉండవలసిన వారే. ప్రత్యక్షంగా అతన్ని ఎదుర్కొనేటందుకు తెగినంతబలం వారి కింకా కలగలేదు. అందుకని వారు చాటుగా అతని దుర్గుణాలను చిలవలపలవలుచేసి ప్రచారం చేస్తున్నారు. అయినా వీరు ప్రాణకాంతునికి ప్రత్యక్షంగా సహాయం చేస్తారని నాకు నమ్మకం లేదు. అప్పుడప్పుడు నేను గణేషుని సంగతి తెలుసుకుని విచారపడుతూ ఉంటాను. పాపం, అతను పాపులర్ కావటం మూలానే కావచ్చు, అతనికి అంతరంగిక మిత్రులు తక్కువగా ఉన్నారు. అందరూ స్వార్థం సాధించుకోవటం కోసం అతని చుట్టూ చాకిరంగా మెలుగుతారు; విధేయత చూపుతారు; కాని బాహ్యలోలోపల నూతం అతనిమీద అసంతృప్తిపడి ఉన్నారు. అతనిలో లోసొలుసు చూపించి, పరిహరించుకోమని హెచ్చరించే హితైషులు అతనికి లేరనే చెప్పవచ్చు. కాని అందరూ అతన్ని మర్యాదచేస్తారు; వోట్లు ఇస్తారు; కాని ద్వేషించరు. కారితాలమీద అతను జయప్రియుడు; అంతరంగంలోమాత్రం అతనికి వోటులేదు.

ఒక్క గణేషునికే కాదు, ప్రపంచంలో ఉన్న పాపులర్ వ్యక్తుల కందరికి ఇదేకర్మ! నిగ్రహమైనవ్యక్తి ఎప్పుడూ పాపులర్ కాలేడు. నడతలోనూ, శిక్షణలోనూ, దీక్షలోనూ కర్తీలేనిది పాపులర్ కావటం కష్టం. మేలిమిబంగారం నిత్యావసరాల కెందుకూ పనికిరాదు; కర్తీ ఉన్న పవర్సుబంగారానికే బజారులో చెలామణీ ఉంది. కాని ఆభరణీయంలోమాత్రం మన కళ్లు మూసుకు ఊరుకోము. లెక్కప్రకారం పొరిపికి పట్టి, మేలిమిబంగారంతో దాన్ని సరిపోల్చి, అంతా దానికి తప్పకవలువ ఇస్తాము. ఒకవేళ నిగ్రహమైన వ్యక్తి ఎవరైనా పాపులర్ అయితే అతనిలో తప్పులు వెదికి, వాటిని ప్రజలకు చూపెట్టి, వారు అతన్ని తిట్టేటట్టుగా చేస్తాము. పాపులారిటీ ఆకాశంలో క్రమంగా మేఘాలు వ్యాపిస్తాయి; ఇక హఠాత్తుగా అవి ఏనాడు కుంభవృష్టి కురిసినా కురవవచ్చు.

కాబట్టి మనం ఎవరైనా చేసే చూస్తే నిగ్రహమైనవ్యక్తి పాపులర్ కాజాలనీ, పాపులర్ అయినతర్వాత అతనిదోషాలుకూడా పాపులర్ అవుతాయనీ తెలుస్తున్నది.

చంద్రుడు పాపులర్; అతని కళంకం కూడా పాపులర్.

సూర్యుడు పాపులర్; అతనిలో మచ్చలు కూడా క్రమంగా పాపులర్ అవుతున్నై.

కాబట్టి పాపులర్ కాదలచుకున్న ప్రతి వ్యక్తీ, తన ఏయేలోపాలను మూలధనంగా పెట్టుకుని పాపులర్ కాదలచుకున్నాడో అవి అతను పాపులర్ అయినతర్వాత ప్రతి ఇంటా విమర్శింపబడతాయని తెలుసుకోవాలి. వాటికి చలించకుండా నిర్వికారంగా ఉండటం కూడా అతను నేర్చుకోవాలి!

అది చేత కానప్పుడు అతను పాపులారిటీకి దూరంగా ఉండటమే మంచిది.

ప్రాణకాంతుడు ఈ ఓట్లయుద్ధంలో గణేషుడితో ఢీకొనగలడో లేదో విచారించి చూడటం ప్రస్తుతం చాలా అవసరమని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే నా ప్రియమిత్రుడైన ప్రాణకాంతుడిలో పాపులర్ కాదగిన గుణా లేవీ లేవు.

అతను విమర్శ సహించలేడు; తరచుగా నిజం చెప్పుతాడు. అతను మనసులో ఒకటి పెట్టుకుని పైకి ఒకటి మాట్లాడలేడు; ఈసంగతి అతనిముఖంచూస్తేనే తెలుస్తుంది. అతను శాస్త్రాలకూడా లెఖ్ఖచెయ్యకుండా తన వివేకం చూపిన మార్గానే నడుస్తూ వుంటాడు. ఇలాంటివ్యక్తి వోట్లు వచ్చినంత మాత్రంచేత పాపులర్ అవుతాడని అనుకోటం గంతెమ్మకోరిక. సూదిబెజ్జంలోనించి ఒంటె దూరిపోవటం ఒకవేళ సంభవమైతే కావచ్చు కాని, ప్రాణకాంతుడు మాత్రం పాపులర్ కావడం అసంభవం.

కాబట్టి అతన్ని అదోవను పోనివ్వను. నేనుగణేషుడికే ఓటిస్తాను. నా మిత్రుడు కాబట్టే ప్రాణకాంతుణ్ని ఈ ఆపద నించి తప్పించడం నా కర్తవ్యం. వచ్చే 19 వో తారీఖున పోలింగ్. మధ్యను మూడు రోజులుమాత్రం ఉన్నై. పోలింగ్ కూడా ఈ ఊళ్లో కాదు. ఆనాటికి బండిమాట్లాడుకోవాలి. నేను పోయి గణేషుడికే వోటిస్తాను; ఇంకా నామాట వింటే ఇతర్లచేత కూడా గణేషుడికే ఇప్పిస్తాను.

ప్రాణకాంతుడు ఎప్పటికీ నాయకుడు కాలేడు, సరిగదా మా సాయంత్రం కాలక్షేపం కాస్తా పోతుంది. అంచేత అతనికి వోటు అడ లివ్వను.

ఇలా నేను గట్టిగా ప్రతిజ్ఞ చేసి కూచున్నాను.

ప్రాణకాంతుడు వచ్చాడు.

రెండు మూడు కుశలప్రశ్నలు జరిగినాక నా మనస్సులోది కాస్తా ప్రాణకాంతుడి దగ్గర చెల్లజెట్టాను. నా ఆలోచన ఎంత సారవంతమైందో చూడమని అతనికి వివరించాను.

ప్రాణకాంతుడు తుదదాకా శాంతంగా విని—"డాక్టరుదగ్గరకు పో" అన్నాడు.

"ఎందుకూ?"

"ఎందుకా!— నేను నా వోటుకోసం దనులుపడటం లేదు.- కాని, నీ ఉపన్యాసంలో అనారోగ్య లక్షణాలు కనిపిస్తున్నాయి. బహుశా బుర్రే చెడిపోయి ఉండవచ్చు. వెంటనే డాక్టరుకు చూపించు."

"నీ సెంత వెటకారమున్నా చేయి, నేను మాత్రం నీకు ఓటివ్వను."

"ఇవ్వకపోతే నష్ట మేమీలేదు. ముందు నువ్వు చికిత్స చేయించుకో. ఎందుకంటే, మనం అన్నిపనులూ యుక్తియుక్తంగా చేస్తామని నువ్వు చెప్పినమాటట నీమానసిక ఆరోగ్యంమీద నాకు అనుమానం కలిగింది."

"అంటే, నీవు ఆనేది మనం అన్నిపనులూ యుక్తియుక్తంగా చేయమనేనా?" అన్నాను నేను.

"ఆఁ. మనం ప్రతిపనీ, ముందు మనకిష్ట మొచ్చినట్టు చేస్తాము. ఆ తర్వాత లోకులకోసమూ, మన వివేకాన్ని తృప్తిపరచటం కోసం ఒక యుక్తి కల్పించుకుంటాము— న్యాయాలయంలో జడ్జీ జూరీల దగ్గర ప్లీడరును పెట్టినట్టు."

"అర్థం, కాలేదు."

"ముందు వకన్నపంపి 'టీ, ఫుగాకూ తెప్పించు. చాలాసేపయింది పొగాకీల్చి."

నౌకర్ని కేకవేశాను. కానేపటికి, టీ, ఫుగాకూ వచ్చింది. టీ త్రాగి, ధూమపానం చేశాము. ఎవ్వరమూ మాట్లాడలేదు.

మన నిస్తబ్దతను భంగపరుస్తూ ప్రాణకాంతుడన్నాడు:—"కాంతెం ఆలోచించుకుంటే, జీవితంలో మనం ఏ పనులుచేసి అయితే ఆనందపడుతామో, వాటి అన్నిటికి ప్రేరణ ఎక్కడనించి వచ్చింది? యుక్తియుక్తంగా ఆలోచించిన మీదటనా, ఊరకనేనా? ఇదే, ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది, ఇదిగో, నీ భార్య లోలకుల్లు బస్తుకు ఇచ్చాడు."

లోలకుల్లపెట్టె టేబిలుమీద పెట్టాను.

కొన్నాళ్లక్రింద ప్రాణకాంతుని భార్య కర్ణగూడలు మా ఆవిడను ఆకర్షించినవి. ఆమె కోరిక తీర్చటంకోసం నేను నా ప్రియమిత్రుడైన ప్రాణకాంతుడి సహాయం యాచించవలసి వచ్చింది. ఎందుకంటే, నా భార్యను ఆకర్షించిన ఆదర్శం ప్రాణకాంతుని భార్య చెవులకు తప్ప లేదు. అందుకనే ఆ వస్తువు చేయించేభారం ప్రాణకాంతుని భుజస్కంధంమీద వేశాను.

ఈ మామూలువిషయం ఇప్పుడు అంతు లేని ప్రాముఖ్యం వహించి కూర్చున్నది ప్రాణకాంతుడు మొదలుపెట్టాడు:

"భార్యకు నగ చేయించే విషయంలో నీకు అనుకూలమైన కారణాలేమి ఉన్నాయో చూపగలవా? స్త్రీలు పురుషుడి మనస్సును హరించటంకోసమే నగలు ధరిస్తారు. నీ భార్య పరపురుషుని ఆకర్షించటంకోసం ఈనగ ధరించి ఉండదని నేను అనుకుంటాను. అప్పుడిక ఆమెలక్ష్యం నువ్వేనని అనుకోవాలికదా? నీమనస్సు హరించటంకోసం నీ భార్య ఇంకా కొత్త నగలు ధరించాలని నీవు అనుకుంటున్నావా? ఒకవేళ ఉండనే అనుకుందాము. కాని ఆ అలంకారాలు నీవే తీసుకువచ్చి ఇవ్వడం ఎంత హాస్యాస్పదంగా ఉంది! దీన్నే తిరుగుడు లేకుండా చెప్పాలంటే—నాజేబులో డబ్బు ఖర్చుపెట్టి నామనస్సు హరింపబడటంకోసం కావలసిన సామగ్రి తెచ్చి నీకిచ్చాను, నామనస్సు బాగ్లాగా తెరుచుకుకూర్చున్నాను. రా, ఇక నీవు వచ్చిదాన్ని దొంగలించు—అని అనటం కాదా?"

ప్రాణకాంతుడు గనక లేగానంటే ప్రాణాంతకంగా ఉంటుంది.

అతనిలా లేగినప్పుడు అతనితో తర్కించటంకంటే వోటు పారవెయ్యటమే సులభమైనపని.

"సరే, ఈసంగతి పోనివ్వు, నీతో తర్కించటం నాకిష్టంలేదు. నావోటు నీకే ఇస్తాను," అన్నాను.

"నీసద్బుద్ధికి నేను చాలా సంతసించాను. కాని ఎలక్షన్ అయిపోయింది. నువు క్రేమపడనక్కర్లేదు!" అన్నాడు ప్రాణకాంతుడు.

"అదేమిటి! పోలింగ్ 19 వ తేదీ అన్నారుగదూ? ఇవ్వాళ పదిహేనేగా!"

"నువు బేంగాలీ తారీఖులు చెప్పతున్నావు. పోలింగు ఇంగ్లీషు తారీఖులో జరిగిపోయింది."

ఒక్కమాటుగా ఆకాశంలోనించి క్రిందపడ్డాను.

"అల్లాలు అయినాయా?"

"ఆఁ. నేను ఓడిపోయాను, ఒక్క ఓటు వారలో."

"నాకోసం ఎవరికైనా పంపినా పోయేదిగా."

"నేను ఎవరికోసం మనుషుల్ని పంపలేదు ఎలక్షన్‌లో నేను ఓడిపోయినా, పందెంలో గెలిచాను. హరీన్‌తో పందెం వేసి నేను ఎలక్షన్‌కు నిలబడ్డాను. హరీన్ నువు గెలుస్తావని అన్నాడు; నేను నేను ఓడిపోతానన్నాను. నీకు గుర్తుందోలేదో, నాతరుపున హరీనే క్యాంవాసు చేశాడు. నేనేమీ చేయలేదు. అసలు, పోలింగు జరిగేటప్పుడు నేను ఊరచెరువులో గాలంవేసి కూచున్నాను. ఆపందెండబ్బులు పెట్టే నీ భార్యకు నేనిస్తుడు లోలకుల్లు చేయించుకు వచ్చాను. దీనికి నీవు డబ్బు ఇవ్వనక్కరలేదు. ముందు లోపలికిపోయి కనుక్కో, నీ భార్య కివివచ్చినవో లేవో!"

పెట్టె తెరిచి చూశాను. చాలాఆందంగా ఉన్నాయి! డబ్బుకూడా ఇవ్వనక్కరలేదు!

మళ్లీ ఆకాశంలోకి ఎగిరిపోయాను.

యితీ ఇల్లాంటి నేరాల్ని విచారించి అపరాధికి శిక్షవిధిస్తారు.

ఈశిక్షలు తేమాషాగా ఉంటవి. సామాన్యంగా పండెధర పంచాయితీ నిర్ణయించి అపరాధి వాడికి ఆముత్తం అపరాధిచేత ఇప్పిస్తారు. లేక పండెని దాన్నే, అపరాధి పంచాయితీ ఇష్టప్రకారం పందెని ఒక సుడిదగ్గర కట్టివేస్తాడు. పెద్దలందరకు త్రాసుడుపోసి తన తప్పుసిద్ధికోవాలె. అల్లా ఒప్పుకోకపోతే మాత్రం పోలీసులకు ఒప్పచెప్పుతారు.

అభ్యాసాలు

పిల్లల్లో, లంబాడీలకు మల్లేసే, త్రాగుడు అధికం. త్రాగినప్పుడు ఈ పందుల వ్యవహారంలోనే అమితంగా కొట్లాడుకుంటారు. ఒక్కక్క సమయంలో పెద్దకు చిమ్మటం, తలపగలటం జరుగుతుంది.

ప్రజలదగ్గరనుంచి పిల్లు మోసంచేసి డబ్బు కాజేస్తాను. పట్టణాల్లో నివసించే ఎరుకలవాళ్లు పొలాల్లోపడి దొంగతనంగా స్త్రీ, పేరుపెసర, పొగాకు కిసుతారు. ఆసామి వచ్చి ఎంతతిట్టినా నవ్వుతారు. సామాన్యంగా ఈదొంగతనాలు స్త్రీలు చేస్తారు. ఆసామి నమక ఒకడబ్బుకాజేసి, పిల్లు ఒక పెద్దకేకపెట్టి మూర్ఛనటిస్తారు. దీంతో ప్రక్కవండి వాళ్లజట్టు అంతా వస్తుంది. ఆసామి భయపడటం, వెంటనే పరో, పరకో ఇయ్యటం జరుగుతుంది.

ప్రజల్ని పిల్లు ప్రస్తుతం ఇంకోవిధంగా మోసం చేస్తున్నారు. ఇటీవల రంగూన్ నుంచి కొందరుజనం మనదేశానికి బంగారంతో వచ్చారని ప్రజల్లో కొంత పుకారు బయలుదేరింది. ఇది ఆధారంచేసుకొని కొందరు వడ్డెరలు, ఎరుకలు కలిసి ఏయిత్తికివానికో, రాగివానికో, బంగారుపూత పూసి, అసలుబంగారమని చెప్పి నమ్మించి అమ్మటం మొదలుపెట్టారు. ఇటీవల ఈ వ్యాపారం చాలా ఆధికమైంది. చాలామంది ప్రజలు మోసపోయినారు. ఈమధ్య కృష్ణాజిల్లాలో 40 మందిజట్టు బయలుదేరి ఈవ్యాపారం సాగించారు. వాళ్లల్లో పదమంది ఎరుకలవాళ్లు. మిగతావాళ్లు పైజామలుంచి వచ్చిన వడ్డెరలు. పోలీసువారు పిల్లని పట్టుకొని పెద్దలకు శిక్ష విధించారు.

ఎరుకలు

2 వ పేజీ తరువాయి

వచ్చినవాళ్లు వాడికపము తీసికోపోవటానికి ఎంతటి ప్రయత్నమైనా చేస్తారు. అల్లా కీలు గాళపోతే కనీసం వానితలకాయ అయినా, కోసి తీసికోవెళ్లుతారట!

కొందరు ఇళ్లల్లో దొంగతనం చేసేటప్పుడు నిద్రపోతున్న వాళ్ల మీద ఏదోపొడివల్లుతారనీ, దాని మూలంగా వాళ్లకి మెలుకువరాదనీ కొందరికి నమ్మకం. కీళ్ల నే "మచ్చు ఎరుకలవాళ్లు" అని అంటారు.

అడవి దొరలు

ఎరుకలవాళ్లు హత్య, భండిపోటు చెయ్యటానికి గూడా జవదీయరు. ఈవృత్తి అవలంబించేవాళ్లు "అడవి దొరల"ని పిలిచికొంటారు. అయితే బండిపోటు చెయ్యటం, దాళ్లుకొట్టటం ఇప్పుడు లేదనే చెప్పవచ్చు. కాని గ్రామాల్లో దొంగతనంగా పొలాల్లోని ధాన్యం మాత్రం సంగ్రహిస్తారు.

కీళ్లుచేసే నేరాల్లో పందుల్ని దొంగిలించటం ముఖ్యం. దొంగిలించిన పందుల్ని తింటారు, లేదా దాస్తారు. వాళ్లకులపంచాయితీ ఇల్లాంటి నేరాల్ని విచారించి అపరాధికి శిక్షవిధిస్తారు.

ఈశిక్షలు తేమాషాగా ఉంటవి. సామాన్యంగా పండెధర పంచాయితీ నిర్ణయించి అపరాధి వాడికి ఆముత్తం అపరాధిచేత ఇప్పిస్తారు. లేక పండెని దాన్నే, అపరాధి పంచాయితీ ఇష్టప్రకారం పందెని ఒక సుడిదగ్గర కట్టివేస్తాడు. పెద్దలందరకు త్రాసుడుపోసి తన తప్పుసిద్ధికోవాలె. అల్లా ఒప్పుకోకపోతే మాత్రం పోలీసులకు ఒప్పచెప్పుతారు.

అభ్యాసాలు

పిల్లల్లో, లంబాడీలకు మల్లేసే, త్రాగుడు అధికం. త్రాగినప్పుడు ఈ పందుల వ్యవహారంలోనే అమితంగా కొట్లాడుకుంటారు. ఒక్కక్క సమయంలో పెద్దకు చిమ్మటం, తలపగలటం జరుగుతుంది.

ప్రజలదగ్గరనుంచి పిల్లు మోసంచేసి డబ్బు కాజేస్తాను. పట్టణాల్లో నివసించే ఎరుకలవాళ్లు పొలాల్లోపడి దొంగతనంగా స్త్రీ, పేరుపెసర, పొగాకు కిసుతారు. ఆసామి వచ్చి ఎంతతిట్టినా నవ్వుతారు. సామాన్యంగా ఈదొంగతనాలు స్త్రీలు చేస్తారు. ఆసామి నమక ఒకడబ్బుకాజేసి, పిల్లు ఒక పెద్దకేకపెట్టి మూర్ఛనటిస్తారు. దీంతో ప్రక్కవండి వాళ్లజట్టు అంతా వస్తుంది. ఆసామి భయపడటం, వెంటనే పరో, పరకో ఇయ్యటం జరుగుతుంది.

ప్రజల్ని పిల్లు ప్రస్తుతం ఇంకోవిధంగా మోసం చేస్తున్నారు. ఇటీవల రంగూన్ నుంచి కొందరుజనం మనదేశానికి బంగారంతో వచ్చారని ప్రజల్లో కొంత పుకారు బయలుదేరింది. ఇది ఆధారంచేసుకొని కొందరు వడ్డెరలు, ఎరుకలు కలిసి ఏయిత్తికివానికో, రాగివానికో, బంగారుపూత పూసి, అసలుబంగారమని చెప్పి నమ్మించి అమ్మటం మొదలుపెట్టారు. ఇటీవల ఈ వ్యాపారం చాలా ఆధికమైంది. చాలామంది ప్రజలు మోసపోయినారు. ఈమధ్య కృష్ణాజిల్లాలో 40 మందిజట్టు బయలుదేరి ఈవ్యాపారం సాగించారు. వాళ్లల్లో పదమంది ఎరుకలవాళ్లు. మిగతావాళ్లు పైజామలుంచి వచ్చిన వడ్డెరలు. పోలీసువారు పిల్లని పట్టుకొని పెద్దలకు శిక్ష విధించారు.

సస్యాభివృద్ధికి సైనికుల కృషి

దక్షిణాదిన భాద్‌సాగర్, బికాషిపూర్, ఫుదమండలంలో సైనికులు కాయగూరలను విరివిగ పండిస్తున్నారు. పత్రికా ప్రతినిధు లీమధ్యనే ఈకేంద్రములను చూచి వచ్చారు.

సైన్యం: సస్యం

(మా ప్రతినిధి)

దక్షిణ సైన్యం పాడి - పంటల్లో స్వయంసమృద్ధం కావటానికి ఏంచేస్తుందో చూసేందుకు గతవారం దక్షిణాపథంలో తోడి పత్రికా ప్రతినిధులతో 1200 మైళ్లు పర్యటనచేసి వచ్చాను. సామాన్య పౌరులతో పోటీరాకుండా మాకు కావలసింది మేము పండించుకోవటానికి పాటుపడుతున్నాం. అయితే ఇది స్వల్పారంభం మాత్రమేనని సైనికోద్యోగులు మాకు మొదటినుంచీ చివరదాకా చెబుతూనే వచ్చారు.

తొలిరోజు బెంగుళూర్ సమీపంలో బికాషిపూర్‌వద్ద శాస్త్రపద్ధతుల ప్రకారం కోళ్ల పెంపకాన్ని చూచాం. బాతులను, కుందేళ్లను, గూడా పెంచుకున్నారు. సాయంత్రం పశుశాలలో పశుపాలనా పద్ధతులు పరిశీలించాం. పాడి బాగా చేసుకోదగిన ప్రతిగారికి ఆ పద్ధతుల విషయమై ప్రచారం బాగాజరగడం లాభకరం.

రెండవనాడు బుర్కాసాగరంవెళ్లి శ్వేతవరాహాలను, వట్టిపోయిన 2000 పశువులను చూశాం. ఇక్కడ మంచి అభ్రకంగూడా తళతళ లాడుతోంది. భూగర్భశాస్త్రజ్ఞులు పరిశోధనలు సాగిస్తే చక్కని అభ్రకపు గనులు లభించవచ్చు. ఈ మార్గంలో మైసూరు రైతుల పేదజీవనాన్ని కండ్లారా చూడవచ్చు.

మూడవనాడు శెంగుపూరునుంచి శ్రీరంగపట్నం, మైసూరులమీదుగా ఫుదమండలం చేరాం. ఈ మార్గంలో మైసూరు గ్రామాల ఆధునికవసతులు, సాంద్రారణ్యాలు, ప్రకృతిదృశ్యాలు దర్శనీయమైనవి. అక్కడ తిరిగే ఏ పులైనా అడవిని మింగేస్తే బాగుండు నపించింది. రెండు రోజుల పుదమండలంలోని కూరగాయల మర్లూ, పచ్చనిచేలూ, చక్కని పనాలూ, పశువులు చూచాం. ఇంగ్లీషుకూరలు పండించేపద్ధతులూ, వేసినకూరలను ఒకచోట చెంచేసి రవాణాచేసే పద్ధతులు చూశాం. 5 వ నాడు ఆ నీలగిరులనుంచి జోరుగాకురుస్తున్న గాలులో బయలుదేరి, మేఘాలు దూసుకు పోతూంటే సన్నని సెలయేళ్లూ, మనోజ్ఞమైన జలపాతాలూ, నయనానందకరమైన కేదారాలూ, ప్రకృతిమాతల్ని నీ చూస్తూ మెట్టుపాలెంమీదుగా మరల మా బస్సుకు చేరుకున్నాం.

ఈ యాత్రలో సైనికాధికారులనే దేమ లే మా సస్యసంరంభంలనే గత సాలున 100 కి 50 వంతులు క్రియమైన కూరలు ధరలు పడిపోయినాయి. ముఖ్యంగా ఇంగ్లీషు కూరలే పండిస్తున్నామన్నారు. ఇంకా విశాఖపట్నం మున్నగుచోట్ల పండ్ల పరిశ్రమ యుద్ధానంతర కార్యక్రమంగా ప్రభుత్వంవారు సాగిస్తారన్నారు.

దక్షిణసైన్యం ఏంచేస్తోందీ వారిచ్చిన సంఖ్యలే వేరే వ్యాఖ్యలేకుండా బోధపరచగలవు. 1750 పందులూ, 8000 కోళ్లూ, 1500 బాతులూ నిల్వవున్నయి. నెలకు 3810 టన్నుల బంగాళాదుంపలూ, 3559 టన్నుల ఇంగ్లీషు కూరలూ, దేశీయమైన కూరలూ పండిస్తూన్నారు. 24 టన్నుల పాలు ఉత్పత్తి చేస్తున్నారు. సిలన్ మద్రాసులకు కొన్ని కూరలు పంపిస్తున్నారు.

దక్షిణ సైన్య ప్రధాన శిబిరంనుంచి "సదరన్ ఆర్మీ ఫార్మర్" అనే ఒక సచిత్ర పత్రికనగూడా ప్రచురించారు. అందులో ఏఏపంటను ఎల్లా పెంచాలిసిందీ, ఎంత ఏపుగా తీసుకురావచ్చునో, సాలుకు రెండుమూడు పంటలుగూడా ఎల్లా పండించవచ్చునో స్వానుభవంతోగూడా సాధికారంగా వ్రాశారు. చెన్నరాష్ట్ర వ్యవసాయశాఖ డైరక్టరు రా. బ. డా॥ బి. వి. రామారావు ఒక అమూల్యమైన వ్యాసం వ్రాశారు. మనరాష్ట్రంలో 5 లక్షల ఎకరాలలో కూరలు పండిస్తున్నారు. 360 లక్షల ఎకరాలలో ఆహారధాన్యాలు సాగు అవుతున్నయి. మన జనాభా 4 కోట్ల 98 లక్షలు. ఇదిగాక మిలిటరీ యూనిట్లు వున్నయి. ఇంతమందికీ యీ పంటలు ఏమి సరిపోతయి? కనుక సస్యాభివృద్ధి కార్యక్రమానికి ప్రభుత్వమూ, సైన్యమూగూడా పూనుకున్నది. అదివరకు వ్యవసాయం మోహమెరగని రైతులు గూడా ఈ స్కీముల క్రింద పంటలు పండించటానికి ముందుకు వుత్సాహంతో వస్తున్నారంటే సంతోషమైనవిషయంగా దూ?

అయితే ఈమాత్రంతో సంతోషపడి లాభం లేదు. మనదేశంలో ప్రభుత్వం ఏపనికి సవ్యంగా పూనుకోదుగాని పూనుకుంటే సాధించలేకపోతుందా? వ్యవసాయాన్ని పైకి తీసుకురావటానికి ప్రభుత్వం గట్టిగా పూనుకోవాలి. ఆధునిక పద్ధతులు అవలంబించాలి. పంటలు రెడింతలు, మూడింతెల్లూ, పదింతలూ చెయ్యాలి. వ్యవసాయం గిట్టుబాటు అయ్యేట్టు చెయ్యాలి. యుద్ధం ధర్మమూ అని అయినా యీ ప్రభుత్వపు వుక్కుచట్టానికి కదిలిక కలగలం మేలే. ప్రభుత్వం సగం సగం ప్రయత్నాలు ఇకనుంచైనా కట్టిపెట్టి హృదయపూర్వకంగా, సర్వశక్తులూ కేంద్రీకరించి, వృషిచేస్తేనే గాని భారత కృషీవలుడు గంచేధనోపాయం కనిపించదు.

ట్రేడ్ మార్కులు

పేటెంటులు, డిజైనులు, ట్రేడ్ మార్కుల రిజిస్ట్రేషను మొదలైన వాటికి సరళమైన చార్జీలలో మీకు పనిచేసెదను - ప్రదింపు ఉచితము.

THE ACME TRADING Co.,
Patent & Trade Mark.
Attorneys, Chandni Chowk, Delhi.

జాతకఫలములు

జనవరేటి జననకాల పుదియలుగాని, ప్రస్తుత యింతుమించు వయస్సుతో 2 అరచేతులయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యములు, కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 25 ఫలములు ప్రాసి రు 2/4/- లకు వి.పి.గా పంపబడును. 5 ప్రశ్నలకు (ఒక జాతకముకు సంబంధించినవి)గాని ఒక సంవత్సర మాన ఫలములకుగాని రు 1/4/- అ అగును. (రాయెత్తులు గూడ యీయబడును.)

ఆకెళ్ల వెంకటశాస్త్రి,
గోపాలపురం & పోస్టు (వయా) రజుకు. (ఎం. ఎస్. ఎం. రైల్వే) తూ॥ గోదావరిజిల్లా.

కార్బోలా

బాల సంరక్షణి



చిన్నలకు సంబంధించిన అనారోగ్యము, ఉబ్బసము, పులి దగ్గులు, నొప్పులు, వ్రణము, యీగలు, తేళ్ళ కంటి కోళ్లమలను నివారించుచున్నది. దంతోత్పత్తిని సుఖకరముగా చేయుచున్నది. చిన్నలకు బలాభ్యులుగాను, ధైర్యవంతులుగాను చేయుచున్నది.

లక్ష్మి బ్రదర్స్
ధరలు రూ. 1
ఉత్తమము ఉచితము

ఇవ్వాళ్లే—రి ఆర్డర్ పంపండి అర్థ ఔన్సు తీసుకు పెట్టెకు 250, మద్రాసు
ప్రదేశములు—కారా అండు కంపెనీ, మద్రాసు
చోక యూళ్ళలో అన్ని పాపులయిన దాయిలు.

స్టీమర్ మార్కు

తేయాకు కాఫీ

రుచియందును వాసనయందును శ్రేష్ఠమయినది.

అన్ని చోట్ల దొరకును.

INDIAN TEA & COFFEE CO.,
52, BUNDER STREET,
MADRAS. G. P.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం.

టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.
లోకల్ స్టాకిస్టులు:
రవి అండ్ కో, బందరు వీధి, మద్రాసు.

గనేక్వెల్

అన్ని సెగలను అద్భుతముగ భిద్దించును. అన్ని ముదుల పాపులలో దొరకును.
-ఈశ్వర ఫార్మసీ, మద్రాసు.



లాభపడుటకును, ఆరోగ్యమునకును

ANDREWS
LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్ట్
ప్రైమో టెంబండ్

131

టెలిగ్రాము: "జ్యోతి" తిరుచినాపల్లి. రిజిష్టరు నెం. 4780

జ్యోతి స్పెషల్ & సన్ బ్రైట్

నేత్రజ్యోతులు

మా ఫ్యాక్టరీ తయారీంపు.

ప్రపంచ ఆర్డరు గమనింపబడును

అన్ని చోట్ల షరాపు అంగడ్లలో దొరకును

తయారుచేయువారు: K. అళగియ మనవాళన్ శెట్టి & కో., జ్యాయంట్సు — తిరుచినాపల్లి.

కంట్రోలు ఉంటే

ఉత్పత్తిదారుకు సరసమైన ధరవచ్చును; చిల్లర అమ్మకం దారుకు న్యాయమైన లాభాలు వచ్చును, మీకు సరియైన ధరలకు వస్తువులు వచ్చును.

పాదరక్షల వెలలు

ఇప్పుడు కంట్రోల్ చేయబడి యున్నవి. గరిష్ఠ ధరలు రూ2 మండి రూ18 వరకున్నవి

దిగుమతి చేయబడినవి, కొలతలిచ్చి చేయించేవి తప్ప, ఇతర అన్నిరకాల జోళ్లు మొదలైన వాటిఖరీదులు 1944 ఫుట్ వేర్ కంట్రోల్ ఆర్డర్ కింద, 1944 జూన్ 23 నుండి, కంట్రోల్ చేయబడియున్నవి.

ముఖ్యమైన అన్నిరకాల జోళ్ళు (చెప్పుల) కు గరిష్ఠధరలు నిర్ణయింపబడినవి. "స్లిప్స్" "బాటా" ఫుట్ వేర్ ప్రతి ఒక్కరకానికీ కూడా స్పష్టంగా వెలలు నిర్ణయించారు. ఢిల్లీలోని సివిల్ సైన్సులో ప్రదర్శనల మేళాలపద్ద నుండిగాని ప్రభుత్వ ప్రదర్శనాలు అమ్మడానికి అధికార మీయబడిన ఏ ఏజెంటు నుండిగాని 1 అణాకు, తపాలాఖర్చు మీకు లేకుండే పూర్తివెలలుగల జాబితాలు మీకు లభింపగలవు. వ్యాపారస్థులు తమపాదులలో ఈధరలు ప్రాముఖ్యంగా కనపడేలాగున ఏర్పాటుచెయ్యాలి. పాదరక్షలను తయారుచేసే వారుకూడ, జోళ్లు మొదలైన వాటిపై వాటివాటి బ్రాండ్ (రకము) పేరును, సైజు (కొలతను), ధరీరును వ్రాసి ముద్రింపవలసియున్నది.

యదార్థ విషయాలు తెలుసుకోండి
మోసాన్ని తప్పించండి



హెచ్చు డబ్బు చెల్లింపవద్దు. ఎక్కువ చార్జీ చేసినట్టు కేసులను మీజిల్లా కేజిస్ట్రేటుకు రిపోర్టు చెయ్యండి. విదేశాలనుండి దిగుమతి చేయబడినవి గాని కొలతలిచ్చి ప్రత్యేకం చేయించినవిగాని ఇవి ఏ రకపు, ఏ జోళ్లూ రూ. 18 నించి కూడదని జ్ఞాపకం ఉంచుకోండి.

సూచనల్లోని ఇండస్ట్రీస్ & సివిల్ సప్లయిస్ వారిచే ప్రకటింపబడినది.

AAA 1212 TG

ఇత్తడి,
ఇనుము,
కొయ్యస్క్రూలు
ధరలు సరసము.
విదేశరకములలో సమానమైన
నాణ్యము గలవి.
గోస్‌రిస్ లిమిటెడ్,
వివరములకు:
క్లాత్ బజారు రోడ్,
యెగ్మాకులం.

సిప్రా
వెజిటబుల్ టాయిలెట్ సబ్బు

దీని మృదువైన నురగు, సుగంధము, ఇందులో చేసిన వస్తువులయొక్క పరిశుద్ధత చర్మమును అతి కోమలముగా నుంచును.
సుకుమారమైన చర్మమునకు
గూడ వాడిచేయుదు
BENGAL CHEMICAL
CALCUTTA : : BOMBAY.
ఏజెంట్లు:ఎస్. జేయస్ గౌండర్ & కో.,
41, బందర్ వీధి, మద్రాసు.

NEELAMBAR KESHABLAL
RASIKLAL BISHAYEE & Co.

నీలాంబర్ కేశవలాల్
రసిక్‌లాల్ బిషాయి అండ్ కో.,
225, హారిసన్ రోడ్, కలకత్తా.
సిల్కు ప్రింటు చీరలు, జాకెటుగుడ్డలు, నార్మడి జట్టలు, బాదామి రుమాళ్లు, ఓణీలు వగైరాల మాన్యుఫాక్చరర్లు.
మద్రాసుబ్రాంచి: రాజేంద్రలాల్ బిషాయి,
నెం. 8, గోడవున్ వీధి, ఇ. టి., మదరాసు.
225, Harrison Rd, Calcutta.
Branch:- RAJENDRALAL BISHAYEE
8, Godown Sreet, Madras.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly.
ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు
నెం. 61228
రిజిస్టర్డు
నెం. 61228
రాయల్ స్టార్ వజ్రములు
గ్యారంటీ పౌను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.
బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.
ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్హులు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం
చింతలూరు. ఆలమూరుపోస్టు. తూ॥గోదావరి
శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు లభించును.
ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 34 బ్రాంచీలు గలవు.



రష్యా-జపాన్ యుద్ధం ఎప్పుడు ప్రారంభం?

యూరప్ యుద్ధం ముగిసిన మరుక్షణంలో నిప్పన్ నగరాలపై సోవియట్ విమానాలు

జపానును ఓడించడానికి మిత్రరాజ్యాలకు రెండు సంవత్సరాలే పడుతుందో, లేక ఆరు సంవత్సరాలే పడుతుందో చెప్పడం కష్టం. ఈకాలపరిమితి తగ్గవచ్చో, హెచ్చవచ్చో చాలావరకు రష్యాపై ఆధారపడి వుంటుంది.

పసిఫిక్ యుద్ధంలో రష్యాకూడా పాల్గొన్నట్లయితే, రెండు సంవత్సరాలలోనే జపాన్ పరాజయం సంభవించవచ్చు. తద్వారా పసిఫిక్ యుద్ధకాలపరిమితి నాల్గు సంవత్సరాలు తగ్గిపోతుంది.

మిత్రరాజ్యాలు జపానును త్వరగా ఓడించాలనే జిజ్ఞాసతో స్టాలిన్ పసిఫిక్ యుద్ధంలో దిగుతాడన్నది వెర్రిభ్రమ. జపాను పరాభూతంకావడానికి రెండు సంవత్సరాలుపట్టినా, ఆరుసంవత్సరాలు పట్టినా-స్టాలిన్‌కు బరువే. మిత్రరాజ్యాల కార్యభారాన్ని సులభం చేద్దామనే ఉద్దేశంతో రష్యన్ ప్రభుత్వం పసిఫిక్ యుద్ధంలో దిగదు. ఆ ఉద్దేశమే లేదు.

పసిఫిక్ యుద్ధం సోవియెట్ ప్రభుత్వ సహాయంలేకుండానే సమాప్తమైనప్పుడు యుద్ధానంతరం ఆసియాఖండ నూతన వ్యవస్థానిర్మాణం విషయంలో రష్యా మాస్తూపూరుకోవలసి వుంటుంది. ఆంగ్లేయపరిష్కార విధానంలో రష్యాకు ఆసియాఖండానికి సంబంధించినంతవరకు భాగమేమీ వుండదన్నమాట. అందుకు, రష్యాసహించి వూరుకోవడం అసంభవం. ఆసియాఖండంలో తన పలుకుబడి, అధికారం భద్రంగా వుండాలన్నది రష్యాగాఢవాంఛలలో ఒకటి.

* * *

పసిఫిక్‌లో రష్యా పరిస్థితి ఇప్పుడు భద్రంగా లేక ఏమైందని ప్రశ్నిస్తారేమో? ఈ ప్రశ్నకు భద్రంగా లేదనే సమాధానం చెప్పవలసివస్తున్నది. దూరప్రాచ్యంలోని రష్యన్ రేవుస్థానాలన్నింటిలోనూ వ్లాడివాస్టాక్ అతి ప్రధానమైనది. ఈరేవును ఇంచుమించు చుట్టూ జపాన్ భూభాగం ఆవరించివున్నది. ఇంతేకాదు. సైబీరియాపైఅవసరమైతే పక్కనాటుగా దెబ్బతీయడానికి జపానువారిచేతులలో మంచూరియా సైతం వున్నది.

అమెరికాకు, కెనడాకు మధ్య వున్నటే రష్యా, జపానులకు మధ్యకూడా 3000లమైళ్ల నిడివి గల సమాన సరిహద్దు వున్నది. ఐతే ఈ రెండు సరిహద్దులకూ అన్ని అంశాలలోనూ తేడా తప్పితేలేదు. అమెరికా, కెనడాల సరిహద్దులలో మచ్చుకైనా ఒక్కరంగి రక్షణ స్థానమైనా కనబడదు. ఇక పోతే, రష్యా-జపాన్‌ల సరిహద్దులలో దాదాపు 4000 రష్యన్ దుర్గాలు ఒక్కసారి, ఏ క్షణంలో అవసరమయితే ఆ క్షణంలోనే సేనను తరలడానికి వీలుగా అనేక రైలు మార్గాలు జపాన్ వైపునా వున్నవి.

* * *

జపాన్ మంచూరియాలో ఎల్లాంటి సైన్యాన్ని కేంద్రీకరించిందో చాలామందికి తెలిసివుండదు. జపానుకు వున్న సైనికదళాలన్నింటిలో "క్వాంటంగ్ సైన్యం" లో ఉద్దండులలాంటి సైనికులున్నారని ప్రతీతి. జపాన్ సైనిక దళాలలో ఇదొకటి అని చెప్పటం పొరబాటు. అసలైనజపాన్ సైన్యం ఇదే! మొన్న మొన్నటిదాకా జపాన్ ప్రధానిగా పనిచేసిన జనరల్ టోజో ఈ సైన్యానికి నాయకునివాడే!! అతడికింద పనిచేసిన ప్రధానోద్యోగులందరూ ఈసైన్యంలో తర్ఫీదైనవారే.

ఈ క్వాంటుంగ్ సైన్యం జపాను ప్రభుత్వానికి అనేకసార్లు ప్రమాద పరిస్థితిని తెచ్చిపెట్టింది.

జపాను చక్రవర్తి 1931 సెప్టెంబరు 1-వ తేదీన గ్రీష్మబుద్ధి విజృంభనలో సుప్రతీరాన ఖరాఖరాగా కాలక్షేపం చేస్తున్న సమయంలో, క్వాంటంగ్ సైన్యానికి చెందిన ఉద్దండులు పిండాలు హడావుడిగా యుద్ధం ప్రారంభించినవి. మంచూరియాపై ఈసైన్యం యుద్ధం ప్రారంభించిందనే విషయం జపాను చక్రవర్తికి సరికదా, టోకియో ప్రభుత్వానికైనా తెలియలేదు.

మంచూరియా ఆక్రమణ సమాప్తమైన తర్వాత, ఇదే క్వాంటంగ్ సైన్యం ప్రత్యేకంగా సోవియెట్ రష్యాతోనే యుద్ధానికి దిగింది. ఎవరినీ లక్ష్యపెట్టకుండా ముందు దెబ్బతీయడం, తర్వాత యుద్ధం సాగించడానికి అనుమతి ఇవ్వవలసిందని ప్రభుత్వాన్ని కోరడం—ఇదీ ఈసైన్యానికి ప్రత్యేకలక్షణం; ముఖ్యలక్షణం.

* * *

1931 మొదలు ఇప్పటివరకు జపాన్, రష్యాలమధ్య సాయుధదళాల సంఘర్షణలు 2000 సార్లకుమించి జరిగినవనే విషయం బహుకొద్దిమందికే తెలిసివుంటుంది. పెద్దపెట్టున యుద్ధంసాగించడానికి జపాను, రష్యాలలో ఏదేశమూ అప్పటిలో సంపూర్తిగా సంసిద్ధపడివుండలేదు కాబట్టి, పై సంఘర్షణలకు ఉభయరాజ్యాలలో పత్రికలు అట్టే ప్రాధాన్యాన్ని ఇచ్చి ప్రకటించలేదు.

ఈ 2000 సంఘర్షణలలో ప్రతిసారీ క్వాంటంగ్ సైన్యమే ముందుగా దురాక్రమణకు పూనుకున్నది. ఇది మరొకవిశేషం. సోవియెట్ రక్షణశ్రేణిలో ఎక్కడ దుర్బలస్థానంవున్నదో కనిపెట్టడానికి క్వాంటంగ్ సైన్యం పెద్దపెట్టున విరుచుకుపడేది; చావుతప్పి కన్నులొట్టిపోయి వెనుకకు తగ్గేది. దుర్బలస్థానాలు కంటబడకపోయి, బలీయమైన స్థానాలనే ఈజపాన్ సైనికులు ప్రతిసారీ ఢీకొనడం సంభవించింది.

* * *

1938 జూలై నెలలో సరిహద్దులోవున్న చాంగ్‌ఫింగ్ అనే రష్యన్ పర్వతదుర్గాన్ని ఆక్రమించుకుందామనే దురుద్దేశ్యంతో జపాన్ సేనలకు పుట్టింది. టాంకులతో, విమానాలతో, రకరకాల ఫిరంగులతో దాదాపు 20,000 మంది జపాన్ సైనికులు ముట్టడి ప్రారంభించి చివరకు దుర్గాన్ని స్వాధీనపరుచుకున్నారు. వశపరుచుకున్న దుర్గాన్ని సంరక్షించుకుందామని జపానుసేనలు బహుతాపత్రయపడినవి; ఐతే ఆతాపత్రయమంతా వృథాప్రయాసగా పరిణమించింది. మూడువారాలపాటు జరిగిన హోరాహోరీ యుద్ధంలో ఆదుర్గం తిరిగి రష్యనులవశమైంది. జపాన్ దళానికి దళమే నామరూపాలు లేకుండాపోయింది!

* * *

1939 లో నోమాన్‌హాన్ వద్ద జరిగిన యుద్ధంలో జపాన్ సేనలు మరీఘోరమైన పరాజయాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది. దాదాపు లక్షమంది జపాన్ సైనికులు పాల్గొన్న ఆసంఘర్షణలో 18000 మంది మరణించినూ, గాయపడినవారూ జరిగింది. ఉత్తరదళగా రష్యన్‌పైగూఢాలోచనం దురాక్రమణ సాగించడం అసంగతమని జపాన్ సైన్యానికి అప్పటిలో తోచివుండాలి. అప్పటి నుంచే దక్షిణదిక్కువిస్తరణకు సంకల్పించుకొని వుండాలి. ఈక్వాంటంగ్ సైన్యం ఇప్పటికీ మంచూరియాలోనే మకాం వేసి వున్నది. చైనాపై విజృంభించడానికికూడా జపానువారు ఈ సైన్యంలోని భాగాలను కదలించలేదనే చెప్పవచ్చు.

* * *

జపాను రష్యాపై ఎప్పుడు దెబ్బతీస్తుందని ఒకప్పటి ప్రశ్న. ఇప్పటి ప్రశ్నేమో ఎప్పుడు దెబ్బకొడుతుంది? అనే.

గొంతుజబ్బులను.
కాపాడుకొనుడు
మీకు కొద్దిగా గొంతునుంట, గొంతు బొంగురు పోయినట్లుండిన, విమర్శివారకమగు పెప్సు బిళ్లలను సేవింపుడు. మీ గొంతుజబ్బులను పోగొట్టుకొనుటకిది నిశ్చయమైన చికిత్స.
మీనోటిలో పెప్సు కరిగి ఔషధసారముగా మారును అది మీ శ్వాసతో కలసి ఊపిరితిత్తులలోనికి చొచ్చుకొనిపోవును. ఈ విధముగా పెప్సు మీ గొంతునుంటను ఉపశమింపజేయును. అంటువ్యాధులు రాకుండ జేసి, గుండె, ఊపిరితిత్తులలో అపాయకరమగు క్రములు వ్యాపింపకుండజేయును.
పెప్సు గాజుసీసాలలో ప్యాకింగు చేయబడి, సీలు చేయబడును కార్కు స్క్రూ ఉపయోగించు విధానముకూడ పంపబడును.
ఏజెంట్లు:— మెసర్స దాదా & కో, పి. టి. మదరాసు.
ఎల్లప్పుడు పెప్సు తీసికొనుడు
PEPS
విషనివారక అప్పూర్ణ గుళికలు.

కుష్ఠు
బొంబాయి
ఎం. ఏ. యిరాని,
మల్యాన్, పవాయిరోడ్, బి. బి & సి. ఐ రైల్వే
మల్యాన్, 4-1-1944.
మీ మందు మొదటిపెట్టిన మొదటిదఫాకే అతి బాగా ఫలితమిచ్చింది తెలుపుటకు సంతోషిస్తున్నాను. ఎరుపు పాచికలు వాటి మామూలు రంగుకు వస్తున్నవి. నరములనొప్పి మటుమాయమైనది మీ చికిత్సతో రోగ్యానియము కాగలదని నమ్ముచున్నాను. ఇట్లు,
(సం.) ఎం. ఏ. ఇరాని.
బొల్లి, సెగ, సవాయిలకుకూడా గ్యారంటీ చికిత్స.
క్యాటలాగు ఉచితము.
రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డు,)
గోపాలపురం, తూ॥ గోదావరి, తమిళనాడు.

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు,

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచర) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాతుర్దుల ననుసరించి ఫలితములు చూడనగును గాన పరమప్రమాణములుగ నెంచరాదు.]

డిసెంబరు 3 వ తేదీమొ. 9 తే. వరకు

ధరలు

వస్త్రి (జరిల్లా)నూలూ, వస్త్రాలూ

జరిల్లా స్పెక్యులేషన్ 7,8 లలో కొంత ప్రోత్సాహకరం. గనూలూ,వస్త్రాలూ స్వల్పవ్యత్యాసాలతో నిలిచియుండును.

వెండి – బంగారాలు

పసిడిమణి అస్థిరము. 7 కొంత హెచ్చి 9 తేదీలున పడును.

వాటాలు

టీ, రబ్బరువాటాలు 7 వరకు ప్రోత్సాహకరం. 8,9 అస్థిరము.

ధాన్యములు – ఆహారవస్తువులు

పొట్లుధాన్యములు నిలిచియుండుట. నూనెలు కొంత హెచ్చును. వేరుశనగ, ఆముదాలు, పప్పులు 5,6 గమనించటం అవసరం. తరువాత తగ్గినూచన లున్నవి.

ముహూర్తములు

తే 4 ది. పం॥ సో॥ 11-30 గం॥లకు, పుష్యమి యుక్త మకరలగ్నమునకు.
తే 6 ది. సో॥ గు॥ 1-24 గం॥లకు, మఘా యుక్త కుంభలగ్నమునకు.
తే 9 ది. దశ॥ శు॥ 1-20 గ॥లకు, హస్తా యుక్త కుంభలగ్నమునకు.
వివాహ, గృహప్రవేశాదులకు శుభం.

గ్రహఫలాలు

మేషం (అశ్విని,భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో మీ పరిస్థితులు 8 మధ్యాహ్నంవరకూ తృప్తికరముగ కాన్పించవు. సందిగ్ధావస్థలో కర్తవ్యాన్ని ఇదమిత్థమని నిర్ణయించుటలేదు. ప్రయాణం, ముఖ్యపరిష్కారముగింపులూ అంతవరకు ఆపుకోండి. వ్రాతలకూ, గొప్పవారిని చూడడానికి 9 మంచిది. సహాయంకొరకు మీరు ఎదురుచూస్తున్న వ్యక్తి సమయానికి రాకపోవడం వల్ల మనస్సుకు కలవరం కలుగుతుంది. 9 శుభవార్త, సమాజంలో సన్మానం.

వృషభం (కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 2 పాదాలు)

ఈవారంలో ముఖ్యకార్యక్రమం త్వరపడి 5 లోగా ముగించుకోవడం అవసరం. 6 నుండి ఆరోగ్యభంగం, శ్రమ, శ్రమపడితగిన ఫలితం లేకపోవడం కలుగుతుంది. ప్రయాణం, ముఖ్యపరిష్కారాలూ 4,5 ల్లో మంచి ఫలితం ఇవ్వగలవు. 8,9 ల్లో నమ్మినమిత్రులు తప్పుమార్గాన లాగుతారు. సమాజిక కార్యాల్లో కలతలు రేగుతవి జాగ్రత్త. శుభప్రస్తావనలకూ, నూతనయత్నాలకూ 4,5 అనుకూలం. దూరపు మిత్రులనుండి వార్తలు వస్తవి.

మిథునం(మృగశిర 3, 4 పాదాలు,ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 5 వరకూ వ్యాపార, స్పెక్యులేషన్‌లలో పొరపాట్లూ, మీమేలుకోరువారిని త్వరపడి మాట్లాడడం కలుగుతుంది 5.7 లలో ప్రయాణం, నూతనయత్నం, వ్రాతలూ, వ్యాపారం లాభకరం. శుభవార్త వింటారు. 8.9 లలో పరిష్కారాల్లో మధ్యవర్తులవల్ల భంగం కలుగుతుంది. వ్యాపారోద్యమాల్లో విసుగూ, నిర్లక్ష్యం కలిగి అవకాశాలు వినియోగించుకో లేకపోవడం ఏర్పడుతుంది. మనస్తిమితం ఉండదు.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో 6.7 ల్లో కొంతకాలాహరణం జరిగినా ముఖ్యకార్యక్రమం నిర్విఘ్నంగా నడుస్తుంది. ఆపులు మీనపోయాన్ని అర్థించటం, శ్రమపడి వారికోరిక నెరవేర్చడం కలుగుతుంది. ప్రయాణం పరిష్కారాలూ 4 5 లో లాభకరం. నూతనయత్నానికి 9 అనుకూలం. శుభసందేశం వస్తుంది. ఇతరులలో మీకు శ్రమకలిగించినవారు పశ్చాత్తాపపడి క్షమాపణకోరుతారు. 9 విందు భోజనం, యత్నలాభం

సింహం (మఘ. పుబ్బ. ఉత్తర 1 పాదం),

ఈవారంలో సామాజిక, పరిష్కారాల్లో మీదక్షత గణనీయం అవుతుంది. అల్పులు ద్రోహం తలపెట్టుతారు కాని మీదర్పానికీ, గాంభీర్యానికీ ఎదురు నిలవలేకపోతారు. ప్రయాణం, పరిష్కారాలూ, వ్రాతలూ 6 7 లలో లాభకరం. 8.9 ల్లో సమీపబంధువులతో అభిప్రాయభేదాలు కలుగుతవి. లెక్కలు చూచుకోవడం, వ్రాతలు ముగింపులూ ఆపకుంటేనే మేలు. సంతోషభంగం కలుగుతుంది.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు. హస్త. చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో 5 వరకూ అన్ని ప్రయత్నాల్లో కూడా కార్యసిద్ధి కాన్పిస్తుంది. ఉద్యోగవృత్తుల్లో అభివృద్ధి ప్రయత్నాలూ, చర్చలూ పరిష్కారాలూ, లాభకరం. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. 6.7 ల్లో డబ్బు విషయమై జాగ్రత్త అవసరం. స్పెక్యులేషన్, వ్యాపారాదుల్లో తీవ్రంగా పోతే పెనుక అగచాట్లుకు కారణం అవుతుంది. జాగ్రత్త. 9. శుభవార్త. విందు భోజనం మిత్ర సమావేశం

తుల (చిత్త 3, 4 పాదాలు. స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో ముఖ్యకార్యక్రమం, పరిష్కారాలూ 8 మధ్యాహ్నంలోపుగా ముగించడం మంచిది. మధురభావములు కలుగుతవి. కాని కార్యాచరణలో ఉంచలేకపోతారు. ఉద్యోగంలో మీమాటకు విలువ హెచ్చుతుంది. ఆప్తులూ, సమాజం ఎక్కువకాలం తీసుకుంటారు. వ్యాపార ఉద్యోగ ఉద్యమాలు యథావిధిగా నడుస్తవి. ప్రయాణం, వ్రాతలూ 4.5 లాభకరం. పరిష్కారాలకూ బంధుమిత్రులను చూడడానికీ 6 7 అనుకూలం. 9 ఆరోగ్యభంగం. అసంతుష్టి, అసౌఖ్యం.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో వెనుకటిఅనుభవం ఎక్కువ ఉపయోగిస్తుంది. 5 వరకు అప్పులవారికి కొంచెం తొలగిపోవడం అవసరం పరిష్కారాల్లో, ఉమ్మడి వ్యాపారంలో పేచీలు కలుగుతవి. వైత్యారోగ్యతవల్ల ఆరోగ్యభంగం కూడా కలుగుతుంది. 6, 7 ప్రయాణానికీ; వ్రాతలకూ, అభిప్రాయాలకూ అనుకూలం. వారాంతంలో బంధు, మిత్రులవల్ల సన్మాన గౌరవాలు కలుగుతవి. శుభవార్త.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో మిశ్రితి చిత్రంగా కాన్పిస్తుంది. ఇదిగో చేతికిఅందుతుంది అని అనుకున్నది రాకపోవడం ఇవ్వ ఆశతేదు అని అనుకున్నది నెరవేరడం ఏర్పడుతుంది. వ్యాపార ఉద్యమాదుల్లో భారీగా పోతే కష్టనష్టాలూ. నలుగురిలో నగుబాట్లూ కలుగవచ్చు. ప్రయాణం వారాంతంలో లాభకరం. పరిష్కారాలు తలపెట్టకర్దు. కోర్టు వ్యవహార రాజీలు ఆపుకోండి. సత్రాల్లో చక్కగా మాట్లాడే వేగ్రాలు పెట్టకర్దు. 9 శుభవార్త, ప్రయాణం.

మకరం (ఉత్తరాషాఢ,2,3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2, పాదాలు.)

ఈవారంలో 8, 9 ల్లో తప్ప ముఖ్యకార్యక్రమం నిర్విఘ్నం కావడమ్తుంది: 4, 5 ఆరోగ్య భంగం, శరీరశ్రమ, కుటుంబంలో కలతలూ, వృథావ్యయం కలుగుతుంది. మిత్రులూ, గ్రంథములూ, మనస్తిమితానికి కారకు కావారు. ప్రయాణం, పరిష్కారాలూ ఈవారం ఆపడం మంచిది. వారాంతంలో గృహంలో ఆడంబరానికై ఖర్చులూ, శ్రమ కలుగుతుంది. కాని ఆప్తులవల్ల సంతోషం.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు,శతభిషం, పూర్వభాద్ర 1, 2,3 పాదాలు.)

ఈవారంలో మీరు అనుకున్నవి కార్యక్రమంలో ఉంచడానికి ధనాభావం అడ్డు తగులుతుంది. వారాంతంలో ముఖ్యకార్యక్రమానికి ఆటంకాలు కలుగుతవి. త్వరపడి 8 లోపుగా ముగించి ప్రయత్నించండి. 4, 5 పరిష్కారాలకూ, వ్రాతల ముగింపులకూ మేలు. 6, 7 ల్లో ప్రయాణం, మిత్రులను చూడడం, నూతన యత్నం లాభకరం. మిత్రులకు మీ సహాయం ఎక్కువ లాభిస్తుంది. 9 సమాజంలో గౌరవాదరణలు హెచ్చుతవి.

మీనం (పూర్వభాద్ర, 4 వ పాదం,ఉత్తరభాద్ర, రేవతి)

ఈవారంలో మీ పరిస్థితుల్లో అనుకోతగిన మార్పు లేమీ కనిపించవు. వృత్తి వుద్యమాల్లో ఉత్సాహం యుండదు. ప్రయాణ పరిష్కారాలు ఆపుకుంటేనే ఉత్తమం. గ్రంథ పఠన, రచనలూ, ఆముష్మిక చింతా, మనస్థితితాన్ని కలిగించగలవు. లాటరీ లేదు లాభకరం కావు. వారాంతంలో నూతనమిత్రులు చేరడం, దూరపు మిత్రులను కలవడం కలుగుతుంది.

వివాహ విచ్ఛిన్నతత్వము

(3 వ పేజీ తరువాయి)

ములేనా అనేది ఈవారణీయాంశము.

భార్య నిస్సంతు అయినప్పుడునూ, రోగిష్టిది అయినప్పుడునూ, కులటఅయినప్పుడునూ భర్త తిరిగి మరొకరిని వివాహముచేసుకోవచ్చునని శాస్త్రములు అంగీకరించినవి.

ఈ సందర్భములో ఇటువంటిస్థితిగనుక భార్యకు పట్టినప్పుడు ఆమెకు ఎందుకు తిరిగి వివాహం చేసుకొనేహక్కు ఉండకూడదు అనేదిప్రశ్న. ఏకపత్నీత్వసూత్రాలలక్ష్యం ఐనప్పుడు స్త్రీపురుషులకు సరిసమానహక్కులు ఉండవలెను. బాగా ఆలోచించి చూస్తే హిందూ'లా' సవరణసంఘమువారు చేసిన సిఫార్సులు సమంజసముగా కనిపిస్తున్నవి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press 7, Thambu Chetty Street, Madras.